ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 286, పేజీలు : 12 వెల : 6.50

జమ్ము లోయలో పడిన బస్సు: 36 మంది మృతి
5లో
కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత

# పర్యాటకానికి కొత్తఊపు

## అంబేద్కర్ స్మృతివనంతో విజయవాడకు విశ్వఖ్యాతి

### విశాఖలో టన్నెల్ ఆక్వేరియం, స్కైటవర్

### తిరుపతి, గండికోట, విశాఖ, హార్సిలీహిల్స్‌లో ఒబెరాయ్ రిసార్ట్‌లు: సీఎం జగన్



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా ఆదాయాన్ని వృద్ధి చేసుకోవడంతో పాటుగా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు.పర్యాటక అతిథేయ రంగాల్లో ఇప్పటికే ఏపీలో వివిధ ప్రముఖ హోటల్స్,రిసార్ట్ నిర్వహణా సంస్థలు సుమారు రూ.5వేల కోట్లు మేరకు పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం.ఈక్రమంలో ప్రతి గుర్తింపు ఉన్న పట్టణాన్ని, నగరాన్ని టూరిజంస్పాట్లుగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. ఆయా నగరాల సుందరీకరణ, ఇతర దేశాల, రాష్ట్రాల ప్రతినిధులను ఆకర్షించే దిశలో నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. ఆయా ప్రదేశాల్లోని నదులు, ఉపనదులు,ట్యాంకుల తీరాలను ఆధునీకరించి,ఉద్యానాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.అన్ని ప్రాధాన్యతఉన్న పుణ్యతీర్థాలున్న పట్టణాలు,నగరాల్లో భక్తులు,పర్యాటకులకు విశేష సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అంతే కాకుండా టూరిజంకు సంబంధించి ప్రత్యేక కోర్సులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. అరకు,లంబసింగి లాంటి ప్రాంతాలను విశేషంగా అభివృద్ధి చేస్తారు.పర్యాటకులను ఆకట్టుకునే అవకాశాలున్న ప్రాంతాలన్నింటిని గుర్తించి వాటిని టూరిజం సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలికవసతులు, రవాణా, బోటింగ్ సౌకర్యాల మెరుగుతో పాటు పర్యాటక హోటళ్ల నిర్వాహణను మెరుగుపర్చి ఆన్‌లైన్, సోషల్ మీడియా వేదికగా వాటికి మంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.పరిశుభ్రతకు, భద్రతకు, ఆనందానికి, ఆహ్లాదానికి కేంద్రాలుగా పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రాంతాలకు అదనంగా మరికొన్ని కొత్త ప్రాంతాలను గుర్తిస్తామని అన్నారు. విశాఖపట్టణం,తిరుపతి,గండికోట,హార్సిలీహిల్స్,పిచ్చుకలంకలో విఖ్యాత కంపెనీ ఒబెరాయ్ ఆధ్వర్యంలో రిసార్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఒబెరాయ్ విలాస్ బ్రాండ్‌తో రిసార్టులు, విశాఖపట్టణం శిల్పారామంలో హయత్ ఆధ్వర్యంలో స్టార్ హోటల్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ≫2



## ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్
ఆటలో

### 70 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై భారీ విజయం

### వన్డే సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు, కోహ్లి, శ్రేయస్ శతకాల హోరు



## చంద్రబాబు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి** : స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.బుధవారం ఈ కేసు విచారణ సమయంలో అప్పటికే హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చంద్రబాబు కంటికి ఐవోఎల్ శస్త్రచికిత్స,ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరపు న్యాయవాదులు ధర్మాసనానికి అందజేసారు.వైద్యుల సూచనల మేరకకు నివేదికను న్యాయవాదులు మెమె ద్వారా హైకోర్టుకు సమర్పించారు.ఓ చంద్రబాబు కుడి కంటికిఇ శస్త్రచికిత్సను నిర్వహించాం,ఆయన కోలుకోవడానికి తప్పని సరిగా మందులు వాడాలి,ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చాం, కంటికి 5 వారాలపాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్‌చేసుకోవాల్సి ఉంటుంది.5 వారాలపాటు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి, చంద్రబాబు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు.గుండె పరిణామం పెరిగింది.గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలున్నాయి.మధు మేహం అదుపులోనే ఉంది. జాగ్రత్తలు పాటించాలి. ఆయనకు తగినంతవిశ్రాంతి అవసరం అనివైద్యులు తమ నివేదికలో ≫2

### గత పదేళ్లలో ఎపికి ఒరిగిందేమీ లేదు

### హక్కుల సాధన కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయలేని రాష్ట్ర సర్కార్

### ఇడి, సిబిఐలంటే భయం వల్లనా?

### అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను తయారు చేసిన ప్రధాని మోడీ

### విజయవాడ ప్రజారక్షణ భేరి సభలో సీతారాం ఏచూరి



బుధవారం విజయవాడలో ప్రజారక్షణభేరి సభలో మాట్లాడుతున్న సీతారామ్ ఏచూరి,చిత్రంలో రాఘవులు, మధు తదితరులు

# విభజన హామీల అమలు ఏదీ?

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను ప్రధాని నరేంద్రమోడీ తయారు చేసారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోపించారు.గత పదేళ్లలో ఏపీకి జరిగిందేమీ లేదని,విభజన హామీలు అమలు చేయడంలో కేంద్రం శ్రద్ధచూపాలేదన్నారు.కేంద్రంపై హక్కులసాధన కోసం రాష్ట్ర ప్రభుత్వాల పరంగా జరిగిన ఒత్తిడి లేదన్నారు.విజయవాడలో సీఎంఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం విజయవాడ ఎంబీ స్టేడియంలో జరిగిన ప్రజారక్షణభేరి బహిరంగ సబలో సీతారాం ఏచూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను ఏపీలో స్థానిక పార్టీలు నిలదీయలేని స్థితిలో ఉన్నాయన్నారు.వారికి ఈడీ, సీబీఐ అంటే భయమా అని ప్రశ్నించారు. మోదీ అంటే రుచి ఉందా మీకు అని ఆయన ఏద్దేవా చేసారు.దేశవ్యాప్తంగా ప్రతి రోజు హింసాత్మక సంఘటనలు మహిళలపై జరుగుతున్నానయన్నారు.మణిపూర్ ఘటనలపై స్పందించిన దుర్మార్గపు స్థితిలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. పాలస్తీనా వారికి వారి దేశాలను ఇవ్వాల్సి ఉండాలన్నారు.ఈ విషయంలో ఇండియా తన వాదనను విన్పించలేని పరిస్థితుల్లో ఉందన్నారు.మోడీ అంతర్జాతీయంగా అమెరికన్ సామ్రాజ్యవాద దుర్మార్గాలకు మద్దతుదారుడిగా మారాడన్నారు.గవర్నర్లు శాసన సభ చట్టాలు తప్పు అనడం సరికాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు.తమిళనాడు గవర్నర్ శంకరయ్యకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ఇవ్వడానికి ఫైలు పెట్టుకున్నాడన్నారు.శంకరయ్య ఇవాళ గౌరవ డాక్టరేట్ అందకుండానే మరణించారన్నారు. ఒక ప్రజల మనిషిని గౌరవించుకోవాల్సిన సంస్కారంలేని దిశలో కేంద్రం చేతిలో కీలుబొమ్మలు వంటి గవర్నర్లు వ్యవహరిస్తున్నారు.ప్రజా సంక్షేమ అంశాల విషయంలో గవర్నర్ల జోక్యం సరికాదన్నారు. ప్రజా ఉద్యమాలను బలపర్చడం ద్వారా మోడీని గద్దె దింపాలన్నారు.ఇప్పుడు ఉన్న అనాధికారిక అత్యావసర పరిస్థితి నుంచి బయటపడాలంటే మోడీని గద్దె దించాలన్నారు.ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎమర్జెనీ పెట్టారన్నారు.ప్రజలు ఆమెను ఓడించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు.హెచ్‌డీపీ,జీడీపీలలో జి-20దేశాల్లో ఇండియా అందరికంటే కింద ఉందన్నారు.ఏపీకి విభజన సమయంలో 10యేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామన్న భారతీయ జనతాపార్టీ మాట తప్పిందన్నారు.రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం రూపొందించిన ప్రజా ప్రణాళికను ఈ సభలో సీతారాం ఏచూరి వేదికపై ఉన్న సీపీఎం నేతలందరితో కలిసి ఆవిష్కరించారు. సీపీఎం ≫2

## రాష్ట్రానికి తుఫాను గండం!

**విశాఖపట్నం, నవంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మిధిలీ తుఫాను గండం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతోంది. గురువారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇదీ పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తుఫానుగా బలపడితే దీనికి మిధిలీ అని నామకరణం చేశారు. ఈ సారీ తుఫానుకు పేరును మాల్దీవులు సూచించింది. ఈ మిధిలీ తుఫాను వాయువ్యదిశగా పయనించి 16న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోఆంధ్రప్రదేశ్ తీరానికి అనుకుని తీవ్ర అల ్పపీడనంగా మారుతుందని వాతావరణ సంస్థ తెలిపింది. ఈశాన్య దిశగా సాగి నవంబర్ 17న ఒడిశా తీరానికి అనుకుని వాయువ్య బంగాళాఖాతంలోకి తుపానుగా మారుతుందని హెచ్చరించింది.దీని ప్రభావంతో తీరంవెంబడి బలమైన గాలులు వీయనున్నాయి. ≫2



## పులివెందుల పునాదులు కదులుతున్నాయ్..

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:**సిఎం జగన్‌కు కళ్లముందు తన దారుణ ఓటమి కన్పిస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. జగన్ ప్రజావిశ్వాసం కోల్పోయారని, చివరికి సొంతనియోజకవర్గం పులివెందులలో కూడ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కడప జిల్లాలో పులివెందులలో జగన్ పునాదులు కదులుతున్నాయని అన్నారు. ఈ ఫ్రస్టేషన్‌లో జగన్ అక్రమ కేసులతో టిడిపి నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. కడప జిల్లాలో ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పులివెందుల ఇన్‌చార్జి బిటెక్ రవిల అరెస్టుతోనే ప్రతిపక్షం అంటే జగన్ ఎంతగా భయపడుతున్నారో అర్ధమవుతోందన్నారు. పులివెందులలో టిడిపి ≫2

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు



### రూ.340కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతలకు శంకుస్థాపన

### దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం దాకా తీసుకెళ్తాం

### మాచర్ల బహిరంగ సభలో సిఎం జగన్

**అమరావతి, నవంబర్15, ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొ న్నారు. పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందిం చబోతున్నామని ఆయన తెలిపారు.పల్నాటిసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా అడు గులువేస్తూ పల్నాడుజిల్లా మాచర్ల వద్ద వరికపు డిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. బుధవారం మాచర్ల నియోజకవర్గంలో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు ఆయన శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ఈ ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. ప్రస్తుతం అన్ని అనుమతులువచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని సిఎం తెలిపారు. ఏదైనా పనిచేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సిఎం తెలిపారు. ఈ ప్రాజెక్టును దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాజెక్ట ద్వారా మంచినీరు, సాగునీరు అందించబోతున్నామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీతోపాటు మహిళా సాధికారతకు కృషి చేశామని సిఎం తెలిపారు. రూ. 2లక్షల 40వేల కోట్లు అక్క, చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయని, డిబిటి నాన్‌డిబిటి ద్వారా రూ.4లక్షల 10వేల కోట్లుఅందించామని ≫2

# పోరాట యోధులు మన గిరిజన వీరులు

**అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త:** గిరిజనులు ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. బుధవారం అరకులోయలో పర్యటించిన గవర్నర్ రవ్వలగుడ క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభ వద్ద బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ్ దివస్, విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోది జార్ఖండ్ రాష్ట్రంలోని కుంతిలో ప్రారంచగా, అరకు నుంచి ఆహుతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ భగవాన్ బిర్సాముండా బ్రిటీష్ వలస వ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారని, విప్లవం కోసం పిలుపునిస్తూ బ్రిటిష్ అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. జన జాతీయ గౌరవ్ దివస్‌ను గిరిజన సమాజాల అద్భుత చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి పరిరక్షించడానికి, భారతీయ విలువలు ఆతిధ్యం, జాతీయ అహంకారాన్ని పెంపొందించడానికి గిరిజనులు చేస్తున్న కృషిని గుర్తించడానికి జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బ్రిటీష్ పాలకులు గిరిజనుల భూముల దోపిడికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసిన భగవాన్ బిర్సా ముండా ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారని చెప్పారు. నేడు జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నందున జార్ఖండ్ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటాన్ని సాగించిన మన విప్లవ స్వాతంత్ర్య సమరయోదుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా ఈ సందర్భంగా స్మరించుకుందామని గవర్నర్ కోరారు. 1882 మద్రాసు అటవీ చట్టం ఆవాసాలలో ఆదివాసీల స్వేచ్ఛా సంచారాన్ని పరిమితం చేసిందని వారి జీవన విధానానికి ముప్పు కలిగించే పోడు అని పిలువబడే వారి సాంప్రదాయ వ్యవసాయాన్ని ఆచరించకుండా వారిని నిరోదించిందని, ఆ చట్టానికి ప్రతి స్పందనగా బ్రిటిష్‌వారిని అల్లూరి సీతారామరాజు వ్యతిరేకించారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 54లక్షల మంది అర్హులైన గిరిజన రైతులకు మూడు లక్షల 23 లక్షల ఎకరాల అటవీ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించడం, మారు మూల గిరిజన ప్రాంతాల్లో 1087కిలో మీటర్ల మేర రోడ్లనిర్మాణాన్ని పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన 28 ≫2

### బిర్సాముండా, అల్లూరికి ఘనంగా నివాళులర్పించిన గవర్నర్ నజీర్

### గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



## డిసెంబరు 28 నుంచి జాతీయ పుస్తక ప్రదర్శన
3లో



భగవాన్ బిర్సాముండా గౌరవ్‌దివస్ సందర్భంగా పార్లమెంటు భవనం వద్ద గల ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓం బిర్లా

# పర్యాటకానికి కొత్తఊపు

≫ వివరించారు. తాజ్ వరుణ్ బీచ్ పేరుతో విశాఖలో మరో హోటల్, రిసార్టు అపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నంలో టన్నెల్ అక్వేరియం, స్కైటవర్ నిర్మాణం చేపడతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించే దిశలో మన రాష్ట్రంలో టూరిజం స్ప్రాట్ల్నున్నాయన్నారు. వాటినన్నంటిని అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు. ఆయా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో ట్రావెలింగ్, హోటల్, టూరిజం రంగాల్లో అనుభవమున్న సంస్థలనుంచి పెట్టుబడులను ప్రభుత్వం తీసుకోవాల్సి వుందన్నారు. పర్యాటక రంగపరంగా విజయవాడ నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతామన్నారు. పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించేందుకు అనేక కీలకాంశాలు విజయవాడ నగరంలోను, పరిసరాల్లో ఉన్నాయన్నారు. విజయవాడలో హయత్ ప్యాలెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించాలన్నారు. భవానీద్వీపంలో సఫారీ ఏర్పాటు, నగర పరిసరాల్లోని ఇతర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించేదిశలో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్నిఏర్పాటు చేయడంతో పాటు, అత్యాధునిక విద్యావనం అందుబాటులోకి తీసుకని వస్తున్నామన్నారు. దీని వలన నగరం విశ్వవిఖ్యాతమవుతుందన్నారు. అనంతపురం జిల్లా పెనుగొండ జాగనిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వద్ద ఇస్కాన్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే అనుమతినిచ్చారు. రాష్ట్రంలో సఫారీల అభివృద్ధికి అవకాశమున్న ప్రాంతాలను గుర్తించాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రకాశం బ్యారేజ్ బాండ్ అభివృద్ధికి అవకాశాలున్నాయా అనే దిశలో దృష్టిపెట్టాలన్నారు.

దక్షిణాదిలో అత్యంత ప్రాధాన్యత గల పర్యాటక ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌నుతీర్చిదిద్దేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విశ్వవ్యాప్తంగా ఇకపై టూరిజమంటే ఆంధ్రప్రదేశ్ గుర్తు వచ్చే విధంగా పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి జరగాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విశాఖపట్నంలో లండన్ ఐ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశలో దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రాని రూ.2868.6 కోట్లతో పర్యాటకరంగ పరంగా అభివృద్ధి చేస్తు స్వల్పకాలంలోనే రాష్ట్రానికి పర్యాటకులు విస్తారంగా వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఒక్కో ప్రాజెక్టు రూ.250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# విభజన హామీల అమలు ఏదీ?

≫ రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలో పదవులు, కుర్చీల కోసం ఆరాటపడుతున్నారన్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రణాళికను ముందుకు తీసుకుని వెళ్ళేందుకే ఈ ప్రజారక్షణ భేరి కార్యక్రమన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా సీపీఎం ముందుకు పోతుందన్నారు. రాష్ట్రానికి మోడీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకపోగా ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారు. మతోన్మాద విధానాలను ప్రతి ఘటించడంలో రాష్ట్రంలో ప్రధాన పార్టీలు విఫలమయ్యాయన్నారు. ప్రజలు కరువుతో అల్లాడుతుంటే ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కార్పొరేట్ యాడ్ తరహాలో ప్రచారం చేసుకుంటున్నారు. నేను ప్రశ్నించడానికి రాజకీయాల్లోకి వచ్చామన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మోడీని ప్రశ్నించలేకపోతున్నారు. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోను కొనసాగుతున్న అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. సీపీఎం అధికార రాజకీయాలకన్నా ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రాధాన్యతను ఇస్తోంది. సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ క్షుద్ర రాజకీయాలు అంతం కావాలన్నారు. ఏపీలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందాలన్నారు. సీపీఎం సీనియర్‌నేత అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడే విషయంలో సీపీఎంది రాజీలేని వైఖరని స్పష్టం చేసారు. సీపీఎం అమరావతి ప్రాంతకార్యదర్శి చిగురుపాటి బాబురావు మాట్లాడుతూ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు ప్రజాదరణ గణనీయంగా ఉందన్నారుపాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు..పార్టీ నేత వి.ఉమామహేశ్వరరావుతో సహా పలువురు సీపీఎం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీపీఎం ప్రజారక్షణ భేరీ సభ ప్రారంభానికి ముందుసభావేదికపై ప్రజా చైతన్యగీతాలాపనలు, వివిధ ప్రాంత సంప్రదాయక నృత్యాలు ప్రదర్శించారు.

# పులివెందుల పునాదులు కదులుతున్నాయ్..

≫ స్పీడు పెరగటంతో తన మార్కు అక్రమ కేసులతో భయపెట్టే చర్యలకు దిగజారారని అన్నారు. రాష్ట్రంలో రోజుకో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి అరెస్టు జగన్‌లో మొదలైన అలజడికి నిదర్శనం అన్నారు. కడప జిల్లా పులివెందులలో తీవ్రవర్షాభావంతో రైతులు బాధపడుతుంటే, వారి సమస్యపై దృష్టిపెట్టని సిఎం, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులే తనకు ప్రాధాన్యం అన్నట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సిఎంగా ఉండి సొంత నియోజకవర్గ రైతుల సమస్యలు తీర్చలేని జగన్ చివరకు పులివెందుల ప్రజల నమ్మకాన్ని కూడ కోల్పోయారన్నారు. ప్రతిపక్ష నేతలపై కేసులపై రివ్యూలు పెట్టి మీరీ, అరెస్టులు చేయిస్తున్న జగన్ ముందు రైతాంగ సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. జగన్ పెట్టే ప్రతికేసు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుతుంది తప్ప ప్రజల పక్షాన తమ పోరాటాన్ని ఆపదని లోకేష్ పేర్కొన్నారు.



బుధవారం వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు

≫ తెలిపారు. కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలుఅందించామని పేర్కొన్నారు.

**దశాబ్దాల నీటి ఎద్దడి నివారణ..వరికపూడిశెల:** ఈ మాచర్ల నియోజకవర్గంలో పక్కనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నాకూడ సాగునీటికి, మంచినీటికి దశాబ్దాలుగా ఎద్దడి మన కళ్లెదుట కన్పిస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. ఈరోజు పుట్టిన బిడ్డకు అందని తల్లిపాల మాదిరిగానే సముద్రంలో ప్రయాణిస్తున్నవారికి దక్కని గుక్కెడు మంచినీటి మాదిరిగానే ఇన్ని దశాబ్దాలపాటు కృష్ణమ్మ ఒడ్డున ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణానది నీరు దక్కని పరిస్థితి ఈ ప్రాంతంలో ఉందన్నారు.. ఇవాళ రూ.340 కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతల ద్వారా పల్నాడుకు కృష్ణమ్మనీరు అందించబం జరుగుతుందని గర్వంగా చెబుతున్నానని అన్నారు. గతంలో మీరు గమనించే ఉంటారని, ఇదే వరికపూడిశెలకు గతంలోఎన్నికలకు కేవలం నెల ముందు గతపాలకులు 2019 ఫిబ్రవరి, మార్చిమాసాల్లో ఈ ప్రాజెక్టుకు ఎటువంటి అనుమతులు లేకపోయినా కూడా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూమి, ఏమాత్రం ప్రొక్యూర్ చేయకుండానే అందరినీ మోసం చేసేందుకు టెంకాయ కొట్టారన్నారు. ఇదే ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈ నెల 6వ తేదీన అటవీశాఖ నుంచి అనుమతులు వచ్చాయని, అలాగే అభయారణ్యం కావటం వల్ల నేషనల్ బోర్డు ఆఫ్ వైల్డ్‌లైఫ్ నుంచి కూడ ఈఏడాది మే నెలలో అనుమతులు వచ్చాయన్నారు. ఈప్రాజెక్టుకు అవసరమైన భూములను కూడ వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత, ప్రొక్యూర్ చేశామని తెలిపారు. అన్నిఅనుమతులు తీసుకొచ్చిన తర్వాత పనులు ప్రారంభిస్తున్నామని సిఎంతెలిపారు. ఈ లిఫ్ట్‌ను నాలుగు పంపులతో నాగార్జునసాగర్‌కు 40 కి.మీ ఎగువన నిర్మిస్తున్నామని, వరికపూడిశెల వాగు నుంచి రోజుకు 281 క్యూసెక్కుల చొప్పున మొదటి దశలో 1.57 టీఎంసీల నీటిని తరలించటం ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ లిఫ్ట్ ద్వారా 20వేలమంది జనాభాకు మంచినీరు అందించే మంచి జరుగుతుందన్నారు. దాదాపు రూ.340 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతానికి నీటిని తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతుందని సిఎం జగన్ తెలిపారు. ఈ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత జౌషదమో పూర్తిగా తెలిసిన వ్యక్తులో నేను ఒకరిని అని సిఎం అన్నారు. ఈ ప్రాజెక్టే కాకుండా ఈ పల్నాడును, ఈ పౌరుషాల గడ్డను, అభివృద్ధి గడ్డగా మార్చటానికి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత ఏడు దశాబ్దాలుగా ఎవరూ సాహసం చేయని విధంగా ఈప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి మీద మీ బిడ్డ ప్రభుత్వం గత 53 నెలలుగా ప్రతి అడుగు వేస్తూ వచ్చామన్నారు. నేను విన్నాను,. నేను ఉన్నానని మాత్రమే మీ బిడ్డ జగన్ చెబుతాడుని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటను, ఇచ్చిన ఎన్నికల ప్రణాళికలను ఒక బైబిల్‌గా, ఖురాన్‌గా, భగవద్గీతగా భావించి, అక్కచెల్లెమ్మల బతుకుల్లో మార్పు తీసుకురావటానికి తపిస్తూ అడుగులు వేయటం జరుగుతోందన్నారు. మీ బిడ్డ ఏ పొత్తుల్ని నమ్ముకోలేదని అన్నారు.

# విచారణ నేటికి వాయిదా

వివరించారు. ఈ కేసు విచారణ సందర్భంలో సీఐడీ తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు. ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోసం అనారోగ్యసమస్యలను సాకుగా చూపిస్తున్నారని ఆయన వాదించారు. కోర్టు కోరినట్లుగానే ఆయన ఆరోగ్యస్థితిపై వైద్యుల నివేదికను అందించామని, చంద్రబాబుకు పూర్తి స్థాయి బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. ఉభయుల వాదనలు విన్న హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది. **కోడికత్తి కేసును ఈ నెల 23కు వాయిదా వేసిన ఏపీ హైకోర్టు:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయనపై నాలుగున్నర ఏళ్ళ కితం విశాఖ ఎయిర్‌పోర్టులో కోడికత్తితో హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడు శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ హైకోర్టు ఈ నెల 23వ తేదికి వాయిదా వేసింది. నాలుగేళ్ళకుపైగా తనకు బెయిల్ మంజూరు చేసే విషయంలో కింద కోర్టులు ప్రతికూల నిర్ణయాలు తీసుకున్నాయని పిటిషనర్ తరపున అతని న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. తన కేసులో బెయిల్ మంజూరులో జాప్యం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పడుతున్నట్లు తన న్యాయవాదుల ద్వారా కోడికత్తి కేసు నిందితుడు కోర్టుకు వివరించారు. ఈ కేసులో తదపురి విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

# రాష్ట్రానికి తుఫాను గండం!

≫ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై తో సహా ఉత్తరాది జిల్లాల్లో రాబోయ మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో కుండపోతగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. జాలర్లు చేపలవేటకు వెళ్లవద్దని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పడమటిదిశగా ఈశాన్య దిశగా కదులుతూ గురువారం ఉదయం వాయుగుండంగా మారుతుందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ వాయుగుండం ఒడిశావైపు తీరం దాటే అవకాశాలు వల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లోనూ వర్షాలు పడనున్నాయి. సముద్రతీర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో చెదురుముదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాల వల్ల అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు భారీగా వర్షాలు కురవటం అనవాయితీ. ఈ రుతుపవనాల ప్రభావిత వర్షాలే భూగర్భ జలాల నీటి మట్టాన్ని పెంచి పంటలకు సాగుజలాలను సకాలంలో అందేలా చేస్తాయి.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 818278
2nd Prize Rs.7000/- 88638
3rd Prize Rs.3500/-
03139 07901 11247 31541 35267
46019 55291 69522 82012 98765
4th Prize Rs.200/-
0884 2425 3365 3999 4165 4890 6417
8806 9006 9941
5th Prize Rs.100/-
3110 3196 3203 5759 6466 7511 7595
8602 9356 9388
6th Prize Rs.50/-
0023 1623 2682 4555 6731 7694 8934
0129 1688 3016 4629 6790 7713 8966
0153 1774 3052 4710 6818 7952 9074
0180 1792 3285 5079 7158 7962 9153
0300 1845 3307 5227 7182 8084 9199
0386 1935 3309 5281 7303 8107 9555
0406 2123 3504 5529 7357 8110 9561
0409 2149 3564 5546 7360 8121 9747
0442 2237 3829 6222 7409 8378 9871
0586 2399 3944 6394 7469 8408 9889
0905 2405 3966 6453 7494 8525
1004 2524 4244 6494 7557 8783
1142 2562 4395 6501 7562 8872
1219 2594 4400 6594 7610 8883
1305 2606 4423 6703 7656 8922

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 786149
2nd Prize Rs.7000/- 58477
3rd Prize Rs.3500/-
34007 35371 42439 45754 51913
68698 71547 85531 95962 97526
4th Prize Rs.200/-
1697 1874 2598 3144 3555 3700 6617
6751 7288 7842
5th Prize Rs.100/-
2249 3915 4737 6387 6727 7159 8426
8810 8819 9956
6th Prize Rs.50/-
0035 1809 3280 4952 6418 7911 9179
0039 1945 3324 4961 6471 7959 9213
0091 2145 3489 5006 6671 7961 9334
0445 2310 3617 5123 6714 7970 9453
0465 2509 3633 5162 6828 8054 9494
0536 2571 3658 5198 7178 8193 9635
0669 2605 3868 5304 7207 8488 9648
0705 2678 3953 5549 7377 8517 9729
0773 2823 3973 5636 7569 8710 9762
0975 2845 4086 5659 7598 8805 9899
1117 2858 4138 5783 7731 8842
1289 2953 4173 6061 7737 8961
1425 2988 4478 6103 7784 8994
1522 3087 4736 6218 7864 9047
1673 3247 4740 6296 7907 9081

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 134915
2nd Prize Rs.7000/- 77980
3rd Prize Rs.3500/-
04212 07026 20037 29218 60766
65749 68081 80098 82028 84584
4th Prize Rs.200/-
1151 2241 3707 4981 5296 5509 5951
8460 8627 9427
5th Prize Rs.100/-
0262 1522 3396 5585 5926 6875 7109
7891 8269 8741
6th Prize Rs.50/-
0110 1197 3427 4756 6207 7638 9004
0111 1777 3607 4980 6310 7687 9034
0328 1820 3812 5161 6523 7807 9127
0335 1891 3832 5165 6526 7855 9199
0419 2054 3838 5269 6681 7873 9202
0493 2152 3878 5270 6711 7878 9224
0505 2157 4084 5592 6787 8071 9385
0593 2684 4093 5622 6913 8189 9555
0601 2715 4218 5731 6936 8266 9650
0618 2988 4288 5762 7032 8487 9753
0715 3087 4302 5771 7099 8488
0727 3088 4401 5911 7274 8573
0749 3102 4458 5967 7405 8745
1044 3260 4665 5975 7424 8811
1152 3325 4699 6024 7563 8837

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 633636
2nd Prize Rs.7000/- 19428
3rd Prize Rs.3500/-
01775 08518 19061 20336 20591
29088 72876 73946 74405 77917
4th Prize Rs.200/-
2470 3171 4300 4481 5536 6181 6370
6706 7286 8459
5th Prize Rs.100/-
0345 1033 2889 3794 5122 5302 7272
8790 9504 9732
6th Prize Rs.50/-
0137 1584 3268 4428 6088 7239 9033
0201 1787 3508 4442 6262 7302 9209
0277 1829 3546 4539 6297 7392 9302
0663 2046 3651 4616 6395 7680 9399
0792 2061 3657 4881 6406 8069 9413
0812 2263 3716 4892 6514 8109 9427
0888 2485 3814 4966 6516 8174 9650
0908 2541 3910 5209 6530 8378 9811
1141 2555 4049 5318 6613 8418 9824
1240 2587 4109 5518 6634 8427 9930
1243 2866 4130 5549 6659 8510
1265 2921 4262 5599 6867 8633
1424 3028 4274 5704 6953 8654
1490 3036 4289 5895 6986 8850
1511 3092 4329 5945 7087 9009

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 528885
2nd Prize Rs.7000/- 09593
3rd Prize Rs.3500/-
15436 20289 39017 57764 59853
70279 78646 79078 84154 97587
4th Prize Rs.200/-
0899 1380 2121 2554 3100 3135 4820
6373 6565 9913
5th Prize Rs.100/-
1880 1907 2064 2381 4116 5497 6770
8495 9295 9377
6th Prize Rs.50/-
0038 1739 3057 4502 5847 7626 9335
0186 1780 3093 4589 5850 7852 9410
0390 1928 3237 4634 5916 7887 9473
0426 2001 3403 4640 6109 7925 9506
0451 2017 3408 4977 6272 7943 9513
0467 2123 3803 5029 6363 8146 9522
0840 2144 3902 5067 6448 8512 9601
0877 2260 3908 5199 6523 8524 9848
0895 2396 3959 5226 6690 8552 9856
1250 2454 4124 5235 6755 8643 9960
1326 2534 4131 5284 6995 8731
1363 2557 4190 5379 7058 8790
1435 2560 4224 5414 7308 8984
1544 2732 4259 5659 7365 9241
1586 2926 4321 5694 7622 9308

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 386971
2nd Prize Rs.7000/- 59193
3rd Prize Rs.3500/-
25495 27749 34250 46107 47452
58362 62130 80080 87941 90565
4th Prize Rs.200/-
2066 3013 4585 4708 4890 5876 6484
6987 7965 8247
5th Prize Rs.100/-
0039 0924 1263 3130 5012 5220 6096
7644 9414 9793
6th Prize Rs.50/-
0250 1787 3437 5284 6243 7747 8950
0310 1820 3457 5366 6415 7754 9272
0313 1831 3514 5377 6556 7931 9408
0353 1938 3592 5409 6821 7966 9532
0356 2141 3687 5522 6966 8234 9726
0366 2178 3761 5532 6998 8274 9768
0552 2372 4140 5542 7091 8297 9794
0788 2626 4141 5633 7096 8385 9874
1004 2768 4448 5704 7406 8390 9882
1076 2961 4581 5814 7420 8505 9923
1126 3010 4755 5894 7455 8587
1148 3127 4821 5999 7473 8637
1163 3226 4829 6009 7478 8733
1282 3283 5116 6145 7564 8763
1577 3412 5210 6183 7731 8873

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 534187
2nd Prize Rs.7000/- 66391
3rd Prize Rs.3500/-
02827 22711 24489 37802 40565
54378 73380 85857 91586 94581
4th Prize Rs.200/-
0968 1386 2745 2883 2945 3457 7002
7707 7853 9539
5th Prize Rs.100/-
3201 4377 4634 5036 5358 5602 5932
6269 6410 8547
6th Prize Rs.50/-
0056 1600 3646 4960 6262 8091 9265
0064 1796 3661 4961 6357 8110 9298
0167 1848 3714 5204 6542 8189 9365
0239 1856 3861 5241 6605 8452 9417
0274 1915 3989 5287 6642 8573 9435
0435 1923 4100 5369 6801 8826 9448
0626 1944 4149 5374 6829 8830 9491
0629 2299 4312 5472 7041 8844 9569
0725 2419 4328 5542 7182 8922 9718
0753 2430 4546 5562 7238 9145 9918
0961 2451 4630 5770 7374 9162
0994 2852 4791 5870 7599 9163
1221 3209 4859 6093 7858 9172
1514 3526 4900 6111 7921 9181
1563 3528 4934 6199 7990 9213

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 831850
2nd Prize Rs.7000/- 12223
3rd Prize Rs.3500/-
05175 06368 15170 42719 49321
53783 61863 77366 79003 95817
4th Prize Rs.200/-
0269 2367 3174 3481 4847 5460 6758
7282 9260 9909
5th Prize Rs.100/-
0639 0876 0922 3625 4179 4273 4301
4816 4897 7381
6th Prize Rs.50/-
0078 1338 2489 4410 5971 7565 8998
0095 1359 2633 4560 6008 7663 9242
0099 1374 2790 4721 6089 8062 9301
0122 1393 3126 4800 6145 8071 9314
0422 1460 3258 4803 6233 8094 9554
0481 1744 3434 5099 6475 8255 9564
0515 1916 3454 5112 6500 8320 9584
0625 1922 3506 5148 6506 8401 9768
0691 2042 3640 5222 6643 8449 9817
0882 2128 3662 5267 6647 8475 9936
0913 2181 3992 5363 6710 8569
1009 2266 4016 5448 6949 8615
1077 2290 4141 5554 7221 8697
1159 2443 4156 5692 7229 8861
1268 2470 4208 5871 7398 8986

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 332518
2nd Prize Rs.7000/- 45937
3rd Prize Rs.3500/-
23286 23946 39149 52075 70660
77167 79474 83381 88660 96905
4th Prize Rs.200/-
0927 2234 2841 3252 4102 5368 5683
6139 6670 8635
5th Prize Rs.100/-
0458 0495 1204 1637 1868 3439 3474
5965 7086 8852
6th Prize Rs.50/-
0032 2172 3553 4925 5685 6787 8205
0084 2181 3565 4993 5723 6896 8311
0210 2446 3575 5008 5761 7077 8651
0503 2481 3583 5048 5801 7393 8687
0620 2548 3745 5051 5809 7396 8741
0961 2620 3859 5077 5835 7462 8932
0974 3064 4046 5138 5885 7672 9490
1196 3082 4057 5161 5898 7811 9502
1413 3105 4116 5278 5927 7846 9542
1429 3161 4137 5409 5975 7944 9994
1573 3237 4143 5515 6157 7959
1945 3396 4552 5526 6389 7979
1946 3440 4627 5569 6620 7995
1980 3536 4790 5582 6624 8023
2071 3538 4911 5648 6625 8095

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 168451
2nd Prize Rs.7000/- 85631
3rd Prize Rs.3500/-
23238 30148 30567 51795 51858
64530 66420 68562 86389 93707
4th Prize Rs.200/-
1142 1557 2302 2490 3321 4255 4561
4922 6257 7882
5th Prize Rs.100/-
0193 0916 1189 1638 3759 6114 7031
7337 7531 7697
6th Prize Rs.50/-
0300 1687 3222 4105 5905 6949 8402
0397 1732 3260 4113 5924 6974 8475
0455 1887 3294 4153 5958 6978 8613
0484 2009 3408 4333 5984 7046 8733
0497 2181 3526 4462 6018 7048 8872
0502 2301 3621 4660 6043 7053 9006
0524 2388 3686 4827 6157 7091 9378
0658 2638 3734 4917 6194 7100 9886
1036 2754 3771 5098 6509 7266 9918
1058 2789 3876 5129 6515 7589 9957
1083 2825 3934 5487 6549 7600
1112 2902 3989 5617 6567 7712
1250 2912 4015 5802 6660 7908
1283 2937 4037 5813 6889 7939
1404 3181 4038 5895 6898 8272

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 454625
2nd Prize Rs.7000/- 19346
3rd Prize Rs.3500/-
14258 18906 24745 34742 45685
69632 73345 83675 91264 99425
4th Prize Rs.200/-
1753 2333 3185 5652 7511 9071 9356
9407 9745 9778
5th Prize Rs.100/-
0799 2031 2507 2733 3120 3484 4485
4624 4674 6483
6th Prize Rs.50/-
0145 2197 3098 4727 5805 7167 8659
0180 2288 3125 4760 5809 7369 8758
0200 2320 3397 4837 5906 7531 8795
0857 2361 3486 4841 6052 7537 8978
1020 2375 3531 4850 6062 7593 9053
1057 2511 3567 4913 6126 7838 9114
1131 2522 3644 4956 6263 7901 9297
1331 2547 3814 5026 6385 7970 9495
1355 2614 3884 5116 6400 8074 9760
1611 2753 3907 5118 6523 8182 9995
1716 2755 3939 5310 6632 8219
1733 2758 3984 5349 6652 8421
1758 2761 4082 5364 6795 8525
1768 3052 4147 5467 6804 8554
2165 3065 4362 5729 6850 8648

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 929359
2nd Prize Rs.7000/- 64982
3rd Prize Rs.3500/-
13465 24705 39326 45454 46367
59317 68947 75891 88423 96810
4th Prize Rs.200/-
0617 1358 1780 5081 6938 7275 7376
7951 7968 8071
5th Prize Rs.100/-
0761 3055 3287 5719 6260 6271 6589
7211 9006 9827
6th Prize Rs.50/-
0404 1660 2680 4770 6256 7460 9073
0409 1671 2922 4773 6265 7545 9146
0580 1693 2945 4790 6379 7612 9171
0803 1730 2955 4897 6390 7665 9215
0907 1742 3119 5029 6438 7884 9221
0988 1831 3528 5115 6461 7920 9242
1009 1841 3569 5258 6733 8066 9320
1024 1894 3577 5384 6791 8297 9366
1142 1904 3663 5474 6952 8383 9790
1272 1982 3706 5492 7011 8617 9968
1302 2052 3764 5782 7091 8637
1321 2171 3768 5853 7208 8708
1403 2174 3836 5929 7381 8784
1455 2359 4583 6022 7424 8925
1527 2476 4619 6172 7457 9072

# పోరాట యోధులు మన గిరిజన వీరులు

≫ ఏకలవ్య పాఠశాలల్లో ,24 గిరిజన ప్రాంతాల్లో స్థాపించబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మారుమూల పిహెచ్‌సి దారకొండకు రెడ్ క్రాస్ ద్వారా అందజేసిన అంబులెన్స్ ను గవర్నర్ ప్రారంభించారు. ఇదిలా ఉండగా ప్రసంగానికి ముందు గవర్నర్ తెలుగులో సంభోదించి అందర్నీ ఆకర్షించారు. మరో రెండు వాక్యాలు తెలుగులో మాట్లాడి ఆంగ్లంలో ప్రసంగాన్ని కొనసాగించారు. సభా ప్రాంగణానికి చేరుకునే ముందు సభాస్థలిలో ఒక మొక్కను నాటారు. అలాగే అక్కడ వన్ ధన్ మార్ట్, జీసిసి ఉజ్వల యోజన, సికిల్ సెల్ అనీమియా పరీక్ష కేంద్రం, చాయాచిత్ర ప్రదర్శన స్టాల్సు ను తిలకించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు ఐటిడిఏ తరుపున జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, హక్కులు పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. స్వాతంత్ర సమర యోధులు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని గిరిజనాభివృద్ధికి ఇంకా మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రధామ మంత్రి యోచన చేస్తున్నారని చెప్పారు. బిర్సా ముండా ఆదివాసీల హక్కులు కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసారని చెప్పారు. దేశంలో 115 గిరిజన జిల్లాలు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా కు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిదిగా విచ్చేసారని తెలిపారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలిచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 13 వేల ఐదు వంత రైతు భరోసా అందిస్తున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజి నిర్మాణం చేసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ లో కాఫీ సాగు, గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ , రైతు భరోసా, ఉపాధి హామీ పనులు , రహదారుల నిర్మాణాలు , గృహ నిర్మాణ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. జిల్లా లో మూడు ప్రచార వాహనాలు 430 గ్రామ పంచాయతీలలో పర్యటిస్తాయని చెప్పారు. జిల్లా లో 87 శాతం గిరిజన జనాబా ఉన్నారని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది పివిటిజి గిరిజనులున్నారని అన్నారు. అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ నియోజక వర్గంలో 600 కోట్ల తో 317 రోడ్లు నిర్మించామని చెప్పారు. ఇంజరి, బూసిపుట్టు , గిన్నెల కోట, కుంతర్ల వంటి మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించామని తెలిపారు. డుంబ్రిగుడ మండలంలో 17 కోట్లతో మూడు వంతెలను నిర్మించినట్లు చెప్పారు. రెండు వందల సెల్ టవర్లు ను నిర్మించి మారుమూల గ్రామాలకు కమ్యూనికేషన్ సదుపాయాలు కలిప్పించామన్నారు. కొత్తగా డిఎస్‌సి ని నిర్వహించాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె మురళి , సంయుక్త కలెక్టర్ జే శివ శ్రీనివాసుల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పి ధీరజ్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ సహాయ సంచాలకులు మహ్మమద్ సఫి, ట్రైకార్ డైరెక్టర్ ఇ రవీంద్రబాబు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అదికారులు విఎస్ ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరావు, డిఆర్‌పిఓ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి విజయశాంతి రాజీనామా

## 17న రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్15:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నుంచి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ జాబితాలోకి బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి చేరనున్నారు. తాజాగా బిజెపికి ఆమె రాజీనామా చేశారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను పంపించారు. కాంగ్రెస్ నేతలు విజయశాంతితో ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చేరాల్సిందిగా సాదరంగా ఆహ్వానించినట్లు సమాచారం. పలువురు సీనియర్ నేతలు గురువారం ఆమె నివాసానికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా అధికారికంగా ఆహ్వానం పలుకుతారని సమాచారం. 17న రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ శుక్రవారం నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తర్వాత ఆమె ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
తదియ మ.12.34, మూల రా.2.16
వ.రా.12.43-2.16,
దు.ఉ.9.58-10.44
2) మ.2.30-3.15
శుభసమయం ఉ.7.50-8.20 విశాఖ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు మీ శక్తికి మించిన కార్యక్రమాలు నిర్వహించ వలసి వస్తుంది. అధికంగా శ్రమిస్తారు.

**వృషభం :** గౌరవనీయ స్థానాలలోని వారితో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. దైవ దర్శనం

**మిథునం :** స్థిరాస్తి వ్యవహారాలు సానుకూల పడతాయి. ఆర్థిక పరిపుష్టిని సాధించగలుగుతారు.

**కర్కాటకం :** నిజమైన శ్రేయోభిలాషులు ఎవరన్నది తెలుసుకొనగలుగుతారు.

**సింహం :** వ్యాపారస్తులకు మధ్యస్తంగా ఉంటుంది. అసత్యమైన ఆరోపణలను త్రిప్పికొట్టగలుగుతారు.

**కన్య :** ధైర్యసాహసాలను కనబరుస్తారు. దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు.

**తుల :** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. ఇతరుల నుండి వాగ్దానాలను తీసుకుంటారు.

**వృశ్చికం :** మీకు చెడు చేయాలనుకునే వారికి కాలం తగిన గుణపాఠం చెబుతుంది. బదిలీ సూచనలు.

**ధనుస్సు :** ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మకరం :** మానసిక వత్తిడిని కలిగి ఉంటారు. ధన వ్యయాన్ని కలిగి ఉంటారు. అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** మనసుకు ఊరట కలిగించే శుభవార్తలను వింటారు. కీళ్ళనొప్పులు బాధించే సూచనలు.

**మీనం :** ఇంచుమించుగా అన్ని పనులు సానుకూల దిశలోనే ఉంటాయి. స్వగృహ యోగ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్మోహన్‌రెడ్డి పాలనకు త్వరలోనే చరమ గీతం

## - మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం నవంబర్ 15, ప్రభాతవార్త** కడపలో కూడా పునాదులు కదులు తుంటే ప్రొద్దుటూరు ప్రవీణ్‌కుమార్ పై అక్రమ కేసులు మరువక ముందే పులివెందల ఇన్‌చార్జి బీ టెక్ రవి లు పై అక్రమ కేసులు , చంద్రబాబు నాయుడు అరెస్టుని ఖండిస్తూ ప్రజలు ఎలా రోడ్ పైకి వచ్చారో చూశాక కూడా




జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని అతి త్వరలో జగన్మోహన్‌రెడ్డి పాలనకు చరమ గీతం పాడే రోజు వుందని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 10సంవత్సరాలు బెయిల్ పై వుండి ముఖ్యమంత్రి అయ్యాడు అని తన మురికి అందరిపై వుండాలి అనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అబధ్రత భావం చాలా ఎక్కువ గా ఉందన్నారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీకే వుందన్నారు. సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన , సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన అని అన్నారు. సంపద వద్దూ అప్పులు చేసేద్దాం అనేది వైసీపీ నిర్ణయం సంక్షేమ పథకాలు అమలు పై సవాల్ ఎవరైన డిబేట్ కి రండి నవరత్నాలు 99శాతం అమలు చేశామని చెప్పడం బూటకం అని అమ్మ వడి ఎంత మంది వున్నా అందరికీ అని చెప్పి ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నారు. 15వేలు కు 2 వేలు తగ్గించారు. పెన్షన్ లు 200వుండగా 1800పెంచి 2000 చేసుకున్నాం....దానిని జగన్ 2750కి మాత్రమే పెంచారు. అందరికీ ఇళ్లు పేరిట 7000కోట్లు వైసీపీ నేతలు మింగేశారన్నారు. 16లక్షల మంది కీ ఫీజ్ రీయెంబరె స్మెంట్ ఇస్తే జగన్ 9లక్షలు మందికి మాత్రమే ఇచ్చారన్నారు. మధ్యపాన నిషేదం కి తూట్లు పొడిచారు జలయజ్ఞం ఆనాడు చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ కి 62వే లకోట్ల రూపాయలు టీడీపీ హయాంలో ఖర్చు పెట్టాం, ప్రతి సోమవారం పోలవరం కి కేటాయించిన 72శాతం పూర్తి చేస్తే జగన్ ప్రభుత్వం ఒక్క శాతం కూడా చేయలేదు. ఆరోగ్య శ్రీ కి కూడా తూట్లు పొడిచారు. అర్నాబ్ గో స్వామి వంటి జర్నలిస్టుకి అనర్గళంగా సమాధానం చెప్పిన మా నాయకుడు లోకేష్ భాషపై జగన్ మోహన్‌రెడ్డి కామెంట్స్ చేయడం విడ్డూరంగా వుందన్నారు. జగన్ అయితే ఒక్క ప్రశ్నకి కూడా సమాధానం చెప్పలేదు ఈనెల 27నాటికి హాస్పిటల్ ల బిల్లు లు పే చేయకపోతే ఆరోగ్య శ్రీ వైద్యం ఆపేస్తామని చెప్పారు. అంటే పరిస్థితి అర్ధం అవుతుందన్నారు.ఏపీ హేట్స్ జగన్ పోస్టర్ ని ఆవిష్కరించిన టీడీపీ, జనసేన పార్టీలు టీడీపీ జనసేన ఉత్తరాంధ్ర సమన్వయక సమావేశం ఏర్పాటు చేశారు. ఆరు అంశాలు మ్యానిఫెస్టోలో పెట్టాం దాని ప్రకారం ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తాం అని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల దొంగ ఓట్లు వున్నాయి, అని ఎలక్షన్ కమిషన్ చెప్పిందన్నారు. దీనిపై టిడీపీ జనసేన ప్రత్యేక దృష్టి సారించాం...అధికారులు కలుస్తాం దొంగ ఓట్లు తొలగించేలా చర్యలు తీసుకుంటాం అని వివరించారు.



## జీయర్‌ను కలిసిన పాపా రాయుడు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 15, ప్రభాతవార్త ః విజయవాడలో శ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వికాస్ తరంగిణి అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపా రాయుడు బుధవారం కలిశారు. స్వామి వారి తిరు నక్షత్రం సందర్భంగా స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జియ్యర్ స్వామి వారి జన్మస్థలం మండపేట మండలం ఆర్తమురు కావడంతో స్వామి వారు గ్రామ యోగక్షేమాలు పాపా రాయుడిని అడిగి తెలుసుకున్నారు. పేరు పేరున అక్కడి వారిని అడిగారు. గ్రామం సుభిక్షంగా ఉంటుందని జియ్యర్ స్వామి ఆశీర్వదించారు.

# తిరుమల సమాచారం

## స్వర్ణరథంపై సిరులతల్లి

**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీమహాలక్ష్మి అంశమైన తిరుచానూరులో కొలువైన పద్మావతిదేవి కార్తీకబ్రహ్మోత్సవాల్లో బుధవారం సాయంత్రం సిరులతల్లి స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనభాగ్యమిచ్చారు. సంధ్యా సమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సంపై శ్రీవారిదేవేరి పద్మావతి వేంచేపుచేసి దర్శనమివ్వడంతో మహిళా భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిని చాటారు. దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. స్వర్ణరథంమీద కొలువుదీరి ఊరేగిన అమ్మవారిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు అశ్వాలుగా లాగారు. స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సతీమణి, జెఇఒ వీరబ్రహ్మం దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఈఈ నరసింహ



మూర్తి, డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, విజిఒ బాలిరెడ్డి, సూపరింటెండెంట్ వాణి, భక్తులు ,మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై గజలక్ష్మి



**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీవేంకటేశ్వరస్వామి దేవేరి శ్రీపద్మావతిఅమ్మవారు కార్తీక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి భక్తులను కటాక్షించారు. 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి. పద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరు ఆలయ మాడవీధులు భక్తులతో నిండిపోయాయి. వేలాదిమంది రావడంతో టిటిడి అధికారులు ,పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా ముగిసింది. గరుడవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. ఈ రోజు ఉదయం సర్వభూపాల వాహనంపై సర్వాంతర్యామి అలిమేలుమంగ ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

## ప్రేమ పేరుతో వేధింపులు ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య పోలీసుల అదుపులో నిందితుడు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త** విశాఖలో ప్రేమ వేధింపుల కారణంగా ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాధ ఘటన పీఎం పాలంఎ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయిరాం కాలనీలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల సమాచారం మేరకు విశాఖ నగరంలోని కొమ్మాది సాయిరాం కాలనీలో గుర్రం శ్రావణి తులసి (16) తల్లిదండ్రులతో ఉంటుంది. ఈమె చైతన్య కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. గత కొంత కాలంగా శృావణి తులసిని ప్రేమించాలంటూ భరత్ అనే యువకుడికి వేధిస్తూ వచ్చాడు. దీంతో ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమ కుమార్తె వెంట పడవద్దని భరత్‌ను మందలించారు. అయినప్పటికీ కూడా భరత్ పట్టించుకోకుండా శ్రావణి కళాశాలకు వెళ్లి వచ్చేటప్పుడు వెంటపడి వేధిస్తూ వచ్చాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావణి బుధవారం వేకువ జామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసే సరికి విగతజీవిగా తమ కుమార్తె వ్రేల్లాడుతూ ఉండడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పీఎం పాలెం పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై మృతురాలి కుటుంబ సభ్యులు స్థానికులను పోలీసులు అడిగి తెలుసుకున్నారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలై ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 15 ప్రభాతవార్త** కరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాములు వారి దర్శనార్థం వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సదరన్ రైల్వే ప్రయాణికుల ముఖ్య ట్రాఫిక్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులకు రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకు ఈ మ ఏరకు సమ్మతి కోరినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. కాకినాడ నుంచి కొట్టయాం వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16, 23, 30 తేదీల్లోను, డిసెంబర్ 7, 14, 22, 28, జనవరి 2024లో 04, 11, 18 తేదీల్లో ప్రతి గురువారాల్లోను, తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి కాకినాడలో మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18, 25, డిసెంబర్, 02, 09, 16, 23, 30, జనవరి 2024లో 6, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో నడుపుతున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కొల్లాంల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారం బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కోల్లాం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26, డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారాల్లో నర్సాపూర్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో ఈ నెల 20, 27, డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో కొట్టయాం నుంచి నర్సాపూర్‌కు బయల్దేరుతుంది. మచిలీపట్నం నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13 తేదీల్లో ప్రతి



శనివారాల్లో మచిలీపట్నం నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయం నుంచి మచిలీపట్నంకు వెళ్లేప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో బయల్దేరుతుంది. సికింద్రాబాద్ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25, డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరుతుంది. కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22, 29, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం న ఉంచి కాచిగూడ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17, 24 డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 13, 20 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరుతుంది. విజయవాడ నుంచి క ఒట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో విజయవాడ నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. ఆదిలాబాద్ నుంచి కొట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 11, 18, 25, జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో ఆదిలాబాద్ ను ంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్ స్ప్రెస్ రైలు డిసెంబర్ 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరుతుంది. నాందేడ్-కొల్లం-నాందేడ్‌ల మ ధ్య కూడా శబరిమలైన ప్రత్యేక రైలు సర్వీసులను నడిపేందుకు కారిడార్ బ్లాక్ సాంకేతిక పనులు జరుగుతున్నందున ఈ రెండు రైలు సర్వీసులను ఈ రెండు మార్గాల్లో నడిపేందుకు సాధ్యం కాకపోవచ్చు అని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

## 23నుండి అలిపిరిలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిది** కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సప్తగిరులచెంత తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణమందిరంలో ఈనెల 23నుండి నిర్వహించనున్న "శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం"కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల చేస్తోంది. తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా 23వతేదీ నుండి నిరంతరాయంగా జరపతలపెట్టిన ఈ విశేష హోమంలో పాల్గొనే భక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి టిక్కెట్ కొనుగోలుచేయాలి. ఇందుకు గురువారం మధ్యాహ్నం 2గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న పరిమిత టిక్కెట్లను భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌లో బుక్‌చేసుకోవాలి. ఒక టిక్కెట్‌పై ఇద్దరిని అనుమతినిస్తారు. తొలివిడతగా జరుపతలపెట్టిన ఈ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం నిరంతరాయంగా కొనసాగుతుంది. లోకక్షేమం ఆకాంక్షిస్తూ అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో ఈ హోమం కోసం టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ఈ హోమం కోసం చేపట్టిన ఏర్పాట్లు, పనులను బుధవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు పాల్గొని పరిశీలించారు. హోమం నిర్వహణ, భక్తులు సాఫీగా కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేపడుతున్నారు.

## కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చలపతిరావుకు బాప్‌రెడ్డి అవార్డు

**అంబాజీపేట , నవంబర్ 15, ప్రభాతవార్త :** అంబాజీపేట డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి, కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బివి చలపతిరావు బాప్‌రెడ్డి అవార్డు వరించింది. ఈమేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీపీఎఐ) నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఐసీపీహెచ్ఎం) 2023 ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ 50వ గోల్డెన్ జూబ్లీ అంతర్జాతీయ సదస్సు జరిగిందన్నారు. ఈ సదస్సులో సమగ్ర సస్యరక్షణ ద్వారా కీటక శాస్త్రంలో సమగ్రమైన ప్రయోగాలు చేసినందుకు, జీవ నియంత్రణ ప్రయోగాలను విజయవంతంగా అభివృద్ధి చేసినందుకు బాప్‌రెడ్డి అవార్డు లభించినట్లు చలపతిరావు తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సుకి వివిధ రంగాల్లో కృషి చేసిన దేశ, విదేశ




శాస్త్రవేత్తలు హాజరయ్యారన్నారు. హైదరాబాద్ ఏపీసీ అండ్ సెక్రటరీ టు గవర్నమెంట్, అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ పీజేటీఎస్ఏయు వైస్ చాన్స్‌లర్ ఎం.రఘునందనరావు చేతుల మీదుగా బాప్‌రెడ్డి అవార్డును అందుకున్నానన్నారు. ఈ కార్యక్రమానికి ఎఎన్‌జిఆర్‌యు వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి, న్యూఢిల్లీ ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ సునీల్ చంద్రదుబే, గురుగ్రామ్ ధనూక అగ్రిటెక్ లిమిటెడ్ చైర్మన్ ఆర్.జి అగ్రవాల్, బైయో ఆసిసిటిక్స ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డాక్టర్ కెఆర్‌కె రెడ్డి పాల్గొన్నారన్నారు.

చలపతిరావుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానిక పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, భోదనేతర సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సంక్షేమ సారధి జగన్

### ధర్మాన కృష్ణదాస్

**శ్రీకాకుళం, నవంబరు 15 (ప్రభాతవార్త ప్రతినిధి)** ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట నియోజకవర్గంలో జరిగింది. దీనికి ముందు నియోజకవర్గ పరిధిలోని మబుగాంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణదాస్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక శ్రీకాకుళం జిల్లా రూపురేఖలే మారిపోయాయన్నారు. ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వంశధార ప్రాజెక్ట్, మూలపేట పోర్టు, ఉద్దానం మంచినీటి పథకం లాంటి కార్యక్రమాలతో శ్రీకాకుళం జిల్లా ప్రగతి పథంలో నడుస్తోందన్నారు.

## సోమవారాల్లో కార్తీకదీపోత్సవం

### 3వేలమంది గృహస్థులకు అవకాశం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా పవిత్రమైన కార్తీక మాసంలో వచ్చే సోమవారాల్లో కార్తీక దీపోత్సవాల ఏర్పాట్లు భక్తిభావం ఉట్టిపడేలా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. ఈనెల 20వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వెనుక ఉన్న మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే నవంబర్ 27న కర్నూలులోని ఏపిఎస్‌పి మైదానంలో, డిసెంబర్ 11వతేదీ విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లోని కాళీమాత ఆలయానికి ఎదురుగా దీపోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రెండేళ్ళుగా దాతల సహకారంతో దీపోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా తిరుపతిలో 2వేలమంది, మిగిలిన రెండు చోట్ల 3వేలమంది గృహస్థభక్తులకు అవకాశం కల్పిస్తామని అంచనా వేస్తున్నామన్నారు. కార్తీకమాస సోమవారం దీపోత్సవాలు నిర్వహణపై బుధవారం పద్మావతి విశ్రాంతి గృహంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు లోకనాథమ్, సుబ్రమణ్యం, విజిఒ బాలిరెడ్డి, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్‌అధికారి రాజగోపాల్, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులుతో కలసి ఆమె సమీక్షించారు. పవిత్రమైన కార్తీకమాసంలో భక్తితో నిర్వహించే దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీపప్రశస్తి, విశ్వక్సేనపూజ,పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మిపూజ, దీపలక్ష్మి నృత్యరూపకం, చివరగా కుంభ హారతితో రాత్రి 8.30గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## సమస్యలపై క్షేత్రస్థాయిలో ఐక్య పోరాటం

### - టిడిపి, జనసేన ఆత్మీయసమావేశంలో నేతలు

**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రప్రజల ఆకాంక్ష, ఆశయాల మేరకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ప్రజాక్షేత్రంలో పోరాటం చేయకతప్పదని టిడిపి, జనసేన పార్టీల నేతలు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో అధికారంలో వున్న వైసిపి నాలుగున్నరేళ్ళ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో సతమవుతున్నారని, స్థానికంగా సమస్యలపై నిలదీస్తే, అక్రమ కేసులు భయపెడుతున్నారని చర్చించారు. టిడిపి,జనసేన పార్టీల ఐక్యకూటమి అనంతరం తొలిసారిగా బుధవారం తిరుపతిలోని టిడిపి కార్యాలయంలో ఆత్మీయసమా వేశమ య్యారు. టిడిపి నుండి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహ యాదవ్, రాష్ట్ర,జిల్లాస్థాయి కమిటీ నాయకులు పుష్పావతియాదవ్, దంపూరిభాస్కర్, బుల్లెట్ రమణ, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, సురేంద్ర కుమార్, ఆర్‌సి మునికృష్ణ, ఊట్లసురేంద్ర నాయుడు, డాక్టర్ బాల సుబ్రమణ్యం, ఆర్‌పి శ్రీనివాసులు, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆనంద్ గౌడ్, మహేశ్‌యాదవ్, జనసేనడాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సింధుజ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకోసం గవర్నర్‌కు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమహేంద్రవరంలో వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదిల్లో అంతర్జాతీయ మహాసభలను ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ నిర్వహిస్తోంది.ఈ సభలకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావాల్సిందిగా ఆయన స్వయంగా కలుసుకుని పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు.ఈ సభలను చైతన్య విద్యాసంస్థలతో కలిసి పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తుందని ఆయన గవర్నర్‌కు వివరించారు. "ఆంధ్రమేవ జయతే" అనే నినాదంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.శ్రీరాజరాజనరేంద్రల వారి పట్టాబిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా ఈ తెలుగు మహాసభలును రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభల పట్ల గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆసక్తిని కన్పరిచినట్లు గజల్ శ్రీనివాస్‌తో పాటు ఆయనను కలుసుకున్న చైతన్యరాజు తెలిపారు.తెలుగు మహాసభల్లో నిర్వహించే అనేకాంశాలను గవర్నర్‌కు వివరించామని,ఈ కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న చైతన్యరాజును గవర్నర్ అభినందించారు.గజల్ శ్రీనివాస్ తెలిపారు,



అంతర్జాతీయ తెలుగు మహాసభలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వానిస్తున్న గజల్ శ్రీనివాస్

## దేవేరి పద్మావతికి శ్రీవారి స్వర్ణపాదాలు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ధరించే స్వర్ణ పాదాలను తనదేవేరి పట్టపురాణి తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అలంకరించేందుకు బుధవారం ఉదయం తిరుమలనుండి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఆనంద నిలయంలో కొలువైన శ్రీనివాసుడుకి అలంకరించే స్వర్ణపాదాలను మంగళవాయిద్యాల నడుమ ఛత్రచామరలతో తిరుచానూరుకు పంపారు. ఈ స్వర్ణపాదాలను మొదట తిరుచానూరులోని పసుపు మండపంవద్దకు చేర్చారు. అక్కడ అర్చకులు ప్రత్యేక



పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి ఆలయంలోనికి తీసుకెళ్ళారు.



## సీనియర్ అధ్యాపకుడు,పాత్రికేయుడు సూర్యదేవర సుబ్బారావు మృతి

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ జువాలాజీ అధ్యాపకుడు, పాత్రికేయుడు,న్యాయవాది సూర్యదేవర సుబ్బారావు(75) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.జంతు శాస్త్రంలో అధ్యాపకుడైన సూర్యదేవర సుబ్బారావు నందిగామ కెవిఆర్ కళాశాలల్లో సుదీర్ఘకాలం పనిచేసారు. పదవి విరమణ అనంతరం జీడీఎంఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసారు.ఆయన జంతు శాస్త్రంలో రాసిన పలు వ్యాసాలు, ఇతరాలు ఎంసెట్ విద్యార్ధులకు ఉపకరణగా ఉండేవి. అధ్యాపకునిగా పనిచేస్తునే ఒక ఆంగ్లదిన పత్రికకు కాలమిస్ట్‌గా, కరస్పాండెంట్‌గా పనిచేసారు. కొంత కాలంగా ఆయన స్దానిక న్యాయస్దానాల్లో అడ్వొకేట్‌గా సేవలు అందిస్తున్నారు. ఆయన ఈ రోజు ఉదయపునడకకు వెళ్ళి వస్తుండా ఒక యువకుడు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను హుటాహుటిన విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.ఆయన అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నెం.14/టిఓ/2023-24, చిట్ టెండరు ప్రకటన తేదీ:06.11.2023

కాకినాడ జిల్లాలో కాకినాడ వద్ద Z.P. జంక్షన్ రోడ్, N.T.R బ్రిడ్జి నుండి కూలిపోయిన స్లాబ్ కల్వర్టులు (IV x 0.60m) వద్ద కి.మీ. 0/2 R/s & (IV x1.10m) వద్ద కి.మీ. 0/6 R/s వరదల వల్ల పాడైన బ్లాక్ రోడ్ మరమ్మతుల కొరకు టెండర్లు కోరబడుతున్నవి. ధర రూ: 1.00 లక్షలు. టెండర్లు స్వీకరణకు చివరి తేదీ: 28.11.2023 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలను దిగువ సంతకదారు నుండి పొందవచ్చును. ఫోన్:0884-2367626.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, కాకినాడ.

DIPR.No. 11645/CL/Advt/1/1/2022-23 తేదీ: 15.11.2023

వార్త


లోకజ్ఞానంతో కూడిన
అనుభవమే అదృష్టం.

- మాథ్యూగ్రీన్

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమేకానీ పోరాటం త్రికరణశుద్ధి లేదనేచెప్పాలి. ఈ రెండు వ్యసనాలు ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మంచానికే పరిమితమై కృంగి కృశించిపోతున్నారు. లక్షలసంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో,ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలం మోసం చేయొచ్చు కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసినవారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు,రాజులు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారి ఆదరాభిమానం పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. అక్రమ సారాను నిరోధించలేక చీప్ లిక్కర్లను ప్రవేశపెట్టారు. బెల్ట్‌షాపుల పేరుతో చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్‌లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి లక్షలాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు దర్యాప్తులలో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడినవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉన్నవారేననేది పోలీసుల గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వీటన్నింటిని విస్మరించి మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. రాబోయే యేడాది ఒక్క తెలంగాణలోనే నలభైవేల కోట్ల రూపాయలకుపైగా మద్యం ఆదాయం ఉండవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసమే పెంచిపోషిస్తున్నట్లు పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. అవేమీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింపచేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. పొగతాగేవారే కాదు వారుతాగి వదిలిన పొగను పీల్చే చుట్టుపక్కల ఉన్నవారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగ తాగడం ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని, అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధించే ఉత్తర్వులు కూడా జారీ చేశారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. ఆ చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడి పరిశ్రమ ప్రత్యక్షంగానో పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకు తెరువుఇస్తున్నమాట కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రులకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈవాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దాదాపు నలభైవేల కోట్ల రూపాయలపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. మరెంతోమంది కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకపెద్దలు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అందుకే అది ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. దీనికి అప్పుడే పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణ సాధ్యంకాని, అమలు చేయలేని చట్టాలు చేస్తే ప్రభుత్వమే నవ్వులపాలుకాక తప్పదు.

మనలోని సహజశక్తులే మన
అనారోగ్యానికి నిజమైన
ఔషధాలు.



హిపోక్రేట్స్

ఒక కంటితో నిద్రపోతూ మరో
కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే
ఎలుగుబంటిలా రాజు శత్రువుల
పట్ల ఎప్పుడూ జాగ్రత్తగా
ఉండాలి.



శ్రీ కృష్ణదేవరాయలు

## ప్రజావాక్కు

### మొక్కలు నాటేందుకు జాతీయ సెలవు

తూర్పు ఆఫ్రికాఖండ దేశమైన కెన్యా పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. దేశ విస్తీర్ణంలో ప్రస్తుతం ఏడు శాతంగా ఉన్న అడవులను రాబోవు పదేళ్లలో 10 శాతానికి పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల13న దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ విధిగా పాల్గొనడానికి ఆరోజును జాతీయ సెలవుదినంగా ప్రకటించింది. కెన్యా ప్రభుత్వం 2032 నాటికి దేశవ్యాప్తంగా 15 బిలియన్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రతి కెన్యాపౌరుడు కనీసం రెండు మొక్కలు విధిగా నాటాలని పర్యావరణ మంత్రి పిలుపునిచ్చారు. పర్యా వరణ మార్పులు, అడవుల నరికివేత, వాయుకాలుష్యం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తదితర సమస్యల నుంచి కొంత మేర బయటపడడానికి ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### డిఎస్సీ నోటిఫికేషన్ ఇంకెప్పుడు?

ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర యేళ్లు పూర్తయినా ఇప్పటి వరకు ఒక్కడిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం నిరుద్యోగులను ఆందోళనలో ముంచివేసింది. వయస్సు మీరి అభ్యర్థులు ఏంచేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. అదిగో ఇదిగో అంటూ విద్యాశాఖ మంత్రి పొంతనలేని మాటలు, ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి మెగా డిఎస్సీ అంటూ ఇప్పుడు నోరు మెదపకపోవడం, కనీసం మినీడిఎస్సీ అయినా ప్రకటించకపోవడం తో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. 2024 ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అయినా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలాకీలకమైనవి. డెమోక్రసీగురించి అందరికీతెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపనచేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

- ఎం.చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవాలి

కొవిడ్ కారణంగా మరణించిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు మానవతా కారణాలతో కుటుంబంలో అర్హతగలవ్యక్తికి కారుణ్య నియామకాల అవకాశంఇవ్వాలి. ఈ యేడాది జులైలో ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ వారి ఉత్తర్వులు 1473ప్రకారం మరణించిన ఉద్యోగుల కుటుంబాలలో అర్హతగల వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. కాని ఆదర్శ పాఠశాలలకు వర్తింపచేయడంలో సాంకేతిక కారణాలు అడ్డు తగులుతున్నాయి. తగు సవరణలద్వారా ఆదర్శపాఠశాలల ఉపాధ్యాయులు కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాలు వర్తింపచేసే అవకాశాన్ని ప్రభుత్వంఇవ్వాలి. 164 ఆదర్శపాఠశాలలు ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్ పిజిటిలు, టిజిటిలు డిఎస్సీ ద్వారా ఎంపికైన సిబ్బంది పనిచేస్తున్నారు. 2014 నుండి 2023 మధ్యకాలంలో ఇతర కారణాలతో చనిపోయిన సిబ్బంది కుటుంబాలు కూడా కారుణ్యనియామకాల కోసం ఎదురు చూస్తునారు.

-బడగల సురేశ్, శ్రీకాకుళంజిల్లా

### మెరుగైన సేవలు అందించాలి

సెల్‌ఫోన్ కంపెనీలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. ప్రతి సెల్‌ఫోన్ కంపెనీలు రీచార్జ్ ఛార్జీలు పెంచి వేస్తున్నాయి. రీచార్జ్ పేరుతో అధిక డబ్బులు వస్తున్నప్పటికీ సేవలు అందించడంలో విఫలమవుతున్నాయి. వినియోగదారులు పెరిగిపోవడంతో సెల్ సిగ్నల్స్ అందకపోవడం, మొబైల్ ఫోన్ ఆన్‌లో ఉన్నప్పటికీ స్విచ్ ఆఫ్ అని కూడా వస్తుంది. పెరుగుతున్న సెల్‌ఫోన్ వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టు సెల్‌టవర్లు పెంచి మెరుగైన సేవలు అందిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రజల కోసం పనిచేయాలి

ప్రతి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసంపనిచేయాలి. తమ సొంతలాభాల కోసంకాదు. చాలామంది మంత్రులు కోట్లాది రూపాయలు ప్రజలధనాన్ని కొల్లకొట్టి వారి పొట్టనింపుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు, వితంతువు పింఛన్లు వగైరా వారికి అందకుండా మధ్యలోనే స్వాహా చేస్తున్నారు. ఇలావారు పదవిపోయినప్పుడు ఇవి బయటకు వస్తున్నాయి. పదవిలో ఉండగా పెద్ద మనుషుల్లా చెలామణి అవుతున్నారు. పాలకుల ధోరణిలో మార్పు రావాలి.

-ఇ.వి సుందరి, కంచరపాలెం, విశాఖపట్నం


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న కాలుష్యాలతో జీవ మనుగడకు ముప్పు!

హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గిం చేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసా యన ఎరువులవాడకం తగ్గించాలి. పరిమితికి మించి గనులు తవ్వ కూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి. నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి.

దుంగ జయరాం

జీవం ఉన్న మనుషులు, జంతువులు, మొక్కలతోపాటుగా జీవం లేని గాలి, నీరు, నేల, వాతావరణాల సమాహారాన్నే పర్యావరణం అని అంటారు. మన చుట్టూ ఉండే పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం శారీరకంగా, మానసికంగా అంత ఆరోగ్యంగా ఆనందంగా ఉంటాం. ఒక నిర్దిష్ట ప్రాంతం రసాయన, భౌతిక, సాంస్కృతిక వాతావరణాన్ని ఆప్రాంత పర్యావరణం ఆరోగ్యం అని అంటారు. ఇది ఆ ప్రాంత కాలుష్యస్థాయి, జీవావరణంలో వైవిధ్యం పరిశుభ్రమైన తాగునీరు అందుబాటు, పారిశుధ్యం పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. మానవాళి జీవనానికి పర్యావరణానికి దగ్గర సంబంధం ఉంది. ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలకారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకుపైగా మరణాలు సంభవించడమే గాక 100 కంటే ఎక్కువ అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని, కనీసం 155దేశాలు తమ పౌరులకు జాతీయ చట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూమి, వాయు, జల, రసాయనిక కాలుష్యం వంటి పర్యావరణ ప్రమాదాలతో ముడిపడి ఉన్న సమస్యలతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరణాల్లో 23శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో నివేదించబడింది. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధి, ఆహార భద్రతకు ముప్పుతెస్తుంది. గత పదిసంవత్సరాల నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూవస్తుంది. శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ఈ యేడు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు, తుఫానులు, సాధారణం అయిపోయాయి. పర్యావరణంలో మార్పులు సూక్ష్మజీవుల మనుగడను ప్రభావితం చేయడమే కాకుండా వైరస్‌ల వ్యాధిని సులభతరం చేస్తుంది. 180 దేశాల పర్యావరణ పనితీరుకు సంబంధించి యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలు 40 సూచీల ప్రామాణికంగా ఆయా దేశాల ర్యాంకులను ప్రపంచ పర్యావరణ పనితీరు సూచీ (ఎన్విరాన్మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ -ఇ.పి.ఐ) 2022ను ప్రకటించాయి. ఈ నివేదికలో మొదటి ఐదు స్థానాల్లో డెన్మార్క్ 77.90 స్కోరుతో మొదటిస్థానంలో నిలువగా యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, మాల్టా,స్వీడన్ దేశాలు తరువాత నాలుగు స్థానాలలో నిలిచాయి. ఆయా దేశాల స్కోరులు 72.70 నుండి 77.90 మధ్యలో ఉన్నాయి. ఇండియా 18.9 స్వల్ప స్కోరుతో చిట్టచివర స్థానాన్ని పొందింది. మనముందు మయన్మార్ 179, వియత్నాం 178, బంగ్లాదేశ్ 177, పాకిస్థాన్ 176వ స్థానాలలో ఉన్నాయి. మే 2023 నాటికి వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తుంది. అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు 20డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే




ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల సంఖ్య 1970, 2016 మధ్య సగటున 68శాతం క్షీణించాయని ప్రపంచ వణ్యప్రాణి నిధి (వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్) ఇటీవల ఒక నివేదికలో తెలిపింది. వీటి తగ్గుదల వలన జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి, కాగితాలు తయారు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక కోటి హెక్టార్లకు పైగాచెట్లను నరకడం వలన అటవీ ప్రాంతం తగ్గుతుంది. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇది ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10 శాతం మాత్రమే కలిగి ఉండవచ్చు. ఇదిఇలా కొనసాగితే రాబోయే 100 సంవత్సరాల్లో అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. సముద్రాలు ఇప్పుడు సంవత్సరానికి సగటున 3.2 మి.మీ మట్టం పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి వీటి మట్టం దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల తీర ప్రాంత ముంపునకు కారణమై అక్కడ నివాసముండే 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వలసవెళ్లడం జరుగుతున్నది. దీని కారణంగా వీరు వెళ్లేప్రాంతాల్లో జనాభా పెరగడమే కాకుండా అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతున్నాయి. మహాసముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డైయాక్సైడ్‌లో 30శాతాన్ని గ్రహిస్తున్నాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన జలచరాలకు ముప్పుతోపాటుగా 2050నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. దీనివలన సముద్రాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3-6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దానికంటే చాలా తక్కువగా ఈ పదార్థం ఉంది. ఇది నేల కోతకు సంకేతం. నేల కోత వలన నేల కాలుష్యం ఏర్పడుతుంది. వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి. విద్యుత్ ఆధారిత వాహనాలను విరివిగా వాడాలి. హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గించేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసాయన ఎరువులవాడకం తగ్గించాలి. పరిమితికి మించి గనులు తవ్వ కూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి. నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి. ●

# సమస్యల పరిష్కారానికి సహనమే శరణ్యం

ఐ.ప్రసాదరావు

హత్యలు, ఆత్మహత్యలు,దాడులు, ప్రతిదాడులు, ఘర్షణలు, సంఘర్షణలు, యుద్ధాలు, ప్రచ్ఛన్నయుద్ధాలు ఇటువంటి అన్ని సంఘటనలకు ప్రధాన కారణం సహనం లేకపోవడమే. కుటుంబ సమస్యలు మొదలుకొని ప్రపంచ దేశాల సమస్యల వరకూ సాధారణంగా కనిపించే కారణం సహనం లేకపోవడమే. భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు, కుటుంబ సభ్యుల మధ్య అసైక్యత,వివిధదేశాల మధ్య ఘర్షణలకు కారణం సహనం లేకపోవడమే అని గ్రహించాలి. సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం,ఆర్థిక అరాచకాలకు, అహంకారానికి, మూర్ఖత్వానికి, నియంతృత్వ విధానాలకు రకరకాల ఇగోల వలన ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన అనేక సమస్యలకు కారణం. తాజాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-పాలస్తీనాపై దాడులకు కారణాలు కూడా సహనం లేకపోవడమే. అదుపులేని దాడుల ద్వారానే సంభవిస్తున్న అనేక మరణాలకు, విపత్తులకు కారణం అవుతుంది. మానవాళి మనుగడకు ప్రమాదం అడుగడుగునా వెంటాడుతూనేఉంది. ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశానికి శాంతి,అహింస,సత్యంవంటి ఆయుధాల ద్వారాస్వాతంత్య్రం సాధించిన మహాత్మాగాంధీ ఆశయాలు ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్యసమితి నవంబర్ 16వ తేదీనప్రపంచ సహన దినోత్సవం జరుపుతుంది. అందరూ ఆచరించినప్పుడు మాత్రమే ఈ జగత్తు అంతా 'సర్వే జనా సుఖినోభవంతు' అనే భావన వర్ధిల్లుతుంది. భార్య టి.వి ఛానల్ మార్చలేదు అని భర్త ఆత్మహత్య చేసుకోవడం, తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య చేసుకోవడం, ఉపాధ్యాయుడు మందలించాడని విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం, పెళ్లైన మూడు రోజులకే విడాకులు వంటి వార్తలు తరచూ ఇటీవలకాలంలో అనేక సామాజికమాధ్యమాల్లో చూస్తున్నాం, వింటున్నాం. ఎంత బాధాకరం. చిన్న చిన్న విషయాలకు తెగతెంపులు, మరణమే మార్గం అనే భావన నేటి సమాజంలో పెరిగిపోవడానికి ప్రధాన కారణం సహనం లేకపోవడమే. దీనికి ప్రధానకారణం వివేచన కోల్పోవడం. మంచి చెడుల మధ్య వ్యత్యాసం గమనించకపోవడం. శారీరక శ్రమతగ్గి,మానసిక ఒత్తిడి పెరగడం అనిఅందరూ గ్రహించాలి. ప్రస్తుత ప్రపంచంలో చిన్న వయస్సు నుంచే చదువు పేరుతో, ర్యాంకులు గ్రేడులు అనే లక్ష్యంతో ఒత్తిడికి గురిచేయడం జరుగుతుంది. తదుపరి లక్షలు సంపాదించుటయే జీవితగమ్యంగా మారడంతో అసలు సమాజంలో ఎలా బతకాలి? తోటివారితో కలిసి మెలిసి ఎలా జీవించాలి. కష్టసుఖాలు ఎలా ఎదుర్కోవాలి. అనేభావన లేకుండా నేటితరం ఎదగటమే అనేక సమస్యలకు కారణం అనిగ్రహించాలి. కుటుంబ సభ్యుల మధ్య తల్లిదండ్రులు, పిల్లలకు మధ్యసంబంధాలు బలహీనపడటమే అసహనానికి కారణం అని అందరూ గ్రహించాలి. సహనం, సర్దుబాటు ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారం అని గుర్తించాలి. నీతికథలు, నైతిక విలువలు, మానవీయ విలువలు నేర్పాలి. సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేయాలి. సిలబస్‌లో వీటిప్రాధాన్యత పెంచాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలకు,దాడులకు కూడా ప్రధాన కారణం సహనం లేకపోవడమే. పాలకులు శాంతి,సహనం ద్వారా సమస్యలకు పరిష్కారం చేయకుండా,ఏకపక్షంగా యుద్ధాలకు పాల్పడటం, ఇటువంటి దేశాలకు సామ్రాజ్యవాద దేశాలు సహకరించడం వలన ప్రతీరోజూ ప్రపంచంలో ఏదో ఒకచోట దాడులు అణిచివేతలు, హింసలు జరుగుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఐక్యరాజ్యసమితి కూడా నిస్సహాయంగా చూస్తూ ఉన్నపరిస్థితి మనం అందరం ప్రత్యక్షంగాచూస్తూనే ఉన్నాం. భవిష్యత్తు ఆధిపత్య దేశాల చేతుల్లో ఇతర దేశాల ప్రజలు బలైపోవడమేనా?ఇకనైనా అన్ని దేశాలు అంతర్జాతీయ న్యాయసూత్రాలు ఆచరించాలి. సమస్యలు పరిష్కారానికి శాంతి,సహనం, సర్దుబాటు, స్నేహ సంబంధాలే మార్గాలు అని గ్రహించాలి. పాటించాలి. కళింగయుద్ధంలో విజయం సాధించిన అశోకుడుకూడా యుద్ధాలవలన కలిగే ప్రయోజనం శూన్యం అని గ్రహించి, సమస్త మానవాళికి శాంతి, సహనం వంటి అంశాల ప్రచారానికి ప్రాముఖ్యత ఇచ్చిన మాట మరువరాదు. మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని చాటి చెప్పిన మహాత్మాగాంధీ మాటలు ప్రతీఒక్కరూ ఆచరించాలి. పుట్టిన ప్రతిజీవి ఈ భూమిపై శాంతియుతంగా జీవించాలంటే సహనం ద్వారానే సాధ్యమని గ్రహించాలి. అలాగే మానవుడు మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి వ్యాయామం, యోగా, ధ్యానం, మెడిటేషన్ వంటివి ఆచరించాలి. నిద్రకు తగిన సమయం కేటాయించాలి. కుటుంబ సభ్యుల మధ్యసంబంధాలు మెరుగుపడాలి. హింసను ప్రేరేపించే సీరియల్స్, సినిమాలను నిషేధించాలి. పిల్లల స్నేహాలపై, సామాజిక మాధ్యమాలు, అలవాట్లు,ప్రవర్తనలపై తల్లిదండ్రులు అజమాయిషీ ఉంచాలి. సంపాదనకంటే శాంతి, సహనం, సర్దుబాటు, సమాజంలో ఆనందంగా జీవించడానికి, మానవ నైతిక విలువలు పాటిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి, అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయడమే ఈ సహన దినోత్సవ పరమార్థం అని గ్రహించాలి. ●

# బస్తర్‌లో మావోల ప్రభావం తగ్గేనా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్ రాష్ట్ర శాసనసభకు ఈ నెల 17న రెండవ విడత పోలింగ్ జరగనున్నది. తొలివిడత పోలింగ్ ఈ నెల 7న జరిగింది. కాంగ్రెసు, బిజెపి, సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, అజిత్ జోగి కుమారుడు అవిత్ నేతృత్వంలోని పార్టీ ఎంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నాయి. మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్టీల ప్రచారహోరు జోరులో మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ పిలుపు వెలవెలబోయింది. మావోల కంచుకోటగా భావించే బస్తర్‌లోని 12 నియోజకవర్గాల్లో జరిగిన తొలివిడత పోలింగ్‌లో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 71శాతం ఓట్లు పోలైనట్టు అధికారులు ప్రకటించారు. భానుప్రతాప్ పూర్‌లో ఏకంగా 79 శాతం పోలింగ్ జరిగింది. ఆ రకంగా బస్తర్‌లో సమాంతర ప్రభుత్వం కొనసాగుతోందన్న మావోయిస్టుల ప్రాభవం, ప్రభావం పూర్తిగా మసకబారిన విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తమ ఉనికిఏదో మేరకు ప్రదర్శించాలనుకుని పోలింగ్ రోజు కొన్ని హింసాత్మక సంఘటనలకు తెగబడ్డారు. ఐఈడి బాంబు పేల్చగా కొందరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఇన్‌ఫార్మర్ల పేర ముగ్గురు అమాయక ఆదివాసీలను హత్యచేశారు. ఓ బిజెపి నాయకుడిని కాల్చి చంపారు. అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగినా ఎక్కడా పోలింగ్ ప్రక్రియ ఆగలేదు. నవంబర్ 2న ప్రధాని మోడీ బస్తర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. అదేరోజు మావోలు పోలీసు ఇన్‌ఫార్మర్లు అంటూ ముగ్గురు గ్రామీణుల్ని కాల్చిచంపారు. అలాగే నారాయణపూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు దూబేను హతమార్చారు. ఈ ఘటనల అనంతరం భద్రతా బలగాలు గాలింపు జరపగా మావోల డంప్ ఒకటి బయటపడింది. అందులో మావోయిస్టు సాహిత్యం, వివిధ డాక్యుమెంట్లతోపాటు కొంత సామాగ్రి లభ్యమై నట్టు పోలీసులు ప్రకటించారు. అందులోని 'విస్తార్' పేర బస్తర్‌లో ఎలా విస్తరించాలో, ఎలా దూసుకుపోవాలో తెలిపే డాక్యుమెంట్ కీలకమైనదిగా భావిస్తున్నారు. రెడ్‌జోన్‌ను మరింత పటిష్టపరిచే ప్రణాళిక సైతం వారికి లభించిందని తెలుస్తోంది. వాస్తవానికి బస్తర్ తమ కంచుకోటగా, విముక్తి ప్రాంతాలున్న ప్రదేశంగా అబూజ్ మార్చ్ ఉన్న శత్రుదుర్భేధ్య అడవిగా భావిస్తూ బయటి ప్రపంచానికి బస్తర్‌లో తమ (మావోల సమాంతర) ప్రభుత్వమే కొనసాగుతోందని, దాని పరిధి ప్రతి సంవత్సరం విస్తరిస్తోందని ఆ విస్తరణను మరింత వేగవంతం చేస్తున్నామని అదే విస్తార్ ప్రణాళిక అని ఎంత గొప్పలు చెప్పుకున్నా అదంతా డొల్ల అనిమొన్నటి పోలింగ్ సరళి తెలియచేస్తోంది. 71 శాతం పోలింగ్ జరిగిందంటే మావోల ఎన్నికల బహిష్కరణ నినాదం ఏమాత్రం పనిచేయలేదని ప్రధాని మోడీ స్వయంగా బస్తర్ ప్రాంతంలో ప్రచారం చేశారంటే ఇక మావోల సమాంతర ప్రభుత్వం ఉనికి ఎక్కడఉన్నట్టు? ఎన్నికల పోరు-హోరు అంతటా మార్మోగుతుండగా తొలిసారి పెద్దసంఖ్యలో లోతట్టు అడవి బిడ్డలు పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న దృశ్యాలు వివిధ ప్రచార ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంటే మావోయిస్టులు చెప్పుకుంటున్న మాటలకు గొప్పలకు మాన్యత




ఎక్కడుంటుంది? నిజానికి మావోలు భ్రమల్లో బతుకుతున్నారనిపిస్తోంది. ఊహాలోకాల్లో జీవిస్తున్నారని భావించాల్సి వస్తోంది. వర్తమానంలో దేశంలోని ఐదురాష్ట్రాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలోప్రజలు తమ ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియలో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న విషయాన్ని గమనిస్తూనే, ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయాధికారం అంతిమం అని రాజకీయ పార్టీలన్నీ ఘోషిస్తుంటే మావోయిస్టులు ఇలా ఎన్నికల్ని బహిష్కరించి సాయుధ పోరాట ఉద్యమాల్లో సమీకృతం కావాలని ఆదివాసీలను రెచ్చగొడితేఅదెలా వాస్తవిక సమకాలీన సామాజిక రాజకీయ ప్రాధాన్యతగల అంశం అవుతుంది? అలాంటి వాతావరణం దేశంలో టార్చ్‌లైట్ వేసి వెతికినా ఎక్కడ కనిపించదు. ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతూ ఆ ప్రక్రియ మరింత చిక్కబడుతున్నవేళ మావోయిస్టులు అడవుల్లో ఉంటూ, సాయుధంగా తిరుగుతూ ఎన్నికల్ని బహిష్కరించాలని, ఓటువేసిన వారి చూపుడు వేలు నరికేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ తమ ఫత్వాను ఖాతరు చేయనివారిని పోలీసు ఇన్‌ఫార్మర్ పేర కాల్చిచంపడం ఎంతవరకు సమంజసం? ఈ రకమైన చర్య ఏవిధంగా ఆమోదనీయమవుతుంది? ప్రజలే సుప్రీం అని రాజకీయం చేసే వారు ఇలా ప్రజల ప్రాణాలనే బలిగొంది. దశాబ్దాలుగా ఆ రాక్షసక్రీడను కొనసాగించడం ఆధునిక యుగంలో పూర్తిగా నిందనీయం! మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు జీవించే స్వేచ్ఛ భావవ్యక్తీకరణకు పెద్దపీట వేస్తూ గౌరవిస్తున్న వర్తమాన తరుణంలో అదేపనిగా హత్యాకాండకు తెగబడుతూ, ఇది ప్రజల రాజ్యాధికారం కోసమేనని బుకాయిస్తే అదెలా పవిత్రతను పొందుతుంది? ఏ చైనామోడల్ విప్లవం ముందుపెట్టుకుని దండకారణ్యంలో గెరిల్లా దళాలు నిర్మిస్తున్నారో ఆ ఆలోచన పూర్తిగా కాలంచెల్లిందన్న స్పృహ లేకపోవడం విడ్డూరం. చైనా విప్లవం వంద సంవత్సరాల క్రితంనాటిది. ఈ వందేళ్లలో ప్రపంచంలో మూడుపారిశ్రామిక విప్లవాలు వెలుగుచూసి వాటి ఫలితాలు పూర్తిగా ప్రజాపరమవుతున్న వాస్తవాన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇంకా కార్మికుడు- శ్రమజీవి -పెట్టుబడిదారు, వారి మధ్య వర్గ వైరుధ్యం వైషమ్యం,ద్వేషం పతాకస్థాయికి చేరుకుని గొప్పశ్రామిక-కార్మికవిప్లవం పురుడు పోసుకుంటుందని తాము మంత్రసానితనం నెరపడానికి సిద్ధంగా ఉన్నామని అబూజ్‌మాడ్‌లో శిబిరాలు,రహస్య గుహల్లో కేంద్రాలు ఏర్పాటుచేసుకుని కలలు కనడంచూస్తేవారివన్నీ రంగులకలలని సాధారణ రాజకీయ జీవికి సైతం తెలుస్తోంది. సైన్స్-టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ గరిష్టంగా అభివృద్ధి సాధించి కృత్రిమ మేథ, డిజిటల్ విప్లవం ప్రజల జీవితాల్లో భాగమై పరిఢవిల్లుతున్న చిత్రం కళ్లకు కనిపిస్తుండగా మావోల కలలు ఎలా నిజమయ్యే అవకాశముంది? ప్రపంచమంతటా జ్ఞానసమాజం కనిపిస్తోంది. దీన్ని కాదని కార్మికవర్గ నియంతృత్వంలో సమసమాజాన్ని నిర్మిస్తామని సాయుధ దాడులకు తెగబడితే, సిద్ధాంత గంతలు కట్టుకుని సమకాలీన సమాజాన్ని చూస్తే ప్రజల ఆకాంక్షలు ఆలోచనల 'నాడీ' ఎలా పట్టుకోగలుగుతారు? సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని పట్టించుకోకుండా, ప్రజలపై, వారి జీవితాలపై, వారి ఆలోచనల ప్రక్రియపై అదెలా ప్రభావం చూపుతుందో పట్టించుకో కుండా గతంలో కాంగ్రెసు (మహాసభ)లో తీసుకున్న నిర్ణయాలే శిలాశాసనమని, శిరోధార్యమని భావిస్తూ బస్తర్ అడవుల్ని ఇలా ఎర్రబార్చడం, ఎన్నికలవేళ మరింతగా ఎర్రబార్చేందుకు యత్నిం చడం పూర్తిగా రాజకీయ అవివేకం తప్ప అద్భుతం అనిపించు కోదు. ప్రజల జీవితాలను తమ విశ్వాసాలకు, కాలం చెల్లిన సిద్ధాంతాలకు బలి ఇవ్వడం న్యాయంకాదు. అందులో పేద ప్రజల, శ్రామిక వర్గాల మేలుదాగున్నదని ఇంకా ఎన్ని దశాబ్దాలు బుకాయిస్తారు? శ్రామిక -కార్మికవర్గం నిర్వచనం పూర్తిగా మారిం దన్న స్పృహ లేకుండా విశృంఖలంగా వ్యవహరించడం విషాదం తప్ప విజ్ఞత అనిపించుకోదు. ●



## జమ్మూకాశ్మీర్ లోయలో పడిన బస్సు
# 36మంది దుర్మరణం

**శ్రీనగర్,నవంబరు 15:** బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం చెందిన ఘటన జమ్మూ కశ్మీర్‌లో చోటు చేసుకుంది. జమ్మూ కశ్మీర్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. కిష్త్వాఢ్ నుంచి జమ్మూ వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోయిన ఘటనలో 36 మంది దుర్మరణం చెందారు. మరో 19 మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం జమ్మూలోని డోడాజిల్లాలో బటోత్-కిష్త్వాఢ్ జాతీయరహదారిపై ఈ ఘోరం చోటుచేసుకుంది. కిష్త్వాఢ్‌నుంచి సుమారు 50 మంది ప్రయాణికులతో బుధవారంఉదయం బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో తృంగాల్ అస్సార్ ప్రాంతానికి చేరుకోగానే దాదాపు 300అడుగుల లోయలో బస్సు జారిపడింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికితరలించి చికిత్స అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

దోడా బస్సు దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుంటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.




## ఆరునెలలు కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత

**డెహ్రాడూన్, నవంబరు 15:** ఉత్తరాఖండ్‌లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదారీశ్వరుడి ఆలయ తలుపులు మూసివేశారు. కేదార్‌నాథ్ అత్యధికంగా సందర్శించే మతపరమైన ప్రదేశాలలో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. ఈ ఆలయాన్ని సందర్శించేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. కేదార్‌నాథ్ ఆలయాన్ని ప్రతి యేటా దీపావళి రెండు రోజులు తరువాత మూసివేయడం జరుగుతుంది. ఈ యేడాది కూడా అదే పద్ధతిని, అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆలయం మూసివేత కార్యక్రమంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు కూడా భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ మూసివేత కార్యక్రమం ఇండియన్ ఆర్మీ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ కార్యక్రమాన్ని ఆలయపూజారులు ఎంతో సంప్రదాయంగా వేదమంత్రాలను పఠిస్తూ ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కేదార్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యత ఏంటంటే ఆలయ తలుపులు తెరిచే కార్యక్రమం ఎంత ఘనంగా నిర్వహిస్తారో, అలాగే ఆలయ మూసివేత కార్యక్రమం ఉంటుంది. ఆరునెలలపాటు ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఈ ఆరునెలలు శివయ్య పంచముఖీ దేవత విగ్రహాన్ని ఉఃమత్‌కు మారుస్తారు. ఈసారి కూడా అదే పద్ధతిన ఎంతో వైభవంగా జరిపారు. భక్తుల కోలాహలంతో ఆ ప్రాంగణమంతా హరహరమహదేవా అంటూ శివనామస్మరణతో మారుమోగింది. యాత్రికులు ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని ఉఃమత్‌కు మార్చడం జరిగింది. ఆ సమయంలో వేలాదిమంది భక్తులు శివనామస్మరణ చేసుకుంటూ నడిచారు. ఇక, ఈ ఆరునెలలు ఉఃమత్‌లోని భోలేనాథ్‌కు పూజ కార్యక్రమాలు చేస్తారు. ఈ ఆరునెలలు ముగిసిన అనంతరం ఎవరైతే ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించాలనుకుంటారో ముందుగా అధికారిక వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత అదే వెబ్‌సైట్ నుండి తమ ఇ పాస్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

అయితే కొత్త మార్గదర్శకాల ప్రకారం, ప్రతిరోజు నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే సందర్శకులను అనుమతించడం జరుగు తుంది. ఆ ఆలయం గౌరీకుండ్ నుండి సుమారు 18కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. శీతాకాలంలో భారీ హిమపాతం కారణంగా ఆలయానికి వెళ్లే అన్ని మార్గాలు ఆరునెలలపాటు మూసివేస్తారు. తిరిగి ఏప్రిల్, మేనెలల్లో ఈ ఆలయ తలుపులు, మార్గాలు తీయడం జరుగుతుంది.

## రాజస్థాన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కన్నుమూత
## 25న ఓటింగ్ రద్దు



**జైపూర్, నవంబరు 15:** త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూసారు. శ్రీగంగానగర్ జిల్లాలోని శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ కుమారుడు రూబీకున్నార్ తండ్రి మరణవార్తను మీడియాకు తెలిపారు. 75 యేళ్ల గుర్మీత్ సింగ్ కున్నార్ అనారోగ్యంతో ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. గుర్మీత్‌సింగ్ మృతితో కుటుంబసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మద్దతుదారుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎన్నికలకు ముందు అభ్యర్థి మృతి చెందడంతో శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ నెల 25న జరగాల్సిన పోలింగ్ వాయిదా పడింది. శ్రీకరణపూర్ అసెంబ్లీస్థానానికి 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కున్నార్ విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి పృథ్వీపాల్ సింగ్ సంధు రెండో స్థానంలో నిలవగా, బిజెపికి చెందిన సురేంద్రపాల్‌సింగ్ టీటీ మూడోస్థానంలో నిలిచారు. ఇప్పుడు ఈ ముగ్గురూ మళ్లీ ముఖాముఃగా తలపడేందుకు సిద్ధం అయ్యారు. కాగా సంధు ఆమ్ ఆద్మీ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారు. అయితే త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూశారు.

# ఆల్ షిఫా ఆసుపత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్: అమెరికా



**వాషింగ్‌టన్,నవంబరు 15:** గాజాలోని అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని అమెరికా ప్రకటించింది. ఇన్నాళ్లు ఆస్పత్రి చుట్టుకప్కల దాడులు చేసిన ఇజ్రాయెల్ దళాలు నేడు.. మరో అడుగు ముందుకేశాయి. దీంతో అల్‌షిఫా వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్-షిఫాపై అమెరికా తొలి సంచనల ప్రకటన చేసింది. ఆ ఆస్పతి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని తమకు ఇంటెలిజెన్స్ సమాచారం లభించిందని పేర్కొంది. ఈ మేరకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ జాన్ కిర్బీ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ భారీగా ఆయుధాలను భద్రపర్చిందని వివరించారు. ఆ ఆస్పత్రిని చుట్టుముట్టిన తర్వాత తొలిసారి అమెరికా నుంచి ఇజ్రాయెల్ దళాలకు మద్దతు లభించింది. ఓ పక్క పౌరఆస్పత్రులను రక్షించాలని ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతున్న సమయంలో ఈ ప్రకటన వెలువడగం గమనార్హం. హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లో వచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లోవచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని అల్‌షిఫా ఆస్పత్రి నుంచి కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అక్కడ వారు ఆయుధాలను దాచారు. ఇజ్రాయెల్ దాడులకు బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారు ప్రజల్లో పూర్తిగా కలిసిపోయే కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అమాయక ప్రజలు ఉన్నచోట వైమానిక దాడులు చేయడాన్ని, కాల్పులు జరపడాన్ని మేము సమర్థించం. ఆస్పత్రులు, పేషంట్లను కచ్చితంగా కాపాడాలి. హమాస్ చర్యలు గాజ పౌరులను రక్షించాల్సిన బాధ్యత నుంచి ఇజ్రాయెల్‌ను దూరం చేయలేవు. ఈ విషయాన్ని మేం చాలా సందర్భాల్లో చెప్పాం అని కిర్బీ చెప్పారు. మరోవైపు శ్వేత సౌధం ప్రకటనపై హమాస్ స్పందిస్తూ.. ఆస్పత్రులపై తీవ్రమైన చర్యలు తీసుకోవడానికి, గాజా వైద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి శ్వేతసౌధం ఇజ్రాయెల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆరోపించింది. హమాస్ కమాండ్ సెంటర్ ఉన్నట్లు చెబుతున్న అల్-షిఫా ఆస్పత్రిలోకి ఇజ్రాయెల్ దళాలు ప్రవేశించాయి. ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం ట్యాంకులు, సైన్యం ఆస్పత్రిలోకి చేరుకొని అత్యవసర విభాగంలోకి ప్రవేశించాయి. ఆస్పత్రిలో దాక్కొన్న హమాస్ దళాలు లొంగిపోవాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హెచ్చరికలు జారీ చేసింది. అంతకు ముందే ఈ ఆస్పత్రిలో కచ్చితమైన సమాచారంతో లక్ష్యలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడిలో వైద్యసిబ్బంది, అరబిక్ భాష తెలిసిన వారిని వెంట తీసుకెళ్లినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఇక్కడ దాడి నిర్వహించడం కోసం దళాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితి దారుణంగా ఉందని అక్కడ సహాయకులు చెబుతున్నారు. హమాస్ ఆధ్వర్యంలోని గాజా ఆరోగ్యశాఖ ప్రతినిధి డాక్టర్ అల్ ఖుద్రా స్పందిస్తూ వేలమంది నిరాశ్రయులు తలదాచుకొంటున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిశీలకులు ఈ ఆస్పత్రికి రావచ్చని ఆహ్వానించారు. ఇజ్రాయెల్ దళాల ఆపరేషన్‌కు మూడు గంటముందు ఈప్రకటన వెలువడింది. ఈ ఆస్పత్రిలో 1500మంది వైద్య సిబ్బంది, 7000 మంది నిరాశ్రయులు ఉన్నారని అల్‌ఖుద్రా వెల్లడించారు.

### దాడులను ఆపండి, చిన్నారులు చనిపోతున్నారు:జస్టిన్ ట్రూడో

**టొరంటో,నవంబరు 15 :** హమాస్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం బాధాకరం. ఇజ్రాయెల్ చర్యలపై కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో స్పందించారు. హమాస్‌ను సమూలంగా నాశనం చేసేందుకు గాజాపై ముప్పేట దాడులను చేస్తోంది. ఈ దాడులో ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై యావద్ ప్రపంచం ఆందోళన వ్యక్తం చేస్తోంది. యుద్ధం కారణంగా గాజాలో చిన్నారులు, మహిళలు మృత్యువాత పడడంపై కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో స్పందించారు. స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ చర్యలను ట్రూడో తప్పుబట్టారు. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను సోషల్ మీడియా ద్వారా ప్రపంచమంతా చూస్తోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని కోరుతున్నా. యుద్ధం కారణంగా కుటుంబాల నుంచి విడిపోయిన వారిని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల్ని చూస్తున్నాం. మహిళలు, చిన్నారుల హత్యలను కూడా చూస్తున్నాం. దయచేసి తక్షణమే ఈ చర్యలను ఆపాల్షి అని ట్రూడో కోరారు. అంతేకాకుండా, హమాస్‌ను ఉద్దేశించి ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో అమాయక పాలస్తీనా ప్రజలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదులు రక్షణ పొందడం సరికాదన్నారు. వారి వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచిపెట్టాలన్నారు. ట్రూడో వ్యాఖ్యాలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తమ పౌరులపై హమాస్ జరిపిన మారణహోమాన్ని గుర్తుచేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు జరపడం లేదు. హమాస్ ఉద్దేశపూర్వకంగా పౌరులకు హాని కలిగించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుత చర్యలకు బాధ్యత వహించాల్సింది ఇజ్రాయెల్ కాదు. అన్యాయంగా సామాన్యపౌరులను ఊచకోత కోశారు. గాజా ప్రజలకోసం ఇజ్రాయెల్ మానవతా కారిడార్లు, సేఫ్‌జోన్లను అందిస్తుంటే హమాస్ వాటిని అడ్డుపెట్టుకుని నేరాలకు పాల్పడుతోంది. హమాస్‌ను ఓడించేందుకు అన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలి అని కోరారు. ఇదిలా ఉండగా గాజాలోని అతి పెద్ద అల్-షిఫా ఆస్పత్రి కేంద్రంగా ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య భీకర పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో జనరేటర్ పనిచేయకపోవడంతో ముగ్గురు శిశువులతోపాటు నలుగురు రోగులు మృతిచెందారు.



# గిరిజనుల సంక్షేమానికి రూ.24,000కోట్లతో కొత్త పథకం



**భోపాల్, నవంబరు 15:** గిరిజనుల సంక్షేమం కోసం రూ.24,000 కోట్లతో కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ ప్రసంగించారు. రాష్ట్రంలో బిజెపి ఘనవిజయం సాధించడం ఖాయమని పునరుద్ఘాటించారు. తమ పార్టీ సభలకు జనం భారీ ఎత్తున తరలివస్తున్నారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీ పట్ల అపూర్వమైన విశ్వాసం, మమకారం చూపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం జనజాతీయ గౌరవ్ దివస్‌ను జరుపుకోబోతున్నామని, జార్ఖండ్‌లో భగవాన్ బిర్సా ముండాకు నివాళులు అర్పించబోతున్నాని తెలిపారు. గిరిజను సంక్షేమమే ధ్యేయంగా రూ.24,000 కోట్ల పథకాన్ని ప్రకటించనున్నట్లు వివరించారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్ పరాజయాన్ని ఇప్పటికే అంగీకరించిందని ప్రధాని మోడీ చెప్పారు. మోడీ గ్యారంటీల ముందు కాంగ్రెస్ నకిలీ హామీలు పనిచేయవని తేల్చి చెప్పారు. ఆ విషయం కాంగ్రెస్‌కు కూడా తెలుసన్నారు. ఆ పార్టీ ఇక అదృష్టాన్ని నమ్ముకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం గురించి కాంగ్రెస్ ఏనాడు ఆలోచించలేదని తప్పుబట్టారు. వాటన్నింటినీ తమ ప్రభుత్వం ఆచరణలో చేసి చూపించిందని పేర్కొ న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని, ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. ప్రజల జేబుల్లో మేడ్ ఇన్ చైనా ఫోన్లు మాత్రమే కనిపిస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్య లను ప్రధాని మోడీ తిప్పికొట్టారు. మొబైల్ ఫోన్ల తయారీలో మనదేశం ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకుందని వెల్లడించారు. అలాంటి మూర్ఖుల సర్దార్ ప్రపంచంలో ఉంటారా? అని రాహుల్‌పై మండిపడ్డారు. భారత్ నుంచి ఏటా రూ.లక్ష కోట్ల విలువైన ఫోన్లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఆకాశంలో విహరిస్తున్న కాంగ్రెస్ నాయకులకు వాస్తవాలు ఏమిటో తెలియవని ఎద్దేవా చేశారు. మనదేశం సాధిస్తున్న విజయాలను కళ్లతో చూడలేని జబ్బు వారికి ఉందని విమర్శించారు. భారత్ వోకల్ ఫర్ లోకల్‌గా మారిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులు మార్కెట్లను ముంచెత్తుతున్నాయని, ఈ పరిణామంపై వ్యాపార, వాణిజ్య వర్గాలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయని ప్రధానమంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విధ్వంసమే అవుతుందని ఓటర్లను అప్రమత్తం చేశారు.

# భారతీయ విద్యార్థులకు రష్యా స్కాలర్ షిప్‌లు



**చెన్నై,నవంబర్15:** రష్యాలోని పలు యూనివర్సిటీలు భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ విషయాన్ని చెన్నైలోని రష్యన్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారత విద్యార్థులకు రష్యా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. తమ దేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు చెన్నైలోని రష్యన్ హౌస్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'రష్యాలో ఉన్నత విద్యనుచదవాలనుకునే భారతీయ విద్యార్థులు.. మా యూనివర్సిటీలు అందించే స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు' అని తెలిపింది. ఈ ప్రోగ్రామ్ కింద 89 ప్రాంతాల్లోని 766 రష్యన్ యూనివర్శిటీల్లో ఉన్నత విద్యను దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు 200గ్రాంట్ల వరకు స్కాలర్‌షిప్ ఇవ్వనున్నారు. జనరల్ మెడిసిన్, ఫిజిక్స్, న్యూక్లియర్ పవర్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో ఈ స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు. అండర్ గ్రాడ్యుయేట్, రీసర్చ్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని రష్యన్ హౌస్ తమ ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం www.education-in-russia.com వెబ్‌సైట్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌నుంచి తెలుసుకోవచ్చని తెలిపింది.

# మరో కొత్తక్షిపణిని పరీక్షించిన ఉత్తరకొరియా



**ప్యాంగాంగ్,నవంబర్15:** ఉత్తర కొరియా మరో సరికొత్త క్షిపిణి ఇంజిన్‌ను పరీక్షించింది. ఆ దేశంపై ఇప్పటికే ఐరాస ఆంక్షలు ఉన్నా ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఇది తమ వ్యూహాత్మక దాడి సామర్థ్యాన్ని పెంచుతుందని ఉత్తరకొరియా చెబుతోంది. విమర్శలను లెక్కచేయకుండా ఉత్తర కొరియా క్షిపిణి అభివృద్ధికార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. తాజాగా కిమ్ సర్కారు ఓ మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపిణి కోసం ఘన ఇంధనం ఆధారంగా నడిచే ఇంజిన్‌ను పరీక్షించింది. ఈవిషయాన్ని ఆదేశ మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ క్షిపణుల వినియోగానికి సంబంధించి ఉత్తర కొరియాపై ఆంక్షలు ఉన్నాయి. 'ఉత్తర కొరియా మరోసారి మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల (ఐఆర్‌బీఎం) కోసం సరికొత్త హైథ్రస్ట్ సాలిడ్‌ఫ్యూయల్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది. ఇవి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనవి. ఈ పరీక్షతో నమ్మకమైన, ఆధారపడదగిన ఐఆర్‌బీఎంల తయారీ వేగవంతం అవుతుంది' అని కేసీఎన్ఏ పత్రిక పేర్కొంది. ఈ పరీక్ష నవంబర్11-14 మధ్యలో జరిగినట్లు వెల్లడించింది. ఈపరీక్షలపై కేసీఎన్ఏ కథనం ప్రకారం ఉత్తకొరియా జనరల్ మిసైల్ బ్యూరో స్పందిస్తూ.. 'దేశం అత్యంత దారుణమైన అస్థిర పరిస్థితులను ఎదుర్కొనే సమయంలో వ్యూహాత్మక దాడులు చేసే సామర్థ్యాన్ని సైన్యానికి అందించడంలో ఈ పరీక్షలు చాలా కీలకం' అని పేర్కొంది. క్షిపుణుల్లో ఘన ఇంధన ఇంజిన్ల వినియోగంతో వాటి రవాణా తేలికవుతుంది. అంతేకాదు. వీటిని ప్రయోగించడం కూడా తేలిక. ఈ ఫీచర్ల కారణంగా ఈ క్షిపుణులను గుర్తించడం కూడా ప్రత్యేర్థులకు కష్టంగా మారుతుంది. ఇటీవల కాలంలో ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలను వేగవంతం చేసింది. కొన్నాళ్ల క్రితమే తొలిసారి ఘన ఇంధన సాయంతో ప్రయోగించే ఖండాతర క్షిపణి, సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించే మిసైల్‌ను పరీక్షించింది. వాస్తవానికి ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలపై ఐరాస ఆంక్షలు ఉన్నాయి. మరోవైపు రష్యా సహజవనరుల శాఖ మంత్రి అలెగ్జాండర్ కొజెలోవ్ ప్యాంగ్యాంగ్‌లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ పరీక్ష జరపడం గమనార్హం. ఆయన పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు, టెక్నాలజీ వంటి అంశాల్లో సహకారంపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు రష్యాకు ఈ దేశం నుంచి భారీగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయి. ఆగస్టులోనే దాదాపు 10లక్షల ఫిరంగి గుండ్లను ఉత్తర కొరియా పంపించి ఉండవచ్చని దక్షిణకొరియా నిఘా విభాగం ఇటీవల అంచనా వేసింది. నౌకలు, ఇతర మార్గాల ద్వారా ఈ ఫిరంగి గుండ్లు తరలించినట్లు దక్షిణ కొరియా జాతీయ నిఘా విభాగం భావిస్తున్నట్లు స్థానిక చట్టసభ్యుడు యూ సాంగ్-బుమ్ పేర్కొన్నారు.

# ఎపిలో సచివాలయాలను సందర్శించిన ఢిల్లీ ప్రత్యేక బృందం

### ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ

**తొట్టంబేడు, నవంబర్ 15 ప్రభాతవార్త:** పట్టణంలోని కాసాగార్డెన్‌లో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రంలో ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ బుధవారం దోసిరెడ్డి సందర్శించారు. డిల్లీ నుంచి ఎంపిక చేసిన 35 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్యశాఖలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయి స్థితిగతులను తెలుసుకోవడానికి ఈశిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్ఐఆర్‌డి అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఏవిధంగా అమలు జరుగుతున్నాయి వాటి స్థితిగతులు ఏమిటి, వాటి ఫలితంగా సత్ఫలితాలు లభిస్తున్నాయా?లేదా తదితర అంశాలను అధ్యయనం చేయడానికి కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబందించి చర్చించారు. వారికి అవసరమైన మార్గదర్శకాలు సూచించారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న ఎఎస్ఓలకు అవగాహన కల్పనలో భాగంగా 35మందిని రాయలసీమ జిల్లాలోను క్షేత్ర పరిశీలనకు పంపగా, మరోబ్యాచ్ విజయవాడలోను, 34మందిని కోస్తా జిల్లాలో పరిశీలనకు పంపామని అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డి తెలిపారు. ఈనేపథ్యంలో బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు గ్రామాన్ని సందర్శించారు. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పక్కనే ఉన్న చెత్తనుంచి సంపద తయారీకేంద్రం, రైతు భరోసా కేంద్రం, సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలు ఎలా చేరవేస్తున్నారన్న అంశాలపై ఆరాతీశారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు, అందిస్తున్న మందులను పరిశీలించి సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు. సచివాలయంలో ఎన్ని పథకాలు అమలు చేస్తున్నారు. అవి ప్రజలకు ఎలా ఉపయోగపడుతాయో తెలుసుకున్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పథకాలు చేరవేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఇది పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యిందని డిల్లీ బృందానికి వివరించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. భారత్ దర్శన్‌లో భాగంగా తాము ఇక్కడకు వచ్చామని అమలు చేస్తున్న పథకాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నామన్నారు. బృందంలోని సభ్యులు అంజుతన్వార్, అనిషాజైన్, దివ్యాన్సి త్రిపాఠి, సునీల్ కుమార్, మీనా, ప్రియాంక, మీనా, అరవింద్ కుమార్‌కర్వలుమాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు ఎలా అమలు అవుతున్నాయో తెలుసుకునేందుకు శిక్షణకు వచ్చామన్నారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో తమకు అన్ని వసతులు సమకూర్చారన్నారు. ఈనెల 25 వరకు ఒక్కొక్క మండలంలో పర్యటిస్తారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డితో పాటు, ఈటిసి ప్రిన్సిపల్ నాగ పద్మజ, ఎంపిడిఓ సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



తొట్టంబేడులో ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఢిల్లీ బృందం



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

16 గురువారం నవంబర్ 2023


## ధర్మ ప్రచారంలో భాగంగా శాంతి కళ్యాణం.

**మామిడికుదురు.నవంబర్15 ప్రభాతవార్త.**

మండలం అప్పలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాల బాలాజీ స్వామి వారి ధర్మ ప్రచారంలో భాగంగా ఐదవ రోజైన బుధవారం మామిడి కుదురు గ్రామంలోని శివాలయం,వైష్ణలయ ప్రాంగణంలో స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, కొమ్ముల సూరిబాబు,బొరుసు పండు,సర్పంచ్ గౌస్ మొహిద్దిన్ ఎంపీటీసీలు నయినాల సీతామహాలక్ష్మి, వర్దినేడి తులసి రామ్,అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నయినాల సత్యవాణి, స్వామివారికి పాదుకలు సమర్పించిన దాత నయినాల తమ్మారావు,కుసుమ శ్రీధర్ , స్థానిక ఆలయ అర్చక స్వాములు సుదర్శనం పల్లమాచార్యులు, సుదర్శనం సుబ్రహ్మణ్యాచార్యులు, శివాలయ అర్చక స్వాములు చంద్రమౌళి భాస్కరం,ఆలయ అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తులచే బోటు దగ్ధం

**యానం నవంబర్ 15, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం సావిత్రినగర్ మత్స్యకార గ్రామానికి చెందిన కామాడి బైరవస్వామి కి చెందిన సుమారు రూ. 8 లక్షలు విలువచేసే బోటును గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారని 8 కుటుంబాలు ఆ బోటు ని నమ్ముకుని బతుకుతున్నాయని ఆ బోటె కుటుంబాలకు ఆధారమని అన్నారు. సావిత్రినగర్ జెట్టీ వద్ద ఉంచిన బోటును మంగళవారం అర్ధరాత్రి గోదావరిలో ఒక కిలోమీటరు దూరంగా తీసుకువెళ్లి దగ్ధం చేశారని దీంతో తన జీవనోపాధి కోల్పోయానని నిందితులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని దరియాలతిప్ప పోలీస్ అవుట్ పోస్టులో బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



## పెట్రోల్ బంక్ ల ద్వారా ఖైదీలకు ఉపాధి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ ద్వారా 17 పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసి తద్వారా ఖైదీలకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు.బుధవారం రాజమహేంద్రవరం మండల తాహసీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోల్ బంకుకు శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్ రామ్, జైళ్ల అధికారులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉన్న ఖైదీలకు ఉద్యోగం చేసేందుకు పెట్రోల్ బంకులు నిర్వహించడం శుభ సూచకమన్నారు.ఖైదీలు జీవనోపాధికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయటం వలన వారు విడుదలైన తర్వాత సమాజంలో వారు ఉద్యోగం చేసుకునేందుకు పెట్రోల్ బంకులో అందించే సేవలు ఎంతో దోహదపడుతుందన్నారు. భారతదేశానికి గ్రామ స్వరాజ్యం కావాలని మహాత్మా గాంధీ అన్న మాటను నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆచరిస్తూ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి నిజం చేశారన్నారు. హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జైళ్ల శాఖలో 17 పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి, ఖైదీల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క ఖైదీకి రోజుకి 200 రూపాయలు ఇస్తామన్నారు.జైలు శాఖ కార్పస్ నిధులతో ఇండియన్ ఆయిల్ హెచ్ పి ఎల్ సంస్థల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ నుంచి వచ్చే ఆదాయం కార్పస్ ఫండ్ కు జమ చేయడమే కాకుండా జైలు అభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఎంపి మార్గాని భరత్ రామ్, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్, కరెక్షనల్ సర్వీసెస్స్, హరీష్ కుమార్ గుప్తా, ఇస్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ ఇస్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఐ.శ్రీనివాసరావు, డిఐజి (కోస్తాంధ్ర ప్రాంతం) యం. ఆర్.రవి కిరణ్, సూపరింటెం డెంట్ ఆఫ్ జైల్స్, ఎస్. రాహుల్ఆఫ్ పోలీస్, జిల్లా ఎస్.పి. జగ దీశ్ తదితరులు పాల్గొన్నారు.



## గోకవరంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**గోకవరం, నవంబర్ 15 ప్రభాత వార్త**

గోకవరం గ్రామంలో బత్తుల వారి వీధిలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం మంగ రాతి గౌరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అయ్యప్ప స్వామి భక్తులందరూ వచ్చి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంగరాతి గౌరీ మాట్లాడుతూ గోకవరం గ్రామం బత్తుల వారి వీధిలో చిన్నతనం నుండి దైవభక్తి ఉండడంతో 1996 సంవత్సరంలో అయ్యప్ప స్వామి గుడి నిర్మించడం జరిగిందన్నారు., ప్రతి సంవత్సరం కార్తీక మాసం మొదటి వారంలో అయ్యప్ప స్వాములు అందరికీ పడిపూజ, బిక్ష, కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. నిత్యం స్వామివారికి పూజలు అందిస్తామని అన్నారు. గౌరీ సోదరుడు మంగరాతి శ్రీను మాట్లాడుతూ గౌరీ తన చిన్న వయసు లోనే దైవభక్తితో ఆలయం నిర్మించిందన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్పలకి బిక్ష ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న పలువురు స్వామిలు, మహిళలు పాల్గొన్నారు.



## జియ్యర్ ను కలిసిన పాపా రాయుడు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



విజయవాడ లో శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి ని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వికాస్ తరంగిణి అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు బుధవారం కలిశారు. స్వామి వారి తిరునక్షత్రం సందర్భంగా స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జియ్యర్ స్వామి వారి జన్మస్థలం మండపేట మండలం అర్తమురు కావడం తో స్వామి వారు గ్రామ యోగక్షేమాలు పాపా రాయుడుని అడిగి తెలుసుకున్నారు. పేరు పేరు న అక్కడి వారిని అడిగారు. గ్రామం సుభిక్షంగా ఉంటుందని జియ్యర్ స్వామి ఆశీర్వదించారు.

## ధవళేశ్వరం బ్యారేజ్ రహదారి అభివృద్ధి
## రూ 2 కోట్లతో పనులు

### నెల రోజుల పాటు ట్రాఫిక్ నిబంధనలు- కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



ధవళేశ్వరం బ్యారేజ్ 6. 8 కిమి రోడ్డు ను రెండు కోట్ల రూపాయల తో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధవళేశ్వరం బ్యారేజ్ రహదారి మరమ్మత్తుల కోసం రెండు కోట్ల రూపాయల తో పనులను ప్రతిపాదించిన ట్లు తెలిపారు. దీనికి సంబంధించి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం 6.8 కిమి నిడివి కలిగిన బ్యారేజ్ రహదారి మార్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. 15 రోజుల్లో పనులు ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో ఆ పనులు పూర్తి చెయ్యనున్నట్లు ప్రకటించారు. ఈ రహదారి అభివృద్ధి పనులు కోసం రహదారి పై ఉన్న తారు రోడ్డు ను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక యంత్ర పరికరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఎక్కువ సమయం పట్టనున్నట్లు తెలియచేశారు. ఆ పనులు పూర్తి అయిన తరువాత రహదారి నిర్మాణం పనులు చేపడతారని వెల్లడించారు. రోడ్ కం రైల్ వంతెన, గామన్ బ్రిడ్జి మీదుగా ప్రజలు ఈ పనులు పూర్తి అయ్యే వరకు ప్రయాణాలు కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిదులు, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని కలెక్టర్ మాధవీలత విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ కు ముందే ధవళేశ్వరం బ్యారేజ్ రహదారి మార్గం అందుబాటులోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటామని మాధవీలత పేర్కొన్నారు.

## సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

### 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎంపీపీ రాజబాబు

**శంఖవరం నవంబర్ 15 ప్రభాత వార్త**




నవరత్నలు పథకాలు ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని శంకవరం ఎంపీపీ పర్వత రాజబాబు కోరారు. మండలంలోని సీతయ్యమ్మ పేట గ్రామంలో బుధవారం నిర్వహించిన ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. ప్రజలకు అందించిన ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రచార బోర్డును, పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా రాజుబాబు లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ముడుపులు చెల్లిస్తే తప్ప ప్రభుత్వ పథకాలు అందేవికావని, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సంక్షేమ పథకాల సొమ్ము జమ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో పారదర్శకతకు పెద్దపీట వేసి అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. గత%--%ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును బేరీజు వేసుకుని ప్రజలు సీఎం జగన్‌ను మళ్ళీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నరాల శీను, మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ, వైసిపి నాయకులు గౌతునాగుకత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ, యూనియన్ అధ్యక్షులు గౌతు అర్జుబాబు, ఎంపీటీసీ జిలకర విష్ణు, వైసిపి నాయకులు తోట కృష్ణ తిరుపతిరావుబుల్లి పాపారావు ఆకుల నల్లోడు అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసిపితోనే అభివృద్ధి..

### అన్ని వర్గాలకు సమన్యాయం ప్రభుత్వ లక్ష్యం..

**పి.గన్నవరం (అంబాజీపేట), నవంబర్ 15, ప్రభాతవార్త..**



అన్ని వర్గాలకు సమన్యాయం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని, సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి ప్రజలు మెచ్చేపాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని మరొక్కసారి గద్దెనెక్కించేందుకు ప్రజల సహకరించాలని వైసీపీ నాయకులు కోరారు.పి.గన్నవరం మండలం గంటి పెదపూడి గ్రామ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు.జి.పెదపూడి సచివాలయ కార్యాలయం వద్ద వైసీపీ పాలనలో సచివాలయం పరిధిలో చేపట్టిన సం, అభివృద్ధి పనులకు సంబంధించి విడుదల చేసిన నిధుల వివరాల డిస్ప్లే బోర్డును ఏర్పాటు చేశారు.మండల జెసిఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షులు మంతెన రవిరాజు, గ్రామ సర్పంచి దంగేటి అన్నవరం, కుప్పాల నాగేశ్వరరావు,మానుకొండ నిర్మల, నూకపెయ్యి రాజేంద్రప్రసాద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువ మోర్చ ప్రతినిధిగా జె.పి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 15 (ప్రభాతవార్త):**



యువ మోర్చారాష్ట్ర కమిటీ సమావేశమునకు విచ్చేసిన ముఖ్య అతిథి యువ మోర్చా జాతీయ కార్యాలయ ఇంఛార్జ్, వినిత్ త్యాగి రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు మిట్ట వంశీ కృష్ణ రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి గా నియమితులు అయిన పాలూరి జయ ప్రకాష్ నారాయణ కి నియామక పత్రం అందించారు. అనంతరం జేపీ యువ మోర్చా చేపట్టిన ప్రతీ ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు అని వంశీకృష్ణ త్యాగిగారికి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయన ,జాతీయ యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఉప్పిలి వంశీకృష్ణ ,రాష్ట్ర యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

## సమావేశానికి హాజరుకాని అధికారులు, ప్రజా ప్రతినిధులు

## అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు

**యు.కొత్తపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :**




ప్రజల సమస్యలను చర్చించి సకాలంలో పరిష్కరించవలసిన అధికారులు, ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కారే సుధా అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు, అధికారులు ఈ సమావేశానికి పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో వారికోసం ఎదురు చూడవలసిన పరిస్థితి వచ్చింది. సమావేశానికి రావలసిందిగా మండల అధికారులు, ఒక ప్రజా ప్రతినిధి ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచులకు పదే పదే ఫోన్లు చేయడం గమనార్హం. 10 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 11:30 గంటలకు ప్రారంభించి మామ అనిపించారు. సమావేశానికి తగినంత కోరం సభ్యులు రాకపోవడంతో ఒక దశలో రద్దు చేయాలానే ఆలోచనకు వచ్చారంటే ప్రజా ప్రతినిధులు, అధికారుల గైర్హాజరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆలస్యంగా నైనా ప్రారంభించిన సమావేశంలో వైస్ ఎంపీపీ చెట్టు బత్తిని సురేష్ కుమార్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మండల ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్ పనితీరు కారణంగా ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు చెడ్డపేరు వచ్చే విధంగా ఉందన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఎస్టిమేషన్ వేయాలంటే నెలలు, నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు చేయాలంటే సంవత్సరం కాలం పడుతుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఇప్పటికైనా పనితీరు మార్చుకోవాలని సూచించారు. దీంతో శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక పనులు, బిల్లల కారణంగా ఆలస్యం నిజమేనన్నారు. ఇకపై ఆలస్యం లేకుండా చూస్తానని అన్నారు. జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్ మాట్లాడుతూ జిల్లా పరిషత్తు ద్వారా నిధులు మంజూరైన అభివృద్ధి పనులను ఆయా గ్రామాలలో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రబీ వరి సాగు రైతులు త్వరితగతిన నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. అపరాల పంటపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, ఎంపీడీవో వెంకటనారాయణ, ఈఓపిఆర్డి భాస్కరరావు, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొల్లపల్లికి ధన్యవాదాలు తెలిపిన లేబర్ సొసైటీ సెక్రెటరీ

**యానం నవంబరు 15, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం దరియాల తిప్ప లేబర్ సొసైటీ సెక్రటరీ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కి ధన్యవాదాలు తెలియజేశారు. గత సంవత్సరం వచ్చిన వరదలు కారణంగా సొసైటీ భూముల రక్షణ గట్టు గోదావరిలో కూలిపోయి ఉప్పునీరు సొసైటీ భూముల్లోకి రావడంతో సొసైటీ రైతులు తీవ్రంగా నష్టపోయారు. నిరుపేద రైతులు ఏమి చేయాలో తెలియక వెంటని సమస్యను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లికి వివరించి జి ఎస్ పి సి నుండి గాని ప్రభుత్వం నుండి గాని రక్షణ గట్టు నిర్మించాలని ఎమ్మెల్యేకు సూచించారు. దీనిపై ప్రభుత్వం గాని,జి ఎస్ పి సి గాని పనులు చేయాలంటే చాలా సమయం తీసుకుంటుందని దీనివల్ల భూములు పడు అయ్యే అవకాశం ఉందని వరద రక్షణ గట్టును తాత్కాలికంగా ఎమ్మెల్యే గొల్లపల్లి సొంత ఖర్చులతో నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లికి దరియాలతిప్ప గ్రామస్తులు, లేబర్ సొసైటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పుస్తక పఠనం అలవర్చుకోవాలి..

## ఎంఈఓ మోకా ప్రకాష్.

**అంబాజీపేట, నవంబర్ 15, ప్రభాతవార్త..**



పుస్తక పఠనంతో సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని, శాఖా గ్రంథాలయంలో లభించే పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని ఎంఈఓ-2 మోకా ప్రకాష్ అన్నారు.అంబాజీపేట శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగాపుస్తక ప్రదర్శనను రికార్డు అసిస్టెంట్ జి.శ్రీనివాసు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారకద్రవ్యాలపై అవగాహన-పుస్తక పఠన ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం అంతరిక్ష విజ్ఞానంలో భారతదేశం అంశాలపైవిద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అంతకుముందు జెడ్పీ హైస్కూల్తెలుగు ఉపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వరరావు పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో హెచ్ఎం కడలి సాయిరామ్, సీఆర్పీ నాగరాజు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన.

## - లైబ్రేరియన్ త మ్మా నమశ్శివాయ.

**ఆత్రేయపురం, నవంబర్ 15( ప్రభాతవార్త )**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో గల గ్రంథాలయంలో 56వ జాతీయ వారోత్సవాల సందర్భంగా 2వ రోజున జిల్లా గ్రంథాలయ సంస్థ సరఫరా చేసిన నూతన పుస్తకాలను ప్రదర్శించారు. ఈ పుస్తక ప్రదర్శనను మాజీ ఎంపీపీ, మహాత్మా గాంధీ విద్యాసంస్థల కరస్పాండెంట్ సెక్రటరీ, ప్రస్తుత సహకార సొసైటీ చైర్మన్ పి ఎస్ రాజు ప్రారంభించారు. కాగా వారోత్సవాలను ఆత్రేయపురం సర్పంచ్ గడ్డం సుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ తమ్మా నమఃశివాయ విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం గురించి వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఆత్రేయపురం మండల విద్యాశాఖ అధికారి పి వరప్రసాదరావు, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ వి సుబ్బరాజు, డాక్టర్ వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు ఉద్దరాజు విజయలక్ష్మి,స్థానిక ప్రముఖులు ఎం సురేష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మంతెన ఆనంద్ రాజు, ముదునూరి రామకృష్ణ వర్మ, ఎం సోమరాజు, చేకూరి రమేష్ సుబ్బరాజు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చలపతిరావుకు బాప్ రెడ్డి అవార్డు..

**అంబాజీపేట, నవంబర్ 15, ప్రభాతవార్త..**

అంబాజీపేట డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి, కీటక విభాగం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు బాప్ రెడ్డి అవార్డు వరించింది. ఈ మేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ లో ప్లాంట్ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీపీఎఐ) నిర్వహించిన ఇంటర్నేషనల్కాన్ఫరెన్స్ ఆన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఐసీపీహెచ్ఎం) 2023 ఇన్నోవేషన్,సస్టైనబిలిటి 50వ గోల్డెన్ జూబ్లీ అంతర్జాతీయ సదస్సు జరిగిందన్నారు. ఈసదస్సులో సమగ్ర సస్యరక్షణ ద్వారా కీటక శాస్త్రంలో సమగ్రమైన ప్రయోగాలుచేసినందుకు,జీవనియంత్రణ ప్రయోగాలను విజయవంతంగా అభివృద్ధిచేసినందుకు బాప్ రెడ్డి అవార్డు లభించినట్లు చలపతిరావు తెలిపారు. నాలుగు రోజులుపాటు జరిగిన అంతర్జాతీయ సదస్సుకి వివిధ రంగాల్లో కృషి చేసిన దేశ, విదేశశాస్త్రవేత్తలు హాజరయ్యారన్నారు. హైదరాబాద్ ఏపీసీ అండ్ సెక్రటరీ బుగవర్నమెంట్, అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ పీజేటీఎస్ఏయు వైస్ఛాన్సిలర్ ఎం.రఘునందనరావు చేతుల మీదుగా బాప్ రెడ్డి అవార్డును అందుకున్నానన్నారు.ఈ

కార్యక్రమానికి ఎఎన్ జిఆర్ఎయు వైస్ ఛాన్సిలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మిదేవి,న్యూఢిల్లీ ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ సునీల్ చంద్రదుబే, గురుగ్రామ్ ధనూక అగ్రిటెక్లిమిటెడ్ చైర్మన్ ఆర్.జి.అగ్రవాల్, బైయో ఆసిసిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డాక్టర్కె.ఆర్.కె.రెడ్డి పాల్గొన్నారన్నారు. చలపతిరావుకు అవార్డు రావడం పట్ల స్థానిక పరిశోధనస్థానం శాస్త్రవేత్తలు, బోధనేతర సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అభినందలను తెలిపారు.




# మెడికల్ ఆఫీసర్ కు నారాయణ స్కూల్ యాజమాన్యం ఘనసత్కారం

**యానం నవంబర్ 15, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ఎంబిబిఎస్ పూర్తిచేసి మెడికల్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించిన పెద్దిరెడ్డి రేణుక శ్రీసాయిని బుధవారం స్థానిక నారాయణ స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. పాఠశాలలో చదువుకుని అదే పాఠశాలలో మెడికల్ సర్టిఫికెట్ ధృవీకరించడానికి మెడికల్ ఆఫీసర్ హెూదాలో వచ్చిన రేణుకను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎజియమ్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ బలరామ్మహంతి, కోఆర్డినేటర్ సుంకరమూర్తి, తులసి, ప్రియ, లక్ష్మణ్ కుమార్. టీచర్లు పాల్గొన్నారు.



# పోటీతత్వంతో విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి





## -ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

## -ఐఎస్.టిఎస్ ప్రెషర్స్ డే

## -సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి

**రాజమండ్రి బ్యూరో నవంబర్ 15 (ప్రభాతవార్త):**

పోటీతత్వంతో విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తూర్పుగోదావరి జిల్లా సబ్ కలెక్టర్ సిహెచ్ యశ్వంత్ కుమార్ రెడ్డి విద్యార్థిని లకు సూచించారు.ఉత్సాహవంతులైన విద్యార్థుల కొత్త బ్యాచ్ స్వాగతించడానికి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీని"ఎఆర్ఎఎమ్.బిహెచ్-2కె23 ఫ్లడ్ లైట్స్ వెలుతురులో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులలో స్నేహపూర్వక భావాన్ని పెంపొందించడం, ఫ్రెషర్ల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.కళాశాల ప్రాంగణంలోని విశాలమైన చక్కగా అలంకరించబడిన వేదిక ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో పార్టీ జరిగింది. ఊహించని సంఖ్యలో హాజరైన విద్యార్థులకు అనుగుణంగా "ఎఆర్ఎఎమ్.బిహెచ్-2కె23 వేదిక ఎంపిక చేయబడింది.ముఖ్య అతిథి గా అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్ యస్వంత్ కుమార్ రెడ్డి, గెస్ట్ అఫ్ హానర్గాపీ వి రమేష్ విచ్చేసినారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరావు స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆమె ఫ్రెషర్లకు సాదర స్వాగతం పలికారు , ఈ సందర్భం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూర్పుగోదావరి అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐఎఎస్, సివిల్ సర్వీసెస్ పట్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతూ తన అవగాహనా భావాలను విద్యార్థులతో పంచుకున్నారు.ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశించుకుని ప్రణాళిక భద్దం గా భవిష్యత్తుని నిర్మించుకోవాలని చెప్పారు.విద్యార్థినిలు అన్ని రంగాలలో రాణించాలని మహిళ బిల్లు లో నిర్దేశించిన 33 శాతం మహిళ రిజర్వేషన్ ఉపయోగించుకుని రాజకీయాలలో కూడా ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు.మంచి స్నేహాన్ని పెంపొందించడానికి విద్యార్థిగా ఇది మంచి అవకాశం.అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ పోటీతత్వం కలిగిన ఈ విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి అంటే ఎలా కష్టపడి చదివితే ముందుకువెళ్లగలుగుతారో అయన నిజ జీవితం లో జరిగిన విజయానికి కారణమైన అనేక విషయాలను విద్యార్థినులకు వివరించి ప్రోత్సహించారు.గౌరవ అతిథి పి.వి. రమేష్ న్యాక్ సలహాదారు తన దృక్పథాన్ని వ్యక్తపరిచి విద్యార్థులకు వారి విద్యావిషయాల్లో ప్రోత్సాహకరమైన మాటలు అందించారు.కళాశాల ఛైర్మన్ కె. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వంద శాతం అడ్మిషన్స్ పూర్తయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వంద శాతం ఉద్యోగాలను అందించడానికి కళాశాల కృషి చేస్తుందని,క్రమశిక్షణతో కూడిన విద్య ను ప్లేసెమెంట్ అండ్ ట్రైనింగ్ ను మొదటి సంవత్సరం నుండి ప్రారంభిచామని చెప్పారు.ముఖ్య అతిథి గౌరవార్థం సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ కొరకు ఒక ప్రత్యేక తరగతి గది కేటాయిస్తూ దానికి యశ్వంత్ కుమార్ తరగతి గది గా నామకరణం చేస్తామని వాగ్దానం చేసారు.వైస్ ఛైర్మన్ కె.అనూష రెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ ని అందిపుచ్చుకుని మరింత ప్రగతి సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు.ఫ్రెషర్స్ పార్టీలో విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు, ఫ్యాషన్ షో ర్యాంప్ వాక్ ప్రదర్శించారు.ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఫ్రెషర్స్ పార్టీ అద్భుతమైన విజయాన్ని సాధించింది, ఫ్రెషర్లలో ఆనందం, స్నేహం ,ఉత్సాహం యొక్క వాతావరణాన్ని సృష్టించింది. ఈ సంఘటన కొత్త విద్యార్థుల మధ్య పరస్పర చర్యలను సులభతరం చేయడమే కాకుండా సానుకూల శక్తివంతమైన విద్యా ప్రయాణానికి వేదికను కూడా ఏర్పాటు చేసింది. ఆర్గనైజింగ్ కమిటీ ఈవెంట్ యొక్క అతుకులు లేకుండా అమలు చేయడానికి శ్రద్ధగా పనిచేసింది, ఇది ఫ్రెషర్లు మొత్తం కళాశాల కమ్యూనిటీపై శాశ్వత ముద్ర వేసింది.ఫ్రెషర్స్ పార్టీ యొక్క థీమ్ "ఎఆర్ఎఎమ్.బిహెచ్-2కె23 ఈవెంట్ వినోదం ఉత్సాహాన్ని జోడించడానికి ఎంపిక చేయబడింది. అలంకరణలలో శక్తివంతమైన రంగులు, నేపథ్య వస్తువులు, సృజనాత్మక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఉల్లాసమైన పండుగ వాతావరణానికి దోహదపడ్డాయి.

# కృష్ణ వర్ధంతి సందర్భంగా అభిమానుల సేవా కార్యక్రమాలు.

**ప్రత్తిపాడు నవంబర్ 15 ప్రభాతవార్త:**

ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న శ్రీపాదాలమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న శ్రీ శారద వయోవృద్ధుల ఆశ్రమం వద్ద సూపర్ స్టార్ కృష్ణ మొదటి వర్ధంతి సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు సలాది కృష్ణ ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మరియు దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ బేరి రాంబాబు, వేగి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతిని ధర్మవరంలోని పశువుల ఆసుపత్రి సెంటర్లో సూపర్ స్టార్ కృష్ణ వీరాభిమాని దొడ్డిపట్ల ఏసుబాబు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. కృష్ణ చిత్రపటానికి ఏసుబాబు తో పాటు మాజీ సొసైటీ అధ్యక్షుడు జువ్వల చినబాబు ధ్యాన మండలి అధ్యక్షుడు దొడ్డిపట్ల సోమన్నధర గ్రామ పెద్దలు జల్దాని వీరభద్రరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. 350 పైబడి చిత్రాల్లో నటించి తెలుగు చలనచిత్ర చరిత్రలో అనేక ప్రయోగాలు , 70 ఎంఎం సినిమా స్కోప్ వంటి వినూత్నవరవడులు తీసుకువచ్చిన ఘనత సూపర్ స్టార్ కృష్ణకే దక్కుతుందని పలువురు నివాళులర్పించారు



# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

గుండేసి శ్రీనివాస్ స్వామి చే అయ్యప్పస్వామి పడిపూజ మహెూత్సవం బాలాజీ పేటలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయ్యప్పస్వామి భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అయ్యప్పస్వాములు, భక్తులు శివ మాలధారులు,భవానీలు పెద్ద సంఖ్యలో పడిపూజకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి స్వాములు,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇస్తున్న బియ్యం ప్లాస్టిక్ కాదు....

## ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి

**అమలాపురం,నవంబరు15,ప్రభాతవార్త.**



ప్రభుత్వం పోర్టఫైడ్ రైస్ ఇస్తుందని పాస్టిక్ బియ్యం కాదని ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ పేర్కొన్నారు.ప్రభుత్వం ఇస్తున్న బియ్యం పాస్టిక్ బియ్యం అనేది దుష్ప్రచారం అన్నారు.పోర్టఫైడ్ రైస్ ని ప్లాస్టిక్ అని అసత్య ప్రచారాలుమానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టి లో పెట్టుకుని అదనంగా ప్రభుత్వం ధనం వెచ్చించి పోర్టఫైడ్ రైస్ సరఫరా చేస్తుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విటమిన్ బి12 ఐరన్ జింక్ వంటి విటమిన్ కలిపిన కెర్నాల్స్ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈవిధంగా జరుగుతుందన్నారు.విటమిన్ కలపిన 50కేజిల బియ్యంకి గాను 500గ్రాముల బియ్యం కలపడం జరుగుతుందన్నారు.వంటకి వాడినప్పుడు నీళ్ళలో బియ్యం తేలతాయని మళ్లీ ఎసరు వేసికొని వండితే అన్నంలో కరిగి పోతాయన్నారు.పోర్టిఫైడ్ బియ్యం తినడం దార్వ ప్రజలకు రక్తహీనత లాంటి సమస్యలు దూరం అవుతాయన్నారు.ప్రతిపక్షాలు, ఆకతాయిలు చేసే అసత్యప్రచారా లకు దూరంగా ఉండాలి అని అన్నారు.కరోనా తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అంగనవాడీ పాఠశాలలకు రేషన్ బియ్యం ఇవ్వడం దార్వా ప్రజలకు మరింత మేలు జరుగుతుందని జక్కంపూడి కిరణ్ అన్నారు.మిగతా రాష్ట్రాలు కూడా ఇలాగే పోర్డఫైడ్ బియ్యం ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

# స్వామివారి నిత్య అన్నదాన ట్రస్టుకు రూ.50,116 విరాళం.

**మామిడికుదురు.నవంబర్15 ప్రభాతవార్త.**

కాకినాడ వాస్తవ్యులు కీ "శే"రాలు శెట్టిపల్లి పుష్పావతి జ్ఞాపకార్థం ఆమె భర్త శెట్టిపల్లి సూర్యనారాయణ ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుక్ల పంచమి రోజున అన్నదానము జరిపించు నిమిత్తం రూ.50,116 లు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ నకు బుధవారం విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీనివాస్ ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది,స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందజేసినట్టు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిణి జి . మాధవి తెలిపారు .



# బిర్సాముండా జయంతి వేడుకలు

**రాజవొమ్మంగి, నవంబరు 15 ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామ ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో బుధవారం బిర్సాముండా 149 వ జయంతి వేడుకలను నిర్వహించారు. బిర్సాముండా చిత్రపటానికి ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం పూలమాలలను వేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిర్సాముండా బీహార్ లోని రాంజీ జిల్లా ప్రాంతంలోని భాగం కుంతీ ఆదివాసి ప్రాంతము మరియు అధికారికంగా నివసించే ప్రాంతంపై బ్రిటిష్ అధికారులు అక్రమార్జన భరించలేక సహనం కోల్పోయిన ప్రజలు ఆంగ్లేయులపై 1900 జనవరి 8న దాడి చేశారు. ఆ దాడికి నాయకులు దౌకా ముండా దాగయా ముండా ఆ ఉద్యమ నేత బిర్సాముండా ఆంగ్లేయుల మీద ప్రత్యక్ష దాడి వద్దనుకున్నా వారు చేసే దుర్మార్గాలతో విసిగిపోయి సిద్ధమయ్యారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. సుబ్రమణ్యం, రాజేష్ బాబు, వీరబాబు, సత్తిబాబు, విజయ్ కుమార్, రవికుమార్, రమణ, అరుణకాంతి, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.



# టీడీపీ, జనసేన ఆత్మీయ సమావేశం

**అమలాపురం,నవంబరు15,ప్రభాతవార్త**

అమలాపురం నియోజకవర్గ జనసేన,తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం బోడసకుర్రు బి ఆర్ కె కన్వెన్షన్ హాలులో జరిగింది.టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల అనందరావు, జనసేన ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో జరిగిన ఈసమావేశంలో రానున్న ఎన్నికల్లో అదికారమే లక్ష్యం గా అదిష్టానాల నిర్ణయం మేరకు నడుచుకుంటామని ప్రకటించారు. ఇకపై పార్టీ కార్యక్రమాలు కలిసి నిర్వహించాలని తీర్మానించారు.అంతకు ముందు జనసేన ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాడ స్వామి నాయుడు,మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదేశ్వరి, బొర్రా ఈశ్వర రావు, తిక్కిరెడ్డి నేతాజీ,మహాదశ నాగేశ్వర రావు,సంధాడి శ్రీను బాబు,చిక్కాల సతీష్,కొప్పుల నాగ మానస,కర్రి దత్తుడు,గండి హారిక,రొక్కల విజయలక్ష్మి,సుదా చిన్నా, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, మాకినీడి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.కాగా జనసేన లోని మరోవర్గం ఈ సమావేశం కి డుమ్మా కొట్టారు.



# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ.

## -మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 15 (ప్రభాతవార్త):**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను కాకినాడ గోల్డ్ మార్కెట్ వ్యాపారస్తులకు, ప్రజలకు కరపత్రాలు పంపిణి చేస్తూ, తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు "సూపర్ సిక్స్ పథకాలు" ద్వారా ప్రయోజనాలను బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ బాండ్లలో వారికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు నమోదు చేసి ఆ బాండ్ లను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో నీ ప్రజలవద్దకు తీసుకువెళ్లవలసిన భాద్యత ప్రతి తెలుగు దేశం కార్యకర్తకు ఉందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి జగన్ చేతిలో మోసపోయారని, వారందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకే పూర్ టు రిచ్, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత తాగునీటి కనెక్షన్, మహాశక్తి, యువగళం, బీసీలకు రక్షణ చట్టం ఈ ఆరు పథకాలను చంద్ర బాబు రూపొందించారన్నారు.మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో కీ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని పథకాలు చంద్ర బాబు ప్రకటిస్తారని,రేపటి పౌరుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు



ఆలోచించే నాయకుడు మన చంద్రబాబే అని సుంకర పావని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడికి వెళ్ళినా వైసీపీ ప్రభుత్వాన్ని చీదరించుకునే స్థాయికి వెళ్ళిందంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన ఏ విధంగా ఉందో అర్థమవుతుందని సుంకర పావని అన్నారు.స్వర్ణాంధ్ర ప్రదేశ్ రావాలంటే చంద్ర బాబు ముఖ్య మంత్రి కావాలని, రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కీ ఓటు వేసి చంద్రబాబుని ముఖ్య మంత్రి గా గెలిపించాలని సుంకర పావని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సభ్యులు సుగుణ, రమణమ్మ, శేషుకుమారి, శ్యామల, పార్వతి,సత్య ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ,పి.జి కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**గండేపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల డిగ్రీ పి.జి కళాశాలకు చెందిన గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవం వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్స్ డా. సంజయ్ కుమార్, ఫోరెన్సిక్ శ్రీ విలాస్ చవాన్ గ్రంథాలయోద్యమ రూపకర్త శ్రీ అయ్యంకివెంకటరమణయ్య, ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటాల కి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గ్రంథాలయోద్యమం లో ప్రముఖ పాత్ర వహించిన అయ్యంకి మన తెలుగు మన గోదావరి ప్రాంతం వాసి కావడం మనకు గర్వకారణం అన్నారు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధి సాధించిన పుస్తక పఠనాన్ని మించిన జ్ఞానం మనోవికాసం మరెక్కడా దొరకదని అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాధికారి భూదేవి, వీరాస్వామి మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తూ పుస్తక పఠనాన్ని ప్రోత్సహిస్తూ వస్తుంది,1972 లో భారత ప్రభుత్వం అయ్యంకి వారు గ్రంథాలయోద్యమం లో చేసిన సేవలకు గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది అని తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా 14వ తేదీ నుంచి 20 వరకు విద్యార్థులకు గ్రంథాలయాలపై వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు, పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు.



# విశ్వేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

**శంకవరం నవంబర్ 15 ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని కత్తిపూడిలో గల కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామీ ఆలయంలో ఆలయ పూజారి ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ శర్మ ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. పూజలో భాగంగా విఘ్నేశ్వర పూజ,. మహన్యాస పూర్వకంగా నమక, చమకాలతో, 11 రుద్రాలతో, 11 రకాల ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు.. స్వామివారిని విశేష అలంకరణ గావించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మంచాల సత్యనారాయణ మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతిరోజు ఉదయం 6 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తామని సోమవారం రోజున తెల్లవారుజామున మూడు గంటలకే ఈ అభిషేకం నిర్వహిస్తామని ఆయన తెలిపారు . ప్రతి సోమవారం సాయంత్రం 6 గంటలకు ఆలయంలో సహస్ర లింగార్చిన కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ పురోహితులు తెలిపారు. పూజా కార్యక్రమంలో గౌతునాగు, ఆనంద్ రెడ్డి, గాబు కృష్ణ అడపా సత్తిబాబు కరణం సుబ్రహ్మణ్యం ,గాబు నాని, పోసిన పెద్దకాపు, ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల జాతర

**అమలాపురం టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త.**

అమలాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు బుధవారం 56.వ. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, 2. వ .రోజు పుస్తక ప్రదర్శనను ఎం ఇ ఓ గుబ్బల సూర్య ప్రకాశం .ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ. 2 .ఎస్ దుర్గాదేవి , మహాత్మ గాంధీ మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీ బి.ఆర్. కామేశ్వర రావు, తెలుగు టీచర్ చంద్రమోహన్, మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ,స్థానిక శారద కాన్వెంట్ విద్యార్థినీ . మరో అతిథి బి.ఆర్. కామేశ్వర రావు , గ్రంథాలయ ఇన్చార్జి పోలిశెట్టి సత్యనారాయణమూర్తి ప్రతి ఒక్కవిద్యార్థి గ్రంథాలయాన్ని సందర్శించి ఆదివారం రోజు జరుగు చదవటం మాకిష్టమైన కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకుని పుస్తకాలు ఇంటికి తీసుకు వెళ్ళుటకు ముందుకు రావాలని విద్యార్థులను కోరారు.



# 20 న గోశాలలో ప్రత్యేక పూజలు..

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



-ఈ నెల 20న గొల్లపుంత రోడ్డులో ఉన్న గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయినవిల్లి రాజ రాజేశ్వర రుద్రశర్మ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర సరస్వతి మహా స్వామి వారి దివ్య ఆశీస్సులతో శ్రీ కామేశ్వరిదేవి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గోమాత పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. గొల్లపుంత రోడ్డులోని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ శ్రీ శ్రీ కామకోటి త్రివేది ఎక్స్ప్రెస్ వల్లూరి పరశురామ్ చౌదరి (రాంబాబు) లే అవుట్ ప్రాంతంలోని గోశాల వద్ద కార్యక్రమం తలపెట్టామన్నారు. కార్తీకమాసం పర్వదినాల సందర్భంగా ఈ నెల 20 సోమవారం గోపాష్టమి నాడు సహస్ర 1000 మంది దంపతులచే గోపూజ, గో ప్రదక్షిణలు, హెూమం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం ప్రసాద వితరణ ఉంటుందన్నారు. మధ్యాహ్నం గోమాత ఊరేగింపు ఉంటుందన్నారు. లోకంలో కరువు కాటకాలు ప్రకృతి అవాంతరాలు రాకుండా పాడిపంటలు సమృద్ధిగా పండటానికి గో పూజలు దోహద పడతాయన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనే సంకల్పంతో ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులంతా ముందుగా నిర్వాహకులను సంప్రదించి రశీదు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రింది ఫోన్ నంబర్స్ 8886883848, 97842974998 కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడతారు

**యు.కొత్తపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :**

కుల,మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించిన వైయస్సార్ సిపి ప్రభుత్వానికి ప్రజలు తిరిగి పట్టం కడతారని మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ అన్నారు. మండలంలోని అమీనా బాదు గ్రామంలో బుధవారం సచివాలయం 1 వద్ద రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేసి, ప్రభుత్వం ద్వారా అందించిన బుక్ లెట్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను చూసే ప్రజలు మరలా వైఎస్ఆర్సిపి నే గెలిపిస్తారని అన్నారు. మళ్లీ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచి నక్క మణికంఠ బాబు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# తూర్పు గోదావరి జిల్లా యువమోర్చ ఇంచార్జ్ గా నాగసుధా నియామకం.

**అమలాపురం,నవంబరు15,ప్రభాతవార్త**

భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశి కృష్ణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఇన్ చార్జ్ ల నియామకం చెయ్యడం జరిగింది.రాష్ట్ర పథాదికారులకి ఈ బాధ్యత ఇవ్వడం జరుగుతుంది. ఈ నియామకలలో భాగం గా రాష్ట్ర ఆర్టిఐ సెల్ కన్వీనర్ యల్లమిల్లి ఆజాద్ నాగ సుధా కొండలరావు ని తూర్పు గోదావరి జిల్లా కి ఇన్ చార్జ్ గా నియమించడం జరిగింది.ఈ నియామక పత్రాన్ని భారతీయ జనతా యువమోర్చ జాతీయ కార్యదర్శి వినీత్ త్యాగి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, జాతీయ యువమోర్చ కార్యవర్గ సభ్యులు ఉప్పిలి వంశీ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. పార్టీ లో సీనియర్ గా కొండ సేవలను గుర్తించి ఈ బాధ్యత లను ఇవ్వడం జరిగింది.గతంలో యువమోర్చ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనరల్ సెక్రటరీగా,జోనల్ ఇంచార్జ్ గా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కరోనా సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి న కవితల పోటికి కో కన్వీనర్గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందని అన్నారు.స్థానికంగా ఆజాద్ పౌండేషన్ అధ్యక్షులు గా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జెసిఐ అమలాపురం అధ్యక్షుడు గా,జెసిఐ రాష్ట్ర కమీటీ లో కూడా పనిచెయ్యడం జరిగిందన్నారు.అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ గా కూడా బాధ్యతలు నిర్వహించడం జరిగిందని అలాగే రంగ టీమ్ అధ్యక్షులు గా,వివేకానంద సేవా సమితి సభ్యులు గా, కోనసీమ యువ రైల్వే సాధన సమితి అధ్యక్షునిగా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ కోసం ఉద్యమం చేపట్టి నిధులు రావడానికి ఆయనకృషి చేశారు. పార్టీ తనకి జిల్లా ఇంచార్జ్ గా నియమించడం తో మరో సారి పార్టీ కొండ నిబద్ధతను గుర్తించింది అని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తనకి ఈ బాధ్యత కు నియమించిన రాష్ట్ర యువమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనకి ఇచ్చిన బాధ్యత ను పూర్తి నిబద్ధత తో నిర్వహిస్తాను అని కొండ తెలిపారు. ఈ సందర్భంగా డా అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబుకి ఆజాద్ నాగ సుధా కొండ కృతజ్ఞతలు తెలిపారు.భారతీయ జనతా పార్టీ నాయకులు,ఆజాద్ పౌండేషన్ సభ్యులు, మిత్రులు కొండ కు అభినందనలు తెలిపారు



# వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉమ్మడి పోరు

## - టీడీపీ-జనసేన సమన్వయ సమావేశంలో నేతలు వెల్లడి

**కాకినాడ రూరల్,నవంబర్ 15,(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఉమ్మడి పోరుతో గద్దె దించుతామని టిడిపి, జనసేనఉమ్మడి సమన్వయ సమావేశంలో నేతలు వెల్లడించారు. వైసీపీ పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని

కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంనకు చెందిన టీడీపీ -జనసేన నేతలు పేర్కొన్నారు. కాకినాడ నగరంలోని బోట్ క్లబ్ ఎదురుగా ఉన్న ఖుషి భవన్ ఫంక్షన్ హాల్ లో టిడిపి, జనసేన కార్యకర్తలతో బుధవారం సమావేశం జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ టీడీపీ-జనసేనలకు చెందిన పార్టీల కార్యకర్తలకు

ఉత్తేజాన్ని కలిగించేలా నాయకులు ప్రసంగించారు. ఇరు పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇరు పార్టీల రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కలిసి సమన్వయంగా పనిజేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశాన్ని

టీడీపీ కాకినాడ రూరల్ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్షంగా ఇరు పార్టీలకు చెందిన టీడీపీ నాయకులు, జనసైనికులు ప్రసంగించారు. తమ అధి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయమే శిరోధార్యంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఉమ్మడి మేనిఫెస్టోను గ్రామ స్థాయి నుంచి ప్రతి ఒక్క ఓటరికి చేర్చి తమ లక్ష్యాన్ని వారికి తెలియజేయాలని సూచించారు.

ఈ సమావేశంలో టీడీపీ తరపున పిల్లి



అనంతలక్ష్మి, సత్యనారయాణ మూర్తి,వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు జనసేన పార్టీ తరపున పంతం నానాజీ, కరెడ్ల గోవిందు, కడలి ఈశ్వరి, పోలసపల్లి సరోజ, తాటికాయల బుజ్జి, నూకల నారాయణరావు, కుంపట్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కచ్చితత్వ ఓటర్ల జాబితా అందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 15 (ప్రభాతవార్త):**

ప్రజాస్వామ్య వ్యవస్థలు అంచె లంచె లుగా ఏర్పాటు కావడానికి అత్యంత మూలమైన ఓటర్ల జాబితా కచ్చితత్వంతో రూపొం దించేందుకై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు సలహాలు సూచనలు ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్ఓ చా%శీ%బార్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణ- 2024, ప్రక్రియలో పురోగతిని గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్లు నిండి క్రొత్తగా ఓటు హక్కు అర్హత పొందిన యువత అందరూ ఓటర్లుగా నమోదు పొందేలా చైతన్య పరస్తూ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 ప్రక్రియ క్రింద చేపట్టిన ఓటర్ల నమోదు, జాబితాల సవరణ, అంశాలపై కూడా చర్చించారు జిల్లాలో సవరణ ప్రక్రియలో ఇప్పటి వరకూ అందిన ఫారం-6,7,8 ధరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేశామన్నారు.. జనాభా పెరుగుదల రేటు, స్త్రీ పురుష నిష్పత్తి ఆధారిత అంచనా ప్రామాణిక ప్రాతిప రికన జాబితాను రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు ఓటర్లుగా నమోదు చేసేందుకు అన్ని కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ చేపడు తున్నామన్నారు అలాగే వివిధ రాజకీయ పార్టీల నుండి అందిన క్లెయిమ్ లు, అభ్యంతరాలను త్వరితగతిన పరిష్క రిస్తున్నా మన్నారు. ముసాయిదా జాబితాలపై క్లెయిమ్లు, అభ్యంతరాలను స్వీకరించి, అందిన ధరఖాస్తులపై డిశంబరు 26వ తేదీ నాటికి పరిష్కారం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1644 పోలింగ్ కేంద్రాల పరిధిలో డిసెంబర్ 2, 3తేదీలలో మరో మారు స్పెషల్ కాంపేయిన్ డే ఓటరు నమోదు కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు తమ వంతు సహాయ, సహ కారాలు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను డిఆర్ఓ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తరపున నాని బాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున కామన ప్రభాకర్ రావు, తెలుగుదేశం తరపున బి సత్యనా రాయణ భారతీయ జనతా పార్టీ తరపున డి. రాజేష్ బిఎస్పీ తరపున చంద్రరావు తదితరులు పాల్గొన్నారు



# సెయింట్ పాట్రిక్స్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**రావులపాలెం, నవంబరు 15 (ప్రభాతవార్త) :**

రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ అకాడమీలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ బ్రదర్ సోలమన్ రాజరాజన్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ అరుణ్ ఫెలిక్స్, స్పోర్ట్స్ సెక్రెటరీ ఫెలిక్స్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపల్ బ్రదర్ రాజరాజన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇశ్రా యేలు అరబ్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ పరిణామాలుపై విద్యార్థులకు అవగాహన కలిగించారు, విద్యార్థులలో శాంతి, సమానత్వం,వంటి స్ఫూర్తిని నింపి శాంతి కపోతాలను ఎగురవేయించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మార్పు మనతోనే మొదలవుతుందనే స్ఫూర్తితో మనకున్న దానిని ఇతరులకు పంచాలనే భావనతో విద్యార్థులచే సేకరించబడిన మానసిక వికాస పుస్తకాలను, ఆధ్యాత్మిక పుస్తకాలను బాల నేరస్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల ఆటపాటలు ప్రత్యేకబాకర్షణగా నిలిచాయి.




# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే చంటిబాబు.

**గోకవరం నవంబర్ 15.ప్రభాత వార్త**

గోకవరంలో నిర్మాణంలో ఉన్న 6 కోట్ల రూపాయలతో వ్యయంతో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాసుపత్రి లో వివిధ విభాగాల నిర్మాణాలు పనులు ఏ విధంగా జరుగుతున్నాయని ఆసుపత్రి కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే చంటిబాబు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పనితీరును వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆసుపత్రి కాంట్రాక్టర్ ను ఆదేశించారు . ఈ సంవత్సరంలో డిసెంబర్ నెల ఆఖరికు ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఆస్పత్రి కమిటీ చైర్మన్ కర్రి సురారెడ్డి, గోకవరం వైకాపా టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, ఎంపీటీసీ తోలేటి రమ్య శ్రీ ప్రసాద్ తదితరులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# కాకినాడ స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలి

## -కలక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్, నవంబర్ 15 (ప్రభాతవార్త):**

కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఎస్సీసీఎల్) ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు సత్వరం అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్, కేఎస్సీసీఎల్ ఛైర్పర్సన్ డా. కృతికా శుక్లా అధికారులను కోరారు.బుధవారం కలెక్టరేట్ కోర్టు హాలులో కెఎస్సిసిఎల్ 39వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా.. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, కేఎస్సీసీఎల్ సీఈవో, ఎండీ సీహెచ్ నాగనరసింహారావుతో కలిసి స్మార్ట్ సిటీ ప్రోజెక్ట్ పనులు పై సమీక్షించారు. తొలుత గత జూలై నెలలో జరిగిన 38వ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. అనంతరం సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా స్మార్టసిటీ మిషన్ ప్రాజెక్టు క్రింద ఇప్పటి వరకూ పూర్తయిన పనుల వివరాలు, ప్రస్తుతం జరుగుతున్న పనుల ప్రగతి పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్సిటీ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టుల్లో చివరి దశకు చేరిన వాటిని త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ఇందుకు ఆయా పనులను ముమ్మరం చేయాలని కోరారు. మూడు దశల్లో రూ. 68.10 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో రెండు దశల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మూడో దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) కార్యకలాపాల పునరుద్ధరణకు సంబంధించి ఆశక్తి, సంసిద్ధత తెలిపిన సంస్థల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఐసీసీసీ పునరుద్ధరణ అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈ ప్రతిపాదనలను సమగ్రంగా అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలోసూపరింటెండింగ్ ఇంజనీర్ పి.వెంకటరావు, స్వతంత్ర డైరెక్టర్ టీవీఎస్ కృష్ణకుమార్, జేవీఆర్ మూర్తి, కంపెనీ సెక్రటరీ ఎం.ప్రసన్నకుమార్, ఫైనాన్స్ మేనేజర్ సీహెచ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్తిపాడులో జనసేన టిడిపి ఆత్మీయ సమావేశం

## అశేషంగా తరలివచ్చిన కార్యకర్తలు

**ప్రత్తిపాడు /శంకవరం నవంబర్ 15 ప్రభాత వార్త**

ప్రత్తిపాడు లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది....ఈ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ వరుపుల సత్య ప్రభ రాజా , జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ వరుపుల తమ్మయ్య బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు ..ఈ ఆత్మీయ సమావేశం లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ సత్య ప్రభ రాజా మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ శ్రీ వరుపుల రాజా ఆకస్మిక మరణం తో ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని,రాజా మరణం తీవ్ర వేదన ను మిగిల్చింది అన్నారు...ఆ కష్ట కాలంలో స్వంత కుటుంబం ఒక వైపు, ఏళ్ల తరబడి రాజా వెంటే నడుస్తున్న నియోజకవర్గ కుటుంబం మరో వైపు ఉండటం తో ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితి అన్నారు.కన్నీళ్లు తడి కూడా అరకుండా బాధ్యతలు, బరువులు ఎదురుగా నిలబడ్డాయి అన్నారుకన్నీటి చారలు వెనుక కుటుంబం ను నెట్టి, నియోజకవర్గ ప్రజల బాధ్యత ను నెత్తిన పెట్టుకోవాలి అని నిర్ణయం తీసుకొన్నాను అన్నారు.. ...మీ అందరి ఆశలు, రాజా ఆశయాలు నెరవేరాలి అంటే లక్ష్యం వైపు అడుగులు వేయాలి అనుకొన్నాను...రాజకీయాలు అంటే కష్టాలు ఉంటాయి అని తెలుసు..కన్నీళ్లు ఉంటాయి అని తెలుసు. .కానీ మీ అందరి అభిమానం, ప్రేమల ముందు అవి శాశ్వతం కావు అని తెలుసు అన్నారు.......అందుకే ధైర్యంగా అడుగులు వేసాను అన్నారు .. నియోజకవర్గ స్థాయిలో కూడా రెండు పార్టీలు బూత్ స్థాయి నుండి ఇంచార్జ్ ల వరకు కలిసి పనిచేయాలి అనే ఉద్దేశ్యం తో ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు.......టీడీపీ నాయకులు, జన సైనికులు కలిసి పనిచేసే క్రమంలో చిన్నా




చితక సమస్యలు ఉంటాయి....అపార్థాలు చోటు చేసుకోవచ్చు....కావున ఎలాంటి అపార్థాలు కు అవకాశం లేకుండా ఇరు పార్టీలు నడచుకోవాలి ఆమె టీడీపీ, జనసేన శ్రేణులను కోరారుపవన్ కళ్యాణ్ ప్రకటించిన క్షణం నుండి నేటి వరకు, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ వరుపుల తమ్మయ్య బాబు నియోజకవర్గ జనసైనికులు అద్భుతంగా సహకరిస్తున్నారు అన్నారు...కార్యక్రమం లో జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల కృష్ణుడు.నియోజకవర్గ మెట్ల రమణ బాబు.. మీసాల రాజు సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు

# యువత ఓటర్లుగా నమోదు పొందేలా చైతన్య పరచాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 15 (ప్రభాతవార్త):**

జిల్లాలో 18 ఏళ్లు నిండి క్రొత్తగా ఓటు హక్కు అర్హత పొందిన యువత అందరూ ఓటర్లుగా నమోదు పొందేలా చైతన్య పరస్తూ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరే కోర్టు హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కృతికా శుక్లా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 ప్రక్రియ క్రింద చేపట్టిన ఓటర్ల నమోదు, జాబితాల సవరణ, రానున్న ఎన్నికల నిర్వహణకు చేపట్టవలసిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సవరణ ప్రక్రియలో ఇప్పటి వరకూ అందిన ఫారం-6,7,8 ధరఖాస్తుల పరిష్కారాన్ని ముమ్మరం చేయాలని ఈఆర్ఓలను కోరారు.జనాభా పెరుగుదల రేటు ఆధారిత అంచనా ప్రకారం జిల్లాలో సుమారు 32 వేల మంది క్రొత్తగా ఓటు హాక్కు అర్హత పొందిన యువత ఉన్నారని, ఇందులో ఇప్పటికే 11 వేల మంది ముసాయిదా జాబితాలో చేరగా, సుమారు మరో 22 వేల మంది ఇంకా ఓటరు నమోదు పొందవలసి ఉందన్నారు. వీరందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు అన్ని కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల నుండి అందిన క్లెయిమ్ లు, అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రానున్న ఎన్నికల నిర్వహణ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 107 మంది సెక్టోరల్ అధికారుల నియామకం పూర్తయిందని, సెక్టర్, రూట్ మాప్ లను సిద్ధం చేసి రూట్ ఆఫీసర్ల నియామకానికి ప్రతిపాదించాలని ఆదేశించారు. నియోజక వర్గాల వారీగా టెంపరరీ స్ట్రాంగ్ రూమ్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాటుకు భవనాలను గుర్తించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు మండలాల వారీగా యంపిడిఓలను యంసిసి స్పెషన్ ఆఫీసర్లుగా నియమించాలని తెలిపారు. అలాగే ఫ్లాయింగ్ స్క్వాడ్ లు, స్టాటిక్ సర్వైవలెన్స్ టీములును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న తహశిల్దారలను రబీ సాగునీటి సరఫరా కార్యాచరణ సమర్థ అమలుకు మండల స్థాయిలో టీములు ఏర్పాటు చేసి స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాల్వలు, డ్రెయిన్ ల పై ఆక్రమణల తొలగింపుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ప్రకియ సజావుగా నిర్వహించేందుకు వివిధ అంశాలపై తహాశిల్దారులకు ఆదేశాలు జారీ చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఈఆర్ఓలతో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024 ప్రక్రియకు సంబంధించిన కార్యకలాపాలపై వివవరించారు. ఈ సందర్భంగా ముసాయిదా జాబితాలపై క్లెయిమ్ లు, అభ్యంతరాలను స్వీకరించి, అందిన ధరఖాస్తులపై డిశంబరు 26వ తేదీ నాటికి పరిష్కారం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో




డిసెంబర్ 2, 3తేదీలలో మరో మారు స్పెషల్ కాంపేయిన్ డే కార్యక్రమాలను చేపడతామని ఆమె తెలిపారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు.సమావేశంలో డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైసీపీ), చొడిశెట్టి రమేష్ బాబు (భాజపా), గదులు సాయి బాబా(టీడీపీ), ఆకుల వెంకట రమణ(ఐ.ఎన్.సీ), సబ్బారపు అప్పారావు(బీఎస్పీ), కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ధవళేశ్వరం బ్యారేజీ రహదారి అభివృద్ధికి రూ.2కోట్లతో పనులు

## - నెల రోజుల పాటు ట్రాఫిక్ నిబంధనలు : కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** ధవళేశ్వరం బ్యారేజీ 6.8 కిమి రోడ్డును రెండు కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధవళేశ్వరం బ్యారేజీ రహదారి మరమ్మతుల కోసం రెండు కోట్ల రూపాయలతో పనులను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం 6.8కిమీ నిడివి కలిగిన బ్యారేజీ రహదారి మార్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. 15 రోజుల్లో పనులు ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో ఆ పనులు పూర్తి చెయ్యనున్నట్లు ప్రకటించారు. ఈ రహదారి అభివృద్ధి పనులు కోసం రహదారిపై ఉన్న తారు రోడ్డును పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక యంత్ర పరికరాలు వినియోగిసు_న్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఎక్కువ సమయం పట్టనున్నట్లు తెలియజేశారు. ఆ పనులు పూర్తి అయిన తర్వాత రహదారి నిర్మాణం పనులు చేపడతారని వెల్లడించారు. రోడ్ కం రైలు వంతెన, గామన బ్రిడ్జి మీదుగా ప్రజలు ఈ పనులు పూర్తి అయ్యే వరకు ప్రయాణాలు కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని కలెక్టర్ మాధవీలత విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగకు ముందే ధవళేశ్వరం బ్యారేజ్ రహదారి మార్గం అందుబాటులోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటామని మాధవీలత పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అలరిస్తున్న బాలికల నృత్యకళాప్రదర్శన



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ నిండైన ముత్తయిదువులా గురువారం గాజుల అలంకారంలో భక్తులను అనుగ్రహించింది. ఆలయ ప్రాంగణమంతా గాజుల దండలతో చూడముచ్చటగా అలంకరించడంతో ఉత్సవ శోభ వెల్లివిరిసింది. భక్తులు దుర్గమ్మను దర్శించుకుని ఆద్యంతం భక్తి పారవశ్యాలతో ఓలలాడారు. దుర్గమ్మతో పాటు ఆలయంలోని అన్ని దేవతా మూర్తులకు కూడా గాజుల అలంకరణ చేయడంతో భక్తులకు ఒక అపురూప అనుభవాని చ్చింది. బుధవారం - **నమక, చమకాలతో**

**సహస్ర లింగార్చన:** ఏటా కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే సహస్ర లింగార్చనను వేదపండితులు నమకం, చమకం, రుద్రం, శ్రీసూక్తం, పుష్పసూక్తం తదితర మంత్రోచ్చారణతో ఉదయం 9 గంటల నుండి శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయంసంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతుల నడుమ సాక్షాత్తూ కైలాసాన్ని తలపిస్తూ వేంచేసిన శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అభయ ప్రధానం చేశారు.

**- దుర్గమ్మ ను దర్శించుకున్న హాన్సిక:** బెజవాడ దుర్గమ్మను ప్రముఖ సినీనటి హాన్సిక, మై నేమ్ ఈజ్ శృతి చిత్రబృందం మోత్వాని దర్శించుకున్నారు.

**- దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో గురువారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను మైమరపించింది. కంజ దళాయతాక్షి కామాక్షి అంటూ అమ్మవారిని స్తుతిస్తూ ప్రారంభమైన నృత్యరీతులు భామాకలాపం, మూషిక వాహన, నగుమోము, విష్ణుస్తుతి, గరుడ గమన, బ్రహ్మ కడిగిన పాదము వంటి కీర్తనలతో కొనసాగి, పలుకే బంగారమాయెనా అంటూ ఆధ్యాత్మిక అనుభవంతో భక్తులను ఓలలాడించింది.

మంగళగిరికి చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆధ్వర్యంలో బట్టు, తిరుమల కళ్యాణి, గౌతమి, రోజ, దీక్ష, జాహ్నవి, మోక్ష శ్రీ లు తమ కళాకౌశలాన్ని ప్రదర్శించారు.

# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

**శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుట్టారు. కాగా ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతితో కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు. బిక్షాల గాలిగోపురంపై ఏర్పాటు చేసిన లైటింగ్ భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇక భక్తకన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన లైటింగ్ చుట్టుపక్కల 15కిలో మీటర్ల పరిధిలోని గ్రామాలకు కార్తీక మాసం సంకేతాలను పంపుతున్నారు.

**సోమవారాలకు ప్రత్యేక ఏర్పాట్లు** కార్తీక మాసం సోమవారాల్లో' అత్యధిక రద్దీ ఉంటుంది. సాధారణంగానే రద్దీ ఉంటుంది. ఇక కార్తీక మాసం కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చిన మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ వివరించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం విశేష రోజుల గురించి తెలిపారు. కార్తీక మాసం ఈ నెల 14నుంచి వచ్చే నెల 12 వరకు ఉంటుందని తెలిపారు. ఈ నెల 27న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపలచిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పౌరోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రో జూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు. ఈ నెల 17న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. డిసెంబర్ 4న 2వ కార్తిక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 2 న లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 11న కార్తీకసోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు.

**8న ప్రధాన ఉత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రధాన ఉత్సవాలు ఉన్నాయన్నారు. నవంబర్, డిసెంబర్ మాసర పలు కార్యక్రమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 27 న కార్తీక పౌర్ణమి వచ్చిందన్నారు. డిసెంబర్ 12న 108కలశాలతో కలశాభిషేకం నిర్వహిస్తామన్నారు. కుంభం, తిరుప్పావడ బిల్వములు, కుంకుమ నదిలో నిమజ్జనం చేస్తామన్నారు.

**కార్తీక మాసం దీపాల శోభ** శ్రీకాళహస్తీ శ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లుచేపట్టినట్లు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు బుధవారం తెలిపారు. ఈ మేరకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టామన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. బుధవారం ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి పడమర వైపు ఉన్న నాగాల పుట్టల వద్ద దీపాలు వెలిగించుటకు అలాగే బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు. గతానుభవాలతో ఏర్పాట్లును ఇంజనీరిగ్ విభాగం చేపట్టారని సాగర్‌బాబు వివరించారు.

**17న నాగుల చవితి:** కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 17న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు. శుక్రవారం ఉదయం 6గంటలకు ఆలయానికి పడమర వెలిసి ఉన్న రుద్ర పాదాలు దగ్గర గల




నాగాలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించబడుతుందన్నారు. అలాగే ప్రత్యేక పూజలు కూడా ఏర్పాటు చేసినట్లు ఇఓ వికెసాగర్‌బాబు వివరించారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్తీక మాసంలో దర్శనాలు, ఏర్పాట్లు చేశామని వివరించారు. కార్తిక మాసం శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే నమ్మకం ఉందని దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయంలో చేపట్టిన ప్రతికార్యక్రమంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భాగస్వామిగా తమకు దిశ దెశ నిర్దేశం చేస్తూ మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లను సూచించారని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

# ఎమ్మెల్యేగా దీపికను గెలిపించండి : డిప్యూటి సిఎం అంజాద్‌బాష

**హిందూపురం, నవంబర్ 15 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్ధి దీపికావేణును గెలిపించి అసెంబ్లీకి పంపాలని డిప్యూటి సిఎం అంజాద్‌బాష పిలుపునిచ్చారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో వైసిపి ఆధ్వర్యంలో మేధావుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం మాట్లాడుతూ హిందూపురంలో తెలుగుదేశం పార్టీకి చరమగీతం పాడాలని సూచించారు. వై నాట్ 175 అనే నినాదాన్ని ఇక్కడి గెలుపుతోనే ప్రారంభించాలని ప్రజలను కోరారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సామాజిక వర్గాల కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదరణ పథకంతో కులవృత్తులకు పనిముట్లు ఇచ్చి వారిని ఆ వృత్తులకే పరిమితం చేశారని విమర్శించారు. ఇందుకు విరుద్ధంగా అణగారిన వర్గాలు కూడా అత్యున్నత స్థాయికి చేరేలా సిఎం జగనన్న ఉన్నత పదవులు, సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ఐదుగురు ఉప ముఖ్యమంత్రులను నియమించితే రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ముస్లిం అయిన తనకు ఈ పదవి లభించిందన్నారు. సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మేధావుల సదస్సులో వచ్చిన సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సత్యసాయి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు



మీడియాతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి

బైసాని రాంప్రసాద్ మాట్లాడుతూ హిందూపురంలో రెవెన్యూ డివిజన్ కేంద్రం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే పేరొందిన మార్కెట్‌యార్డుపై ప్రత్యక్షంగా పరోక్షంగా 10 వేల మంది ఆధారపడ్డారని దీనిని అభివృద్ధి చేయాలని సూచించారు. రాయలసీమలో పేరొందిన ఎస్‌డిజిఎస్ కళాశాల ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటిలో గ్రాడ్యుయేట్లు చేసిందని వివరించారు. సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానికంగా వున్న అదనపు జిల్లా కోర్టును పూర్తిస్థాయి జిల్లా కోర్టుగా చేయాలని కోరారు. తాను స్వతహాగా వైసిపి కార్యకర్త అని హిందూపురంలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. జామియా మసీద్ కమిటీ ముతవల్లి నూరుల్లాఖాన్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో 2.50 కోట్ల నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆ నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పట్టు రైతులకు బకాయి వున్న ఇన్సెంటివ్ 80 కోట్లు విడుదల చేయాలని విన్నవించారు. పట్టు రీలర్లకు బకాయి వున్న ఇన్సెంటివ్ మొత్తం 3.78 కోట్లు మంజూరు చేస్తానని మంత్రి హామి ఇచ్చినప్పటికి ఇంకా రాలేదని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వేదికపై కాకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్యాలరీలో కూర్చుని పరిశీలన చేశారు. కార్యక్రమంలో పార్టీ జిలా అధ్యక్షులు శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కర్నూల్ మాజీ ఎంపి బుట్టా రేణుక, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, న్యాయవాదులు, ముతవల్లిలు, డాక్టర్లు, రైతులు, మండి మర్చంట్ అసోసియేషన్, విద్యా సంస్థల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన ఫారెస్ట్ అధికారి

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి రేంజ్ పారెస్ట్ పరిధిలో అవినీతికి పాల్పడుతున్న ఆ విభాగానికి చెందిన సెక్షన్ ఆఫీసర్ ఏ.రామకృష్ణను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. నిందితుని నుంచి రూ.23వేలును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పారెస్ట్ కార్యాలయం పక్కగా ఉన్న అధికారి ఇంట్లో సోదాలు చేస్తున్నారు. రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన రైతు గండిపూడి రాంబాబు చిన్న పని విషయంలో రామకృష్ణ రూ.23వేలు లంచం ఇసు_ండగా ముందుగా వేసిన ప్రణాళిక మేరకు అతన్ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రెండు నెలల్లోగా ఘాట్‌రోడ్ పనులు పూర్తి : సిఎస్ జవహార్ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చే భక్తజనానికి రెండు నెలల్లోగా ఘాట్‌రోడ్డును అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్యాంప్‌కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులను ఘాట్‌రోడ్డు పటిష్ట పరిచే పనుల వివరాలనడిగి తెలుసుకున్నారు. ఈ పనులు ఎట్టిపరిస్థితుల్లో రెండు నెలల్లోగా పూర్తికావాలని ఆదేశించారు. అవసరమయితే తిరుమల ఘాట్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మాదిరి సెన్సార్లు అవసరముంటాయేమోనని సాంకేతిక నిపుణుల సలహా తీసుకోవాలన్నారు.



తిరుమల తరహా కొండలపైనుండి బండరాళ్ళు క్రిందపడితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు మూడు గంటల ముందు ఈ ప్రమాద హెచ్చరికలు తెలుసుకోవచ్చునన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, ప్రసాదం పోటు, శివాలయం పునరుద్ధరణ తదితర పనుల వివరాలను అధికారులు ఆయనకు వివరించగా ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతు రు.2కోట్ల అంచనా వ్యయంతో ఘాట్‌రోడ్డు పనులు చేపట్టనున్నట్లు సిఎస్‌కు తెలిపారు. అలాగే కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటాలు ఘాట్‌రోడ్డు పటిష్టతకు పలు చర్యలను సిఎస్‌కు వివరించారు. కార్యక్రమంలో నగర మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, మున్సిపల్ ఇంజనీర్లు, దేవదాయ శాఖ ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో

## రన్నర్‌గా నిలిచిన జగ్గయ్యపేట విద్యార్థి నటరాజ

**జగ్గయ్యపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టాణానికి చెందిన విద్యార్థి నటరాజ్ రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో రన్నర్ స్థానాన్ని సాధించి విజయదుందుభి మోగించాడు. ఈనెల 9వ తేదీ నుండి విశాఖపట్నంలో జరుగుతున్న స్టేట్ లెవల్ అండర్ 17 బ్యాడ్మింటన్ పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి పాల్గొని ప్రతిభ ప్రదర్శించి రజత పతకం సాధించాడు. ఈసందర్భంగా వాగ్దేవి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపాల్ బుస్సా సురేష్, కరస్పాం డెంట్ బుస్సా సరిత అభినందించారు. ఈస్ఫూర్తి మరింతగా విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

# సోమశిల ఎత్తిపోతల పథకానికి రూ.215.25 కోట్లతో ఏర్పాటుకు ఆమోదం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** సోమశిల రిజర్వాయర్‌కు అనుసంధానంగా ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఏపీ జలవనరుల శాఖ రూ.215.50కోట్లతో పరిపాలనామోదం తెలిపింది. ఈ ఎత్తిపోతల ద్వారా సోమశిల రిజర్వాయర్ నుంచి వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ చెరువులకు నీటిని ఎత్తిపోస్తారు. ఆ మేరకకు ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. చుక్కాయపాలెం వద్ద పంప్‌హౌస్ ఏర్పాటు చేస్తారు. సోమశిల రిజర్వాయర్ వెనుక నుంచి నీటిని అక్కడికి ఎత్తిపోస్తారు.

అక్కడి నుంచి పెనగలూరు మండలంలోని చెరువులకు నీటిని మళ్ళిస్తారు. శింగనమల గ్రామంలోని చెరువు నుంచి నీటిని ఎత్తిపోసి యల్లంరాజు చెరువుతో పాటు చిట్వేల్, పెనగలూరు మండలాల్లోని వివిధ చెరువులకు నీటి తరలించేందుకు ఈ పథకం నిర్మిస్తున్నట్లు ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వుల్లో వివరించారు. కర్నూలు జిల్లాలోని సిద్దాపురం ఎత్తిపోతల పథకంకు రూ.1.06 కోట్లు నిధులను ఇచ్చేందుకు పరిపాలనామోదం తెలిపినట్లు ఉత్తర్వుల్లో ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వివరించారు.

2022-23 అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో నిర్వహణ ఖర్చులకు కలిపి ఒకేసారి ఈ నిధులకు పరిపాలనామోదం తెలిపినట్లు ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

# రాష్ట్రంలో అమలుల్లోకి వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

## - గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం
## - భూమి యజమానికి మాత్రమే విక్రయ హక్కులు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భూముల యాజమాన్య హక్కు, భద్రతే లక్ష్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. ఇందుకు సంబంధించి రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసారు. దీనిలో యాక్ట్ ఈ ఏడాది అక్టోబరు31 నుంచి అమలులోకి వచ్చినట్లు వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను 2019 జూలై29న ఏపీ శాసనసభ ఆమోదించింది. దీనిని కేంద్రం ఆమోదానికి పంపగా కేంద్రం గత నాలుగేళ్ళ ఎవో కోర్రీలు పెడుతూ వచ్చింది. వీటన్నింటిని ఏపీ రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించి. కేంద్ర యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ వస్తోంది. చివరికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. దీంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అధికారిక గెజిట్‌ను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టాన్ని అనుసరించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తారు. రాష్ట్రంలోని స్థిరాస్తుల వివరాలను శాశ్వత రిజిస్టర్, వివాద రిజిస్టర్, కొనుగోలు రిజిస్టర్‌ల్లో నమోదు చేస్తారు. భవిష్యత్తులో వీటిని పరిగణనలోని తీసుకునే రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా ప్రత్యేక వ్యవస్థలు ఏర్పడతాయి. ఈ చట్టం ద్వారా భూయాజమాని హాకు 2లకు రక్షణ కల్పించబడుతుంది. ఈ విధానంలో ఎటువంటి పొరపాట్లు ప్రభుత్వం చోటు చేసోనివ్వదు. ఒక వేళ జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ప్రస్తుత విధానంలో భూమి ఉన్నా సరైన పాసు పుస్తకాలు. ఇతర హక్కుల పత్రాలు లేకనో, రికార్డుల్లో వివరాలు సరిగ్గా నమోదు కాక భూయాజమానులు ఇబ్బందులు పడుతున్నారు. భూములపై ఏ విధంగా హక్కులు సంక్రమించినా ఆ వివరాలను ఈ కొత్త చట్టాన్ని అనుసరించే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నమోదు చేయించుకోవాలి. సంబంధిత భూమిపై ఉన్న వ్యాజ్యాలు తదితర వివరా లన్ని నమోదు చేయించు కోవడం తప్పని సరి అవుతుంది. టైటిల్ రిజిస్టర్‌లో ఎవరి పేరుంటే ఆ వ్యక్తే భూ యాజమాని అవు తాడు. ఇక పాత రికా ర్డులు, లింకు డాక్యుమెంట్లు తో పనిలేదు. భూమికి యూనిట్ ఐడి నెంబరును కేటాయిస్తారు. కొత్త చట్టాన్ని అనుసరించి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో భూట్రైబ్యు నల్స్ ఏర్పడతాయి. భూమి హక్కులను రిజిస్టర్ చేసే బాధ్యత ల్యాండ్ టైటిలింగ్ అధికారికే ఉంటుంది. నోటిఫికేషన్ ఇచ్చిన అనంతరం నెల రోజుల్లో అభ్యంతరాలు రాని భూముల వివరాలను రిజిస్టర్ చేస్తారు. సర్వేనంబర్ల వారీగా ఎవరెవరికి ఎంత భూమి ఉందో నిర్ధారణ అవుతుంది. ఇది తాత్కా లికంగా టైటిలింగ్ రిజిస్టర్‌గా ఉంటుంది. ఈ జాబితాలో తుది నోటిఫికేషన్ జారీ చేసి, స్థానికుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. రెండేళ్ళలో అభ్యంతరాలు రాకుంటే, ఆయా భూముల యాజమానులను శాశ్వత హక్కుదారులుగా గుర్తించి రిజిస్టర్ బుక్‌లో నమోదు చేస్తారు. ఒక వేళ ఎవరైనా భూ వివాదాలపై సవాల్ చేయాలని భావిస్తూ జిల్లా రాష్ట్ర ట్రెబ్యునల్స్‌కు వెళ్ళవచు ్చ. రాష్ట్ర ట్రెబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించవచ్చు.

# వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉమ్మడి పోరు

## - టిడిపి- జనసేన సమన్వయ సమావేశంలో నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగిసు_న్న వైసిపి ప్రభుత్వాన్ని ఉమ్మడి పోరుతో గద్దె దించుతామని టిడిపి-జనసేన ఉమ్మడి సమన్వయ సమావేశంలో నేతలు వెల్ల డించారు. వైసిపి పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన టిడిపి-జనసేన నేతలు పేర్కొన్నారు. కాకినాడ నగరంలోని బోట్ క్లబ్ ఎదురుగా ఉన్న ఖుషి భవన్ పంక్షన్ హాల్‌లో టిడిపి, జనసేన కార్యకర్తలతో బుధవారం సమావేశం జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి-జనసేనలకు చెందిన పార్టీల కార్యకర్తలకు ఉత్తేజాన్ని కలిగించేలా నాయకులు ప్రసంగించారు. ఇరుపార్టీ నాయకులు మాట్లాడుతూ ఇరు పార్టీల రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కలిసి సమన్వయంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశాన్ని టిడిపి కాకినాడ రూరల్ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు మాటా_డుతూ ప్రజలు జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్ష్యంగా ఇరు పార్టీలకు చెందిన టిడిపి నాయకులు, జనసైనికులు ప్రసంగించారు. తమ అధి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయమే శిరోధార్యంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఉమ్మడి మేనిఫెస్టోను గ్రామస్థాయి నుంచి ప్రతీ ఓటరికి చేర్చి తమ లక్ష్యాన్ని వారికి తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి తరుపున పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి, వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ల ద్వారా ఖైదీలకు ఉపాధి: హోం మంత్రి తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ ద్వారా 17 పెట్రో బంక్‌లు ఏర్పాటు చేసి తద్వారా ఖైదీలకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోల్ బంకుకు శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్‌రామ్, జైళ్ల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ స త్ప్రవర్తనతో ఉన్న ఖైదీలకు ఉద్యోగం చేసేందుకు పెట్రోల్ బంకులు నిర్వహించడం శుభ సూచకమన్నారు. ఖైదీలు జీవనోపాధికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన వారు విడుదలైన తర్వాత సమాజంలో వారు ఉద్యోగం చేసుకునేందుకు పెట్రోల్ బంకులో అందించే సేవలు ఎంతో దోహదపడతాయన్నారు. భారతదేశానికి గ్రామ స్వరాజ్యం కావాలని మహాత్మాగాంధీ అన్న మాటను నేడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆచరిస్తూ సచివాలయ



వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి నిజం చేశారన్నారు. హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ళ శాఖలో 17 పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి, ఖైదీల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క ఖైదీకి రోజుకి రూ.200 రూపాయలు ఇస్తామన్నారు. జైలు శాఖ కార్పస్ నిధులతో ఇండియన్ ఆయిల్ హెచ్‌పిఎల్ సంస్థల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ నుంచి వచ్చే ఆదాయం కార్పస్ ఫండ్‌కు జమ చేయడమే కాకుండా జైలు అభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మార్గాని భరత్‌రామ్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్, కరెక్షనల్ సర్వీసెస్, హారీష్‌కుమార్ గుప్తా, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఐ.శ్రీనివాసరావు, డిఐజి (కోస్తాంధ్ర ప్రాంతం) యం.ఆర్ రవికిరణ్, సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్, ఎస్.రాహుల్ ఆఫ్ పోలీస్, జిల్లా ఎస్పి పి.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



బస్సుయాత్రలో అభివాదం చేస్తున్న నేతలు

# ప్రజల అభ్యున్నతికి మళ్లీ సిఎం జగనన్న కావాలి

## యాత్ర సక్సెస్‌తో పార్టీలో కొత్త జోష్

**హిందూపురం, నవంబర్ 15 ప్రభాతవార్త** ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని మరోసారి మనమంతా జగనన్నను సిఎం చేయాలని వైసిపి మంత్రులు, ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవ విడత సామాజిక సాధికారత బస్సు యాత్ర ప్రారంభమైన సందర్భంగా రాయలసీమ ప్రాంతం సత్యసాయి జిల్లా హిందూపురంలో బుధవారం బస్సు యాత్ర పెద్దఎత్తున చేపట్టారు. నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ కురుబ దీపిక, ఆమె భర్త వైసిపి నేత వేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ కేడర్‌లో కొత్త జోష్ నింపింది. నియోజకవర్గంలోని లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం రూరల్, పట్టణ ప్రాంతం నుండి బైక్ ర్యాలీలు చేపట్టారు. ప్రధాన రహదారులు వీధులన్నీ కూడా వైసిపి జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన బస్సు యాత్ర ప్రధాన రహదారిలో కొనసాగి అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంది. రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిప్యూటి సిఎం అంజాద్‌బాష, స్త్రీ శిశు సంక్షేమశాఖమంత్రి ఉషాశ్రీచరణ్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, కర్నూల్ మాజీ ఎంపి బుట్టా రేణుక, జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, తదితరులు ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ హిందూపురంలో తెలుగుదేశం పార్టీని బాలకృష్ణను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఏడాదికి ఒకమారు కూడా తన నియోజకవర్గానికి రాని ఎమ్మెల్యే ఇతను అని ఎద్దేవా చేశారు. 9 నెలల తన ఎమ్మెల్యే పదవి కాలంలో ఎన్ని మార్లు అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాడని నిలదీశారు. పార్టీ స్థానిక ఇన్‌చార్జ్ దీపికవేణు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే బాలయ్య తన బావ స్కిల్ స్కామ్ కేసులో జైలులో వేస్తే అసెంబ్లీకి వెళ్లి తొడలు కొట్టారని విమర్శించారు. ఏపిలో హిందూపురంలో తాము గెలిచి చూపిస్తామని ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం మీసాలు తిప్పి ఆవేశంగా సవాల్ చేశారు. రాష్ట్రంలో జగన్ పాలనతోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు.

డైరెక్ట్ బెనిఫిట్ స్కీం కింద లబ్దిదారులకు నేరుగా లక్షల కోట్ల రూపాయలు జమ చేశామని వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి మంగమ్మ, పుట్టపర్తి, కదిరి ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, సిద్దారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పొగాకు రామచంద్ర, నళిని, నదీమ్, మీసాల రంగయ్య, ఏడిసిసి చైర్మన్ లిఖిత, మధుమతిరెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, డిసి ఆనంద్‌బాబు, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరామరెడ్డి, స్థానిక మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, శివకుమార్, ఆర్‌కె ఖలీల్, పట్టణ అధ్యక్షులు సాదిక్, నరేష్, రూరల్ కన్వీనర్ రాము, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఐడిబిఐ వాటా విక్రయ ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ బ్యాంకు ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐడీబీఐ)లో వాటా విక్రయానికి సంబంధించిన ప్రక్రియను రిజర్వ్ బ్యాంక్ వేగవంతం చేసింది. ఈ నెలాఖరుకల్లా ఐడీబీఐ బ్యాంక్ కొనుగోలు దారులను పరిశీలించే కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు బ్యాంక్ అధికవర్గాలు వెల్లడించాయి. రిజర్వ్ బ్యాంక్ నుండి కూడా సంబంధిత క్లియరెన్స్‌లు వస్తే తద్వారా బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయ ప్రక్రియ జోరందుకుంటుందని తెలిపారు.

ఈ మేరకు కేంద్రంతో జరిగిన చర్చల్లో నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అంగీకరించినట్లు తెలియవచ్చింది. దీని వల్ల వచ్చే ఏడాది జనవరి నుండి మార్చి నెల మధ్యలో బిడ్‌లను అహ్వానించేందుకు అనుమతించే అవకాశాలు ఉన్నాయి.

# నెరవేరని తెలంగాణ ఆకాంక్ష

## నిరుద్యోగుల బస్సుయాత్రను ప్రారంభించిన ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సిద్దించి పదేళ్ల అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవడంతో తెలం గాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. బుధవారం గన్‌పార్క్ నుంచి మొదలైన నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు నిరుద్యోగులు పల్లెల్లోకి వెళ్ళి ప్రజలకి వాస్తవాలు చెప్పి వారిని చైతన్యం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగ ప్రకటనలు ఆశించినంతగా జరగలేదు. అరకొర నోటి ఫికేషన్‌లు వచ్చినా అవి కూడా ఆ పరీక్షలు కూడా అవకతవకలుగా జరిపారు. ప్రభుత్వ పాలన చూస్తే షాకింగ్‌లా వుంది. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఎన్నికలు ప్రజాస్వా మ్యంలో ఒక భాగం మాత్రమే అని ఆయన అన్నారు. ఉద్యోగ నియామ కానికి జాబ్ క్యాలెండర్ ఏర్పాటుకు ఎవరైతే ముందుకు వచ్చి ఆచరిస్తారో వారిని ప్రజలు గెలిపించేలా చైతన్యం చేయాలని హరగోపాల్ కోరారు. ఉద్యోగ నియమాకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారంను ప్రజాకోర్టులో వివరించి ప్రజలను అ భ్రమల నుంచి బయటకు తీసుకొని రావాలని కోరారు. టిఎస్‌పిఎస్‌ను ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. బుధవారం నుంచి 25వరకు నిరుద్యోగ యాత్ర 10 రోజుల పాటు కొనసాగుతున్నది. నిరుద్యోగులు విద్యార్థులు అనేకమంది వచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాసగౌడ్

# రాష్ట్రంలో కులగణనపై స్పష్టమైన ప్రకటన చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ కుల గణనపై స్పష్టమైన ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం దోమల గూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్ బీసీల కులగణన చేపట్టటం అభినందనీయమని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో సమగ్ర కులగణన చేపట్టాలని తాము ఎన్నో ఏండ్లుగా పోరా టాలు చేస్తుండగా, ఆ పోరాటాలు ఇప్పుడు ఫలిస్తున్నాయని, దాని ఫలితంగానే బీహార్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసేందుకు అక్కడ ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. తమిళనాడులో బీసీ కులాల లెక్కలు ఉన్నందువల్ల ఆ రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 69 శాతం రిజర్వేషన్లు అందుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టవలసిన అవసరం ఉందని, బీసీ కులాల లెక్కలు చేపట్టకపోతే మరో ఆరు నెలల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 50శాతం తగ్గడం ఖాయమన్నారు. బీసీల ఓట్ల కోసం పరితపిస్తున్న రాజకీయ పార్టీలకు నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తాము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సమగ్ర బీసీ కులగణన చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేస్తామనే పార్టీలకే ఈ ఎన్నికలలో బీసీల ఆదరణ ఉంటుందని స్పష్టం చేశారు. బీసీ కులగణనపై ప్రకటన చేయని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. త్వరలోనే దేశంలోని అన్ని రాష్ట్రాలలో పర్య టించి, ఆయా ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి, అన్ని రాష్ట్రాలలో బీసీ కులాల లెక్కలు తీయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మ, బీసీ జనసైన్యం అధ్యక్షులు సింగం నగేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, భాస్కర్, వరికుప్పల మధు, పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జున యాదవ్, గనం నరసింహ, వీరమల్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలన సాగించిన బిఆర్‌ఎస్‌ను గద్దెదించాలి

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు హర్షణీయం

## ఎఐసిసి మీడియా కమిటీ చైర్మన్ అజయ్,

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్

## 17నుంచి వి.హనుమంతరావు ఎన్నికల ప్రచారం

**నిజామాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో తొమ్మిదేళ్లుగా అరాచక పాలన కొనసాగించిన బిఆర్‌ఎస్‌ను గద్దెదించాలని ఏఐసిసి మీడియా కమిటీ చైర్మన్ అజయ్ ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం హర్షణీయమని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అందుకే ఏ సర్వే చూసినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాయని అన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌లో ఈశ్వరిబాయి నెలకొల్పినదని వారు గుర్తుచేసుకున్నారు. ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యేగా ఆమె ఎంతగానో సేవలు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో అభివృద్ధి జరిగింది. ఉద్యోగ కల్పన భూసంస్కరణలు పరిశ్రమల వృద్ధి ఇళ్ళనిర్మాణం భూపంపిణీ ఇందిరాగాంధీ హయం నుంచి కాంగ్రెస్ పాలనలోనే జరుగుతూ వచ్చాయి. ప్రజలు కోరుకొనే బంగారు తెలంగాణ కేవలం కాంగ్రెస్‌తో సాధ్యం అవుతుంది. 17నుంచి స్టార్‌కాంపైనర్ వి.హనుమంతరావు ప్రచారం చేస్తారు.

హనుమంతరావు నిజమైన కాంగ్రెస్ వాది. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సి న పరిస్థితి ఉన్నాయని అజయ్, మహేష్‌లు అభిప్రాయ పడ్డారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తెలంగాణ విజయం ఒక పునాది అవుతుందని అన్నారు. మహాలక్ష్మీపథకం ద్వారా రూ.2500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుంది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మహేష్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరుగ్యారెంటీ పథకాలు,లౌకిక విలువలు స్పందితంచి మా కార్యకర్తలు ఆ పార్టీకి మద్దతు తెలపడానికి నిర్ణయించామని అన్నారు.

# అంబుడ్స్‌మెన్ వ్యవస్థపై పాలసీదారులకు అవగాహన పెంపొందాలి




## ఇన్సూరెన్స్ రెగ్యులరేటరీ విజిలెన్స్ చైర్‌పర్సన్ బిపి ఆచార్య

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ఇన్సూరెన్స్ కంపెనీకి పాలసీ దారులకు మధ్య తలెత్తిన వివాదాలు పరిష్కరించడానికి ఉన్న అంబుడ్స్‌మెన్ వ్యవస్థపై ఇన్సూరెన్స్ విని యోగదారులకు స్పష్టమైన అవగాహన కలిగి వుండేలా అవగాహన పెంచాలని అంబుడ్స్‌మెన్ ఇన్సూరెన్స్ రెగ్యులరేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా విజిలెన్స్ డిపార్టుమెంట్ చైర్‌పర్సన్, తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ బిపి ఆచార్య అన్నారు. బుధవారం తెలంగాణ చాంబర్‌ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ హౌజ్ సూరన్న హాల్‌లో పాలసీదారుతరుపు బీమాలోక్‌పాల్ నిర్వహించిన కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. పాలసీ క్లైం, పాలసీదారులకు ఇన్సురెన్స్ కంపెనీలతో తలెత్తే సంకట పరిస్థితిని వివాదాలు తొలగించడానికి అంబుడ్స్‌మెన్ నిష్పక్షపాతంగా వ్యవ హరిస్తూ ఇరు పార్టీలకు సంబందించిన వివా దాలు పరిష్కారం న్యాయమైన రీతిలో వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా ఐఆర్‌డిఏఐ బీమాలోక్‌పాల్ పాలసీదారుల హక్కుల పరిరక్షణకు వారి సమస్యపరిష్కారంకు సకాలంలో స్పందించి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఐఆర్‌డిఏ చైర్మన్ దెబాషిష్‌పాండా మాట్లాడుతూ పాలసీదారుల హక్కుల పరిరక్షణకు బాధ్యతతో వుంటామని చెప్పారు. ఎల్‌ఐసి దక్షిణ భారత జోనల్ మేనేజర్ ఎల్ కె.శ్యాంసుందర్ మాట్లాడుతూ వేగంగాపాలసీదారుల సమస్యలు పరిష్కరించే వ్యవస్థను రూపొందించి పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కేంద్ర అంబుడ్స్‌మెన్ ఎన్.శంకర్, మాజీ అంబుడ్స్‌మెన్ పిఎ చౌదరి, కె.గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# గీతవృత్తి అభివృద్ధికి చర్యలు తీసుకోండి

## పిసిసి చీఫ్‌కు రాష్ట్ర గౌడ సంఘం లేఖ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గీత కార్మికుల సమస్యలు, గీతవృత్తి అభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడసంఘం నేతలు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు బుధవారం కల్లుగీత పరిశ్రమల యూనియన్ అధ్యక్షులు కె.హన్మాండ్లు గౌడ్, తెలంగాణ గౌడసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పులి లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి ముంజ సతీష్‌ల ఆధ్వర్యంలో 5డిమాండ్లతో కూడిన లేఖను రేవంత్‌రెడ్డికి రాశారు. రాష్ట్రంలో లక్షలాదిమంది గీతవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందక గీతవృత్తి క్షీణించి పోతుందన్నారు. దీంతో గీత కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ బతుకులు మారుతాని ఆశలుపెట్టుకున్నాని ఈనేపథ్యంలో తమడిమాండ్లపై కాంగ్రెస్ పెద్దలుదృష్టిపెట్టాలని కోరారు.

# రైతులకు ఎన్ని(కల) కష్టాలు!

## ● పంట సొమ్ములకు అవాంతరాలు ● తనిఖీల పేరుతో ఇబ్బందులు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్‌తో అన్నదాతలకు కష్టాలు ఎదురవుతున్నాయి. ఎన్నికల వేళ తాము పండించిన పంటలను మార్కెట్లో అమ్మాలంటే రైతులు భయపడుతున్నారు. అలాగే ఎన్నిక కోడ్ పుణ్యమా అని వ్యవసాయ రుణాల మాఫీకి అడ్డంకి ఏర్పడటంతో కొత్త రుణాలు మంజూరును బ్యాంకులు నిలిపివేశాయి. పంట అమ్మిన సొమ్ములను ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్నికల తనిఖీల నేపథ్యంలో పంటలు అమ్మిన సొమ్మును తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సరుకు విక్రయించిన డబ్బుతో ఇళ్లకు వెళుతున్న రైతులను వివిధ ప్రాంతాల్లో తనిఖీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కోసారి రశీదులు చూపించినా వాటిని పట్టించుకోవడం లేదు. ఇటీవల ఏటూరునాగారంకు చెందిన 15 మంది రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం అమ్మిన సొమ్ముతో తిరిగి వెళుతుండగా వారిని పోలీసులు పట్టుకున్నారు. ఒక్కొక్కరి వద్ద 30 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకూ సొమ్ము ఉండడాన్ని గుర్తించారు. ఈ విధంగా వారంతా కలిసి పెద్ద మొత్తంలో డబ్బు తరలిస్తున్నారనే కారణంతో ఇబ్బందులకు గురిచేశారు. ఇదే విధంగా తొర్రూరులో మరో రైతును పంటల అమ్మిన సొమ్ము తీసుకెళుతుండా అడ్డుకున్నారు. అలాగే నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో కూడా పంటలు విక్రయించి సొమ్ము తీసుకెళుతుండగా ఎన్నికల తనిఖీలో భాగంగా రైతులను ఇబ్బందులకు గురి చేసినట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇటీవల రైతుల నుండి పంటలను కొనుగోలు చేసేందుకు నిరాకరించారు. పంటలను విక్రయించిన డబ్బులతో ఇళ్లకు వెళుతున్న రైతులను తనిఖీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారనే కారణంతో లావాదేవీలను చేపట్టబోమని మార్కెట్ యార్డులోని వ్యాపారులు కొనుగోళ్లు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. మరోపక్క ఎన్నికల ముందు ప్రభుత్వం పంట రుణాల మాఫీని అమలు చేయడం, తదుపరి ఎన్నికల కోడ్ రావడంతో అది అర్థంతరంగా ఆగిపోయి. దీంతో పంట రుణాల బకాయిలు మాఫీ కాకపోవడంతో బ్యాంకులు రైతులకు కొత్త రుణాలను నివ్వడాన్ని నిలిపివేశాయి. దీంతో వ్యవసాయ పెట్టుబడులకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతేకాకుండా వ్యవసాయ రుణాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలంటూ వాణిజ్య, సహకార బ్యాంకులు, సహకార సంఘాలు రైతులకు నోటీసులు పంపిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో అర్థం కాక రైతులు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

# మానవాళికి గమ్యాలను నిర్దేశించే రచనలు చేయాలి

## సాహితీ పురస్కారాల ప్రదానోత్సవంలో అల్లం నారాయణ




సాహితీ పురస్కారగ్రహీతలతో అల్లం నారాయణ, కిషన్‌రావు, రమేష్, రామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 15, ప్రభాతవార్త :** ప్రపంచానికి రచయి తలు చాలా అవసరమని, మానవాళికి ధైర్యాన్ని, గమనాన్ని, గమ్యాన్ని నిర్దేశించే విధంగా రచయితలు తమ రచనలు చేయాలని తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విస్తరణ సేవావిభాగం హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో బుధవారం సాయంత్రం 2021 సంవత్సరానికి తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాల రచయితలకు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది.

విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామమూర్తి సమన్వయపరచగా సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ స్వాగతం పలికిన అనంతరం ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా అందిస్తున్న విశిష్ట, ప్రతిభ, కీర్తి పురస్కారాలకు భిన్నంగా సాహితీ పురస్కారాలను అందజేస్తుందని, రచయితల ప్రచురణ గ్రంథాలను పాఠకులు ఉత్తమంగా భావించిన ప్రామాణిక మౌళిక గ్రంథాలను వివిధ ప్రక్రియల్లో నిష్ణాతులైన న్యాయనిర్ణేతలు ఎంపికచేసి సాహితీ పురస్కారాలు అందించడం జరుగుతుందని, సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ రచనలను, రచయితలను ప్రోత్సహించడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని ఆయన వివరించారు. చివరిగా ముఖ్యఅతిథి అల్లం నారాయణ, తదితర అతిథుల చేతులమీదుగా పద్యకవితలో డా. మాడుగుల అనిల్‌కుమార్; వచన కవితలో తండ హరీష్‌గౌడ్; బాలసాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు; కథానికలో అల్లాడి శ్రీనివాస్; నవలలో అట్టాడ అప్పలనాయుడు; సాహిత్య విమర్శలో కె.పి.అశోక్‌కుమార్; నాటకంలో ఎస్.డి.వి.అజీజ్; అనువాదంలో స్వర్ణకిలారి; వచన రచనలో కోడం పవన్‌కుమార్; రచయిత్రి ఉత్తమ గ్రంథంలో విజయ భండారులకు సాహితీ పురస్కారం, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 20,116 రూపాయల నగదు అందజేసి ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

# పొరుగు రాష్ట్రాల అక్రమ మద్యంపై నిఘా

## కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఎపి సరిహద్దుల్లో

## పోలీసు, అబ్కారీ శాఖల ప్రత్యేక చెక్‌పోస్టులు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నవేళ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదుతోపాటు ఇతర వస్తువులను తరలించడాన్ని చాలా వరకు నిరోధించిన పోలీసు శాఖ ఇప్పుడు పొరుగు రాష్ట్రాల నుంచి సరిహద్దు జిల్లాలకు అక్రమ మద్యం రాకుండా వుండేందుకు నిఘా పెట్టింది. డబ్బు, వస్తువులతో పోలిస్తే అక్రమ మద్యం ప్రమాదకరమవడంతో దీనిపై కఠినంగా వ్యవహరించేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది. అక్రమ మద్యంలో ఏమాత్రం తేడా వచ్చినా దీనిని తాగినవారు చనిపోయే అవకాశాలుండడంతో పొరుగు రాష్ట్రాల మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో రాకుండా చూసేందుకు సరిహద్దు జిల్లా ల్లో అబ్కారీ శాఖతో కలిసి ప్రత్యేక చెక్‌పోస్టుల ద్వారా తనిఖీ చేసేందుకు పోలీసు నిర్ణయించింది. ఈ తనిఖీలు ఇప్పటికే మొదలుకాగా ఎన్నికల నాటికి మరింత వేగంగా, పగడ్బందీగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

రాష్ట్రంలో అక్రమ మద్యం అమ్మకాలు చాలా కాలంగా జరుగుతుండడం తెలిసిందే. ఇతర రాష్ట్రాలకు చెందిన చీఫ్ లిక్కర్ మద్యం సీసాలను అక్రమంగా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు తరలించి వాటిని కొంత ఎక్కువ ధరకు అమ్మడం అనేది చాలా కాలంగా సాగుతుండడం విదితమే. గత యేడాది మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్‌కు జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు జరిగినట్లు స్వయంగా అబ్కారీ శాఖ అధికారులే వెల్లడించడం గమనార్హం. అప్పటి ఎన్నికల్లో అబ్కారీ శాఖకు కూడా మద్యం అమ్మ కాల ద్వారా భారీగానే ఆదాయం సమకూరినా అక్రమ మద్యం పెద్దఎత్తున జరిగినట్లు వెలుగులోకి రావడం ఆ శాఖలో కలకలం రేపింది. మునుగోడులోని అనేక ప్రాంతాలలో రాష్ట్రంలో అమ్మకాలు లేని అనేక రకాల బ్రాండ్ల మద్యం సీసాలు ఖాళీవి పెద్ద ఎత్తున రోడ్ల పక్కన పడ వుండగా ఇందులో కొన్నింటిని అబ్కారీ శాఖ స్వాధీనం చేసుకుని పరిశీలించగా ఇవన్నీ అక్రమ మద్యంగా తేలింది. ఈ మద్యం బాటిళ్లు, ఎపి, కర్ణాటకలకు చెందినవిగా కూడా తేలింది.

మును గోడులో అక్రమ మద్యం అమ్మకాల వెనుక కొందరు రాజకీయ నాయకుల పాత్రపై ఫిర్యాదులు వచ్చినా వీటిపై పోలీసుల విచారణ ముందుకు సాగలేదు. అంతకు ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలుచోట్ల అక్రమ మద్యం అమ్మకాలు జరిగాయని ఫిర్యాదులు రాగా ఇందులో నిజం వుందని పోలీసు, అబ్కారీ శాఖలు తేల్చినా ఒకరిద్దరు అనుమానితులు పట్టుబడ్డా దీనివెనుక వున్న బడా బాబులెవరన్నదీ ఇప్పటి వరకు వెలుగు చూడక పోవడం గమనార్హం. రాష్ట్రంలో పలుచోట్ల గతంలో కూడా అక్రమ మద్యం అమ్మకాలు జరగడం, వీటిపై ఆయా ప్రాంతాలలో పోలీసు, అబ్కారీ శాఖలు కేసులు న మోదు చేయడం జరిగినా వీటి వెనుక వున్న రింగు లీడర్లు ఎవర్నదీ తెలియరాలేదు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 14 రోజుల వ్యవధి మాత్రమే వుంది. ఓటింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు ఈ తతంగం మొదలవుతుంది, ఈ క్రమంలోనే చాలా మంది నాయకులు, వారి అనుచర గణం పొరుగు రాష్ట్రాల నుంచి బ్రాండెడ్ మద్యంతో పాటు అక్రమ మద్యం బాటిళ్లను ముందుగానే తెచ్చి రహస్య ప్రాంతాలలో వుంచి ఓటింగ్‌కు ఒకటి రెండురోజుల ముందు పంపిణీ చేస్తుంటారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన అక్రమ మద్యం తరలింపు వి షయంలో తనిఖీలు లేకుంటే వాటి పంపిణీని అడ్డుకోవడం కష్టమైనదిగా అధికారులు కూడా అంగీకరిస్తున్న విషయం. అక్రమ మద్యం ముందుగా సరిహద్దు జిల్లాలకు ఆ తరువాత అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విడతల వారిగా తరలించేందుకు ఆయా పార్టీల నాయకులు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు పోలీసు శాఖకు సమాచారం అందింది.

### సరిహద్దుల్లో తనిఖీలతో

### అక్రమ మద్యం తరలింపునకు అడ్డుకట్ట

ఇదిలావుండగా ఎన్నికలవేళ పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాకుండా చూసేందుకు సరిహద్దు జిల్లాల్లో చెక్‌పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది. అక్రమ మద్యం వల్ల రాష్ట్ర ఖజానాకు జరిగే నష్టంతో పాటు ఒకవేళ ప్రమాదకర మద్యం వుంటే దానిని తాగేవారు చనిపోయే వీలుండడంతో తని ఖీలను పక్కాగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆయా జిల్లాల ఎస్‌పిలకు ఆదేశించారు.

# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

## న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో భారత్ భారీ విజయం

### సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు

### విరాట్ కోహ్లీ, శ్రేయస్ శతకాల హోరు

### వాంఖడేలో భారత్ పరుగుల వరద



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్‌పై భారత్ భారీ విజయాన్ని సాధించింది. భారత్ 70 పరుగుల తేడాతో కివీస్‌ను మట్టికరిపించింది. ఆకాశమే హద్దుగా రోహిత్ సేన చెలరేగి 397 పరుగుల భారీ లక్ష్యసాధన ముందు ఉంచడంతో కివీస్ జట్టుకు ఒక్కసారిగా దిమ్మతిరిగినట్లయింది. న్యూజిలాండ్ 10 వికెట్లతో 328 పరుగులు చేసి సెమీస్‌లో భారత్ చేతిలో చిత్తు చిత్తు అయింది. కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ 134 పరుగులు చేసి స్కోరును ముందుకు తీసుకెళుతున్న తరుణంలో షమీ బౌలింగ్‌తో దానికి అడ్డుకట్ట వేశాడు. అలాగే కేన్ విలియమ్సన్ 73 బంతుల్లో 69 పరుగులు చేయగా, గ్లెన్ ఫిలిప్స్ 33 బంతుల్లో 41 పరుగులు చేసి న్యూజిలాండ్ స్కోరును పెంచే దిశగా ప్రయత్నించినా పరాజయం తప్పలేదు. ముంబైలోని వాంఖడే వేదికగా బుధవారం భారత్, న్యూజిలాండ్ మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ న్యూజిలాండ్ ఎదుట కొండంత స్కోరును నిలిపింది. ఇన్నింగ్స్ ఆరంభం నుండే భారత్ దూకుడు మంత్రాన్ని జపించింది. విరాట్ కోహ్లీ 113 బంతుల్లో 117 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సర్లతో రికార్డు సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ 70 బంతుల్లో 105 పరుగులు, 4 ఫోర్లు, 8 సిక్సర్లతో వీర విహారం చేశారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 397 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ ఇద్దరితో పాటు, ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్ శర్మ 29 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లుతో ధాటిగా ఆడగా, శుభ్‌మన్ గిల్ 66 బంతుల్లో 79 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి నాటౌట్‌గా నిలవడం, కెఎల్ రాహుల్ 39 బంతుల్లో 20 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టడంతో న్యూజిలాండ్ ఎదుట భారత్ భారీ లక్ష్యాన్ని నిలిపింది. ఇక సూర్యకుమార్ యాదవ్ ఒక బంతితో 2 పరుగులు చేశాడు. కాగా ఇన్నింగ్స్ మొదటి నుండి భారత్ జట్టు పరుగుల జోరు పెంచింది. ట్రెంట్ బౌల్ట్, సౌథీలతో పాటు, కివీస్ బౌలర్ల లయను దెబ్బతీయడానికి రోహిత్ ఆది నుండి హిట్టింగ్‌కు దిగాడు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లోనే రెండు ఫోరుల బాదిన హిట్‌మ్యాన్ తదుపరి సౌథీ వేసిన నాలుగో ఓవర్లో కూడా 4, 6 కొట్టాడు. కెప్టెన్ దూకుడును చూసి గిల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. ఈ ఇద్దరి దూకుడుతో 5.2 ఓవర్లలోనే భారత్ స్కోరు 50 పరుగులు దాటింది. అయితే ధాటిగా ఆడుతున్న రోహిత్‌ను సౌథీ పెవిలియన్ చేర్చాడు. రోహిత్, గిల్‌లు తొలి వికెట్‌కు 8.2 ఓవర్లలోనే 71 పరుగులు జోడించారు. రోహిత్ ఔటయ్యాక బాదుడు బాధ్యతలను గిల్ తీసుకున్నాడు. 41 బంతుల్లో అర్ధ సెంచరీ చేసుకున్నాక బ్యాట్ ఝుళిపించిన గిల్ కండరాలు పట్టేయడంతో 22వ ఓవర్లో గ్రౌండ్ వీడాడు. కోహ్లీతో కలిసి గిల్ రెండో వికెట్‌కు 86 బంతుల్లో 93 పరుగులు జోడించాడు. గిల్ రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరగడతో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ కూడా బాదుడు మంత్రాన్ని జపించాడు. కోహ్లీ తనదైన శైలిలో ఇన్నింగ్స్‌ను నిర్మిస్తుంటే అయ్యర్ మాత్రం కివీస్ స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. ఇదే క్రమంలో కోహ్లీ 59 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకుని గేర్ మార్చాడు. ఓవర్‌కు ఫక్షర్ తగ్గకుండా ధాటిగా ఆడాడు. మరోవైపు శాంట్నర్ వేసిన 37వ ఓవర్లో రెండో బంతికి సింగిల్ తీసిన శ్రేయస్ అర్ధ సెంచరీ చేశాడు. ఈ ఇద్దరి దూకుడుతో భారత్ స్కోరు 40 ఓవర్లకే 287 పరుగులకు చేరింది. ఫెర్గూసన్ వేసిన 42వ ఓవర్లో నాలుగో బంతికి రెండు పరుగులు తీయడంతో కోహ్లీ సెంచరీ పూర్తయింది. వన్డేలలో కోహ్లీకి ఇది 50వ సెంచరీ. తద్వారా సచిన్ వన్డేలలో సాధించిన 49 సెంచరీల రికార్డును బ్రేక్ చేశాడు. సెంచరీ ముగిసిన వెంటనే సౌథీ వేసిన 44వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి కాన్వేకు క్యాచ్ ఇచ్చాడు. ఇక అర్ధ సెంచరీ తర్వాత అయ్యర్ దూకుడు పెంచాడు. రచిన్ రవీంద్ర వేసిన 45వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అయ్యర్ సౌథ వేసిన 48వ ఓవర్లో తొలి బంతికి భారీ సిక్సర్ బాది 99 పరుగుల్లోకి వచ్చాడు. తర్వాత బంతికే సింగిల్ తీసి సెంచరీ పూర్తి చేశాడు. అయ్యర్‌కు ఇది బ్యాక్ టు బ్యాక్ సెంచరీ. ఈ మెగా టోర్నీలో రెండోది 67 బంతుల్లోనే అయ్యర్ సెంచరీ పూర్తయింది. బౌల్ట్ వేసిన 49 ఓవర్లో నాలుగో బంతికి బౌండరీ బాదిన అయ్యర్ మరుసటి బంతికే మిచెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖరోలన కెఎల్ రాహుల్ 20 బంతుల్లో 39 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లుతో ధాటిగా ఆడటంతో భార్ స్కోరు 390 మార్క్ దాటింది.

# వన్డేలో అత్యధిక సిక్సర్లతో రోహిత్‌శర్మ రికార్డు

### ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అరుదైన ఘన సాధించాడు. వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రికార్డులకు ఎక్కాడు. వాఖండే వేదికగా న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మూడు సిక్సర్లు బాదిన తరువాత రోహిత్ ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ రికార్డుకు బ్రేకులు వేశాడు. వన్డే ప్రపంచ కప్‌లలో 34 ఇన్నింగ్స్‌ల్లో గేల్ 49 సిక్సులు కొట్టగా రోహిత్ శర్మ కేవలం 27 ఇన్నింగ్స్‌ల్లోనే 50 సిక్సర్లు కొట్టడం విశేషం. కాగా నడ్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్లుగా భారత్ జట్టుకు చెందిన రోహిత్ శర్మ 51 సిక్సర్లు, క్రిస్ గేల్ (వెస్టండీస్) 40 సిక్సర్లు, గ్లెన్ మాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా) 43 సిక్సర్లు, ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా) 37 సిక్సర్లు, డేవిడ్ వర్నర్ (ఆస్ట్రేలియా) 37 సిక్సర్లు కొట్టి రికార్డులకు ఎక్కారు.

# వరల్డ్ కప్ కోసం ఎదురు చూపులు

### దేశ వ్యాప్తంగా పూజలు, హోమాలు, యాగాలు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది వన్డే ప్రపంచ కప్ ఎంతో రసవత్తరంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకూ లీగ్ దశ మ్యాచ్‌లు జరగ్గా ఇక నుండి అసలు పోరు మొదలైంది. ఇందులో భాగంగా ఎంపికైన నాలుగు మూడు జట్లు సెమీస్‌లో తలపడనున్నాయి. ఈ క్రమంలో ముంబాయి వాంఖడే స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య బుధవారం తొలి సెమీస్ జరిగింది. ఇందులో భారీ విజయం సాధించిన భారత్ జట్టు ఇక ఫైనల్‌కు వెళ్లనుంది. దీంతో దేశ మంతటా ఉన్న క్రికెట్ అభిమానులు వివిధ రకాలుగా తమ అభిమానాన్ని తెలుపుతున్నారు. ఇప్పటికే ముంబాయి వాంఖడే వేదికకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ప్లకార్డులు, వరల్డ్ కప్ నమూనా, పోస్టర్లను చేత పట్టుకుని భారత్ జయహో అంటూ నినాదాలు చేశారు. ఇక రోహిత్ సేన గెలుపొంది వరల్డ్ కప్‌ను కైవసం చేసుకోవాలని కోరుతూ దేశ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు గుళ్లు, మసీదులు, చర్చిలతో పాటు, ఇతర మతాలకు చెందిన వారు తమ తమ దేవుళ్లను ప్రార్థనలు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో హోమాలు, గంగా హారతులు, యాగాలు, క్రతువులు, పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మధురైలోని జల్లికట్టు రోటరీ క్లబ్‌కు చెందిన క్రికెట్ లవర్స్ ఆ క్లబ్ వేదికగా ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. దేవుడి ముందు వరల్డ్ కప్ జట్టులో ఉన్న ప్లేయర్ల ఫొటోలు ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. ఇక వారణాసిలోని కొందరు అభిమానులు ఘాట్స్ వద్దకు వచ్చి గంగా దేవికి హారతులు ఇస్తున్నారు. క్రికెట్ బ్యాట్‌లతో పాటు, జాతీయ జెండాలు పట్టుకుని భారత్ టీమ్ గెలవాలంటూ ర్యాలీలు, ఊరేగింపులు జరుపుతున్నారు. అలాగే ఒడిశాలోని సైకత శిల్పన సుదర్శన్ కూడా తనదైన శైలిలో అభిమానాన్ని చాటుకున్నారు. పూరీ బీచ్ ఒడ్డున ఓ భారీ బ్యాట్ రూపంలో ఉన్న సైకత శిల్పాన్ని రూపొందించారు. దాని కింద భారత్ జటుకు ఆల్ ద బెస్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

# వరల్డ్ కప్‌లో రెండు సార్లు విశ్వ విజేత

### ఎనిమిది సార్లు సెమీస్ ఆడిన భారత్

### నాలుగు సార్లు గెలుపు, నాలుగు సార్లు ఓటమి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్‌లో భారత్ సెమీఫైనల్స్‌లో విజయం సాధించింది. ముంబైలోని వాఖం డే స్టేడియంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 70 పరు గుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 8 వన్డేవరల్డ్ కప్‌మ్యాచ్‌లకు సంబంధించి సెమీస్ లో భారత్ పాల్గొన్నట్లయింది. వీటిల్లో నాలుగు సార్లు గెలుపు సాధించగా, మరో నాలుగు సార్లు భారత్ జట్టు ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో గత ఏడు సార్లు సెమీస్ ఎలా సాగిందో తెరచి చూస్తే వన్డే ప్రపంచ కప్‌లో జరిగిన టోర్నీల్లో భారత్ ఇప్పటి వర కూ మూడు సార్లు సెమీస్ గండం నుండి బయటపడి రెండు సారులన విశ్వ విజేతగా నిలిచింది. 1983 ప్రపంచ కప్ సెమీస్‌లో బలమైన ఇంగ్లాండ్ జట్టుపై 6 వికెట్ల తేడాతో కపిల్ డెవిల్స్ సంచ లన విజయం సాధించింది. ఆ తర్వాత ఫైనల్స్‌లో అరివీర భయం కరమైన వెస్టిండీస్ జట్టును చిత్తు చేసి తొలిసారి ప్రపంచ కప్‌ను ముద్దాడింది. 2003 సంవత్సరంలో జరిగిన వన్డే వరల్డ్ కప్ పోటీ ల్లో సౌరబ్ గంగూలీ సారథ్యంలో భారత్ జట్టు సెమీస్‌లో అడుగు పెట్టగా, ఆ మ్యాచ్‌లో కెన్యాను 91 పరుగుల తేడాతో ఓడించింది. కానీ తుది పోరులో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఓటమిని చవి చూసింది. ఇక 2011 వరల్డ్ కప్‌లో ధోనీ సేన సెమీస్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 29 పరుగుల తేడాతో గెలుపొంది, అదే ఊపు లో ఫైనల్లో శ్రీలంక జట్టును ఓటమిపాల్జేసి కప్పు కైవసం చేసు కుంది. అయితే 1987, 1996, 2015, 2019 సంవత్సరాల్లో జరిగిన వన్డ్ వరల్డ్ కప్ టోర్నీలో సెమీ ఫైనల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. 1983లో తొలిసారిగా వరల్డ్ కప్‌ను అందుకుని జోరు మీదున్న కపిల్‌సేన తదుపరి 1987 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ సెమీస్‌లో ఇంగ్లాండ్ చేతిలో 35 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక 1996 సంవత్సరంలో జరిగిన సెమీస్‌లో శ్రీలంక చేతిలో భారత్ పరాభవాన్ని ఎదుర్కొంది. 252 పరుగుల ఛేదనలో 34.1 ఓవర్లలో 120/8ను స్కోర్ చేసి భారత్ ఓటమి ఖాయమైన సమయంలో ఈడెన్ గార్డెన్స్‌లోని స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు సీట్లకు నిప్పు పెట్టారు. అంతే కాకుండా మైదానంలో నీళ్ల సీసాలు, ఇతర వస్తువులను విసిరారు. దీంతో ఆ మ్యాచ్‌ను నిలిపివేసిన రిఫరీ శ్రీలంక జట్టును విజేతగా ప్రకటించాడు. కాగా గత రెండు ప్రపంచ కప్‌ల్లోనూ సెమీస్‌లోనే భారత్ ఓటమితో నిష్క్రమించాల్సి వచ్చింది. 2015 సంవత్సరంలో ధోనీ కెప్టెన్సీలో సెమీస్‌లో 95 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడమిపాలైంది. 329 పరుగుల ఛేదనలో 233 పరుగులకే భారత్ జట్టు కుప్పకూలింది. 2019 సంవత్సరం వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ జట్లు న్యూజిలాండ్‌పై 240 పరుగుల ఛేదనలో విజయానికి చేరువై ఆగిపోయింది. 18 పరుగుల తేడాతో కోహ్లీ సేన ఓటమి పాలైంది. 2015, 2019లోనూ ఛేదనలో అర్ధ సెంచరీలతో పోరాడిన ధోనీ రెండు సార్లు రనౌట్‌గా వెనుదిరిగాడు.

# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి చుక్కెదురు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. భారత్ జోడీలోని సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు టాప్ సీడ్‌గా బరిలోకి దిగినా ఫలితం దక్క లేదు. ఈ బ్యాడ్మింటన్ టోర్నీకి జరిగిన మ్యాచ్‌లో 21-16, 18-21, 16-21 స్కోర్‌తో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 21వ ర్యాంక్ జోడీలు చింగ్ యావో, యాంగ్ పొ హాన్ చేతిలో సాత్విక్, చిరాగ్‌లు ఓటమిని చవిచూశారు. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో చైనీస్ తైపీ దోజీని ఓడించిన భారత్ జోడి అదే జోరును ఈ సారి కనపరచలేకపోయారు. పలుమార్లు ఆధిక్యం చేతులు మారిన నేపథ్యంలో ఎట్టకేలకు తైపీ జోడీ బ్యాడ్మింటన్ టోర్నీలో గేమ్‌ను గెలుచుకుని సమ ఉజ్జీగా నిలిచింది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 6 పాయింట్ల వరకూ నువ్వా నేనా అన్నట్లు సాగినా ఆపై తైపీ జోడీకి ఎదురు లేక పోయింది. సింగిల్స్‌లో ప్రణయ్, లక్ష్య సేన్, ప్రియాంశు రజవత్, పివి సింధు బరిలోకి దిగారు.

# వాణిజ్యం

# ఎంఎస్‌సిఐలోకి టాటా మోటార్స్, పేటిఎం!

**ముంబై, నవంబరు 15:** మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్, ఎంఎస్‌సిఐ ఇండెక్స్‌లను రీజిగ్ చేసింది. భారతదేశం నుంచి తొమ్మిది స్టాక్‌లను దాని ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు జోడించింది. నవంబరు రెజిగ్‌లో ఎటువంటి స్టాక్‌లు తొలగించబడని మార్కెట్లలో హాంకాంగ్‌తో పాటు భారతదేశం మాత్రమే ఉన్నాయి. భారతదేశానికి చెందిన టాటా మోటార్స్ ఇండెక్స్‌లో చోటు కల్పించనున్నారు. కొత్త మార్పులు నవంబరు 30, 2023 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంఎస్‌సిఐ తన ప్రకటనలో పూర్తి కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ ద్వారా ఎంఎస్‌సిఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు మూడు అతిపెద్ద స్టాక్‌లను జోడించారు. టాటా మోటార్స్ ఇండియా, అమ్మన్ మినరల్ ఇంటర్నేషనల్ టిబికె పిటి సిజిఎన్ పవర్ కోఏ (చైనా) జోడించారు. టాటా మోటార్స్ టాటా గ్రూప్ ఆటోమొబైల్ కంపెనీ. ఆటో దిగ్గజం బుధవారం నాటు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.661.45కు చేరింది. బిఎస్ఇలో యేడాది గరిష్ట స్థాయి రూ.677.90 కి చేరుకుంది. స్టాక్ గ్రీన్ లో




ట్రేడవుతోంది. దీని మార్కెట్ విలువ రూ.2.19 లక్షల కోట్లకు పైగా ఉంది. ఇంకా ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్స్ అకా పేటిఎం కూడా జాబితాలో ఉంది. ఇండస్‌ఇండ్ బ్యాంకు కేవలం ప్రైవేట్ బ్యాంకు మాత్రమే కాదు, జాబితాలో చేసిన ఏకైక భారతీయ బ్యాంక్‌గా ఉంది. ఇతర స్టాక్‌ల విషయానికి వస్తే ఎపిఎల్ అపోలో ట్యూబ్స్, మాక్రోటెక్ డెవలపర్లు, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, పాలిక్యాబ్ ఇండియా, సుజ్లాన్ ఎనర్జీ ఉన్నాయి. ఇప్పటి వరకు 2023లో మల్టీ బ్యాగర్‌గా ఉద్భవించిన సుజ్లాన్ ఎనర్జీ మార్కెట్ విలువ యేడాది గరిష్ట స్థాయి రూ.40.50కి చేరుకుంది. ప్రపంచ పెట్టుబడి సంఘం కోసం సాధనాలు, సేవలు ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్టాండర్డ్, ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్మాల్ క్యాప్, ఎంఎస్‌సిఐ మైక్రో క్యాప్ ఇండెక్స్‌లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్స్ స్మాల్ క్యాప్‌లతో సహా ఎంఎస్‌సిఐ ఈక్విటీ ఇండెక్స్‌ల కోసం నవంబర్ 2023 ఇండెక్స్ రివ్యూ ఫలితాలను ప్రకటించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబర్ 15:** సెన్సెక్స్ 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93వద్ద స్థిరపడింది. నిఫ్టీ 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ఉదయమే ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో అక్టోబర్ నెల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం సూచీల్లో సెంటిమెంట్‌ను పెంచింది. మరోవైపు యూకేలోనూ



గత నెల ద్రవ్యోల్బణం రెండేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. వీటితోపాటు రిలయన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటన్ వంటి దిగ్గజ షేర్లు రాణించడమూ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 65,461.54 దగ్గర భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,747.65 దగ్గర గరిష్ఠాన్ని 65,373,50 వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,651.40 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,693.20-19,579.65 మధ్య కదలాడింది. చివరకు 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 దగ్గర ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.13 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, విప్రో, టాటా స్టీల్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, జేఎస్ డబ్ల్యూస్టీల్, భారతీ ఎయిర్ టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిసాయి.

# టీచర్ శిక్షణకు యేటా బిలియన్ డాలర్లు వెచ్చించాలి

**బెంగళూరు, నవంబర్ 15:** నూతన విద్యా విధానం వేగంగా ఫలితాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి సూచించారు. అందుకోసం ఉపాధ్యాయుల శిక్షణ చాలా కీలకమని వివరించారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఏటా1బిలియన్ డాలర్లు వెచ్చించాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి సూచించారు. 20ఏళ్లపాటు ఇది కొనసాగితే.. అద్భుతమైన ఫలితాలు సాధించొచ్చని అభిప్రాయపడ్డారు. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్' బుధవారం నిర్వహించిన 'ఇన్ఫోసిస్ ప్రైజ్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి సంవత్సరం ఈ పౌండేషన్ ఆరు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వేగవంతమైన ఫలితాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నారాయణమూర్తి సూచించారు. అందుకోసం భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సైన్స్, సాంకేతిక, గణితం, ఇంజినీరింగ్ రంగాల్లో విజయవంతమైన 10వేల మంది పదవీ విరమణ పొందిన



అధ్యాపకులను తీసుకురావాలని ఆయన తెలిపారు. వారితో దేశవ్యాప్తంగా 2,500 'ట్రైన్ ది టీచర్' కళాశాలలను నెలకొల్పాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసాగాలని సూచించారు. ప్రతి నలుగురు శిక్షకులు ఏటా 100 మంది ప్రాథమిక, 100 మంది మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వొచ్చని తెలిపారు. దీనికోసం ఏడాదికి 1బిలియన్ డాలర్ల చొప్పున 20 ఏళ్లకు 20 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పారు. స్వయంగా ఒక ఉపాధ్యాయుడి కొడుకైన నారాయణ మూర్తి అధ్యాప కులు, పరిశోధకులకు మెరుగైన వేతనాలివ్వాలని సూచించారు. జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఐరాపా సమాఖ్య దేశాల తరహాలో నూతన ఉత్పత్తులు, సేవలు, ప్రక్రియలను అభివృద్ధి చేసే స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. కష్టపడేత్వం, ప్రామాణిక ఉత్పాదకత, క్రమశిక్షణ, ఆతృతతో కూడిన ఆలోచనా విధానం నుంచే ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, వాటిని అలవర్చుకునే ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. మరోవైపు భారత్ వేగంగా అభివృద్ధి చెందాలంటే యువత వారానికి కనీసం 70గంటలు పని చేయాలని నారాయణ మూర్తి ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు తెరతీసిన విషయం తెలిసిందే. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్' ఏటా ఆరురంగాల్లో అవార్డులు ఇస్తోంది. విజేతలకు లక్ష డాలర్ల నగదుతో పాటు బంగారు పతకాన్ని బహుకరిస్తారు. ఈ సారి వివిధ విభాగాల్లో అవార్డులు పొందినవారి వివరాలివే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, సచ్చిదానంద త్రిపాఠి, ఐఐటీ కాన్పూర్‌లో సస్టెయినబుల్ ఎనర్జీ ఇంజినీరింగ్ ఆచార్యులు, హ్యుమానిటీస్, జాహ్నవి,బెంగళూరు సైన్స్ గ్యాలరీ వ్యవస్థాపక డైరెక్టర్. లైఫ్ సైన్సెస్ అరుణ్ కుమార్ శుక్లా, ఐఐటీ కాన్పూర్‌లో బయోలాజికల్ సైన్సెస్, బయో సైన్సెస్ ఆచార్యులు, ఫిజికల్ సైన్సెస్ ముకుంద్ థట్టై, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్స్‌లో బయోకెమిస్ట్రీ.

# కృత్రిమ మేధలోకి శాంసంగ్ 'గాస్'

**న్యూఢిల్లీ, నవంబరు 15:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హవా నడుస్తున్న సమయంలో దాదాపు అన్ని సంస్థలు సొంతంగా 'ఏఐ' డివైజ్‌లను తయారు చేయడం ప్రారంభించాయి. తాజాగా ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్ కూడా ఏఐ సేవల్ని అందించేందుకు సిద్ధమైంది. యూజర్ల పనుల్ని సులభతరం చేయడంలో భాగంగానే గాస్ పేరుతో ఏఐ సేవల్ని ఆవిష్కరించింది. సియోల్‌లో జరిగిన శాంసంగ్ డెవలపర్ కాన్ఫరెన్స్ వార్షిక టెక్ సమావేశంలో కంపెనీ గాస్ ఏఐ మోడల్‌ను లాంచ్ చేసింది. గాస్ లాంగ్వేజ్, గాస్ కోడ్, గాస్ ఇమేజ్ వంటి సబ్ మోడల్స్‌లో ఏఐ సేవలు రానున్నాయి. ఇ-మెయిల్స్ రాయడం, కంటెంట్‌ను అనువదించడం వంటి పనులను సులభతరం చేయడం కోసం ఈ ఏఐ ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. అంతేకాకుండా ఈ సాంకేతికతతో వినియోగదారులు సృజనాత్మక పనులు చేయడానికి సాయపడుతుందని పేర్కొంది. అయితే శాంసంగ్ నుంచి రానున్న ట్యాబ్స్, స్మార్ట్‌ఫోన్లు, శాంసంగ్ ఎస్24లో ఈ ఏఐ సేవల్ని తీసుకురానున్నట్లు వెల్లడించింది. శాంసంగ్ ఎస్‌డిసి ఈవెంట్ మొదటిసారి 2014లో ప్రారంభమైంది. భవిష్యత్తులో తీసుకురానున్న సాంకేతికతలు, సేవల గురించి యేటా జరిగే ఈవెంట్లో ప్రకటిస్తుంది. ఈ యేడాది జరిగిన ఈవెంట్‌లో ఏఐ సేవల్ని గురించి ప్రస్తావించింది. వీటితో పాటూ గెలాక్సీ మొబైల్స్‌లో యుఐ ఫీచర్‌లు, నాలెడ్జ్ గ్రాఫ్‌ల గురించి కూడా చర్చించినట్లు తెలిపింది.

# మార్కెట్లోకి వొడాఫోన్ 5జి నెట్‌వర్క్!

**ముంబై, నవంబరు 15:** దేశంలోని మూడో అతిపెద్ద టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో భారత మార్కెట్లో 5జి నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. 5జి సేవలను ప్రారంభించనున్నట్లు వొడాఫోన్ ఐడియా కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు. కానీ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఢిల్లీ, పుణెలోని నిర్దిష్ట ప్రాంతాల్లోని ప్రజలు ఇప్పటికే 'విఐ 5జి రేడీ సిమ్' ఉపయోగించి కనెక్షన్ పొందవచ్చు అని పేర్కొంది. దేశంలో వొడాఫోన్ ఐడియా 5జి సేవలకు ఊతం ఇచ్చేలా వొడాఫోన్ ఐడియా ఆగస్టులో 26జిహెచ్, 3.3జిహెచ్‌జెడ్ బ్యాండ్‌లను ఉపయోగించి పుణెలో 5జి సేవలను విజయవంతంగా పరీక్షించింది. అయితే గత యేడాది జులై నెలలో జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో 17 టెలికం సర్కిళ్లను సొంతం చేసుకుంది. కానీ వాటిల్లో 15 సర్కిళ్లలో 5జి నెట్‌వర్క్‌ని అందించలేమని ఆ సంస్థ సిఇఒ అక్షయ్ మూంద్రా తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి) ఈవెంట్లో వొడాఫోన్ ఐడియా నాన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, దేశంలో 5జి సేవల్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా దశల వారీగా 4జి, 5జి సేవల్ని కస్టమర్లకు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ తరుణంలో వొడాఫోన్ 5జి సేవలు రానున్నాయనే నివేదికలతో టెలికం రంగంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.




# ఎస్ బ్యాంకు స్టాక్ ర్యాలీ..

**ముంబై, నవంబరు 15:** వరుసగా రెండవ రోజూ ఎస్ బ్యాంకు షేర్లలో ర్యాలీ కొనసాగింది. ఎస్ బ్యాంకు షేరు బుధవారం ఎన్ఎస్ఇలో ఒక్కో షేరు స్థాయికి రూ.19.65కు పెరిగింది. రెండు రోజుల్లో 12శాతం పెరుగుదల నమోదుచేసింది. స్టాక్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి సానుకూల పరిణామాల కారణంగా ఎస్‌బ్యాంకు షేరు ధర పెరుగుతోందని చెబుతున్నారు. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సికి ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం ద్వారా రూ.120 కోట్లు అందిస్తున్నట్లు ఎస్ బ్యాంకు ఇండియన్ ఎక్చేంజీలకు తెలియచేసిందని మార్కెట్ నిపుణులు తెలిపారు. 'ప్రైవేట్ రుణదాత భారతీయ స్టాక్ మార్కెట్ ఎక్చేంజీలకు ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం నుంచి రిడెంప్షన్ మొత్తాన్ని అందచేసినట్లు తెలియచేయడంతో బుధవారం ఎస్‌బ్యాంకు షేర్ ధర పెరిగింది. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సి, ప్రైవేట్ బ్యాంకు గత సంవత్సరం డిసెంబర్‌లో అభివృద్ధిలో గురించి తెలియచేసింది. కానీ ఇప్పుడు ఆ ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో విక్రయం నుంచి రూ.120 కోట్ల రసీదు గురించి తెలియచేసింది' అని కూడా అన్నారు. ఎస్ బ్యాంకు షేర్లలో మరింత పెరుగుదలను అంచనా వేస్తూ, ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా మాట్లాడుతూ 'ఎస్‌బ్యాంకు షేర్లు ప్రస్తుతం ఒక్కో షేరు శ్రేణికి రూ.18.50 నుంచి రూ.22 వరకు ఉన్నాయి. ముగింపు ప్రాతిపదికన ఎగువ అడ్డంకిని ఉల్లంఘిస్తే, ఎస్ బ్యాంకు షేరు ధర సమీపకాలంలో ఒక్కో షేరు స్థాయికి రూ.25 వరకు పెరగవచ్చు. పోర్ట్‌ఫోలియోలో ఎస్ బ్యాంకు షేర్లను కలిగి ఉన్నవారు ఒక్కో షేరు స్థాయికి రూ.18 చొప్పున స్టాప్ లాస్‌ను కొనసాగించడం ద్వారా స్టాక్‌ను కొనసాగించవచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.